| 2 | 1. శ్రీ కటారి రాజు (రుణగ్రహీత), 2. శ్రీమతి కటారి మనీష (సహ రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నెం. 3-21, చర్చి రోడ్డు దగ్గర, చినపలకలూరు, రూరల్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522005. రుణ ఖాతా నెంబు. AP/GNT/GNTR/A000000390. | 17-06-2025 రూ. 9,10,515/- | 17-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు వెస్ట్ మండలం, చినపలకలూరు గ్రామ పంచాయతీ పరిధి, చినపలకలూరు గ్రామం, డి.నెం. 41, డోర్. నెం. 3-21, 72.6 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉన్న స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజార్, దక్షిణం: కటారి బాబురావు ఇల్లు, పడమర: కటారి థామస్ ఇల్లు, ఉత్తరం: పంచాయతీ బజార్. | | |
| 3 | 1. శ్రీ చిస్తి మొహమ్మద్ (రుణగ్రహీత), 2. శ్రీమతి అప్పరున్నీసా మొహమ్మద్ (సహ రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఫ్లాట్ నెం. 2ఎఫ్, 2వ అంతస్తు, ఐపిడి కాలనీ, సంగడిగుంట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. రుణ ఖాతా నెంబు. AP/VWD/VJDA/A000000139. | 20-06-2025 రూ. 9,99,724/- | 16-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): షెడ్యూల్-1 (డాక్యుమెంట్ నెం. 2982/2009 ప్రకారం మొత్తం 35 చ॥గ॥ల విస్తీర్ణము) ఐటం నెం. 1: గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు సిటీ, సంగడిగుంట, మంత్రివారి వీధి, పాత డోర్ నెం. 20-14-28 దక్షిణం వైపు వద్ద మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 28957, మున్సిపల్ పాత వార్డు నెం. 14, బ్లాక్ నెం. 3, టౌన్ సర్వే నెం. 185 లో 21.0 చ॥గ॥లు లేదా 17.55 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములో ఉన్న ఆర్‌సిసి దాబా, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 2వ ఐటం జాయింట్ ప్యాసేజ్ మెట్లు, టాయిలెట్, ఈ ఆస్తికి సంబంధించిన ముందు స్థలం మొదలైనవి - 11.9 అడుగులు, దక్షిణం: గూడపాటి వెంకటేశ్వర్లు, గూడపాటి సుబ్బారావు చట్టపరమైన వారసుల ఆస్తి, ఈ ఆస్తికి సంబంధించిన సరిహద్దు గోడ - 19.9 అడుగులు, పడమర: గూడపాటి వెంకటేశ్వర్లు, గూడపాటి సుబ్బారావు చట్టపరమైన వారసుల ఆస్తి, ఈ ఆస్తికి సంబంధించిన సరిహద్దు గోడ - 9.9 అడుగులు, ఉత్తరం: షాహిదా గోడకు ఆనుకుని ఉన్న ఈ ఆస్తి సరిహద్దు గోడ - 19.0 అడుగులు. ఐటం నెం. 2: పైన పేర్కొన్న షెడ్యూల్‌లోని ప్యాసేజ్, మెట్లు, మరుగుదొడ్లతో సహా మొత్తం 22.0 చ॥గ॥ల స్థలంలో 11.0 చ॥గ॥లు లేదా 9.19 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణం, 1/2 ఉమ్మడి హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: షేక్ ఖాజా మొహిద్దీన్, షేక్ మీరా మొహిద్దీన్ అహ్మద్, మొహమ్మద్ మన్సూర్, అహ్మద్ ఆస్తులకు ఆనుకుని ఒక అడుగు వెడల్పు గల గోడ - 43.6 అడుగులు, దక్షిణం: గూడపాటి వెంకటేశ్వర్లు, గూడపాటి సుబ్బారావు చట్టపరమైన వారసుల ఆస్తి, ఈ ఆస్తికి సంబంధించిన సరిహద్దు గోడ - 4.9 అడుగులు, పడమర: ఈ ఆస్తికి సంబంధించిన ముందు స్థలం మొదలైనవి, 11.9 అడుగులు, 1వ ఐటం ఆస్తి ముందు స్థలం మరియు ఇతర సౌకర్యాలు -10.0 అడుగులు, ఉత్తరం: షాహిదా ఆస్తి సరిహద్దు గోడ - 1.0 అడుగులు, పడమర తిరగండి: షాహిదా ఆస్తి సరిహద్దు గోడ - 20- అడుగులు, ఉత్తరం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్ - 4.6 అడుగులు, మొత్తం ఐటం నెం. 1 2 లలో మొత్తం విస్తీర్ణం 35 చ॥గ॥లు. షెడ్యూల్-2 (డాక్యుమెంట్ నెం. 6873/2010 ప్రకారం మొత్తం 32 చ॥గ॥ల విస్తీర్ణము) ఐటం నెం. 1: గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు సిటీ, సంగడిగుంట, మంత్రివారి వీధి, పాత డోర్ నెం. 20-14-28, కొత్త డోర్ నెం. 76-185 వద్ద మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 28957, మున్సిపల్ పాత వార్డు నెం. 14, బ్లాక్ నెం. 3, టౌన్ సర్వే నెం. 185 లో 21.0 చ॥గ॥లు లేదా 17.55 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములో ఉన్న ఆర్‌సిసి దాబా, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 2వ ఐటం జాయింట్ ప్యాసేజ్ మెట్లు, టాయిలెట్, ఈ ఆస్తికి సంబంధించిన ముందు స్థలం మొదలైనవి - 10.0 అడుగులు, దక్షిణం: ఆస్తుల మధ్య ఉమ్మడి మార్గం - 19.0 అడుగులు, పడమర: గూడపాటి వెంకటేశ్వర్లు, గూడపాటి సుబ్బారావు చట్టపరమైన వారసుల ఆస్తి, ఈ ఆస్తికి సంబంధించిన సరిహద్దు గోడ - 10.0 అడుగులు, ఉత్తరం: షాహిదా గోడకు ఆనుకుని ఉన్న ఆస్తి సరిహద్దు గోడ -19.0 అడుగులు. ఐటం నెం. 2: పైన పేర్కొన్న షెడ్యూల్‌లోని ప్యాసేజ్, మెట్లు, మరుగుదొడ్లతో సహా మొత్తం 22.0 చ॥గ॥ల స్థలంలో 11.0 చ॥గ॥లు లేదా 9.19 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణం, 1/2 ఉమ్మడి హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: షేక్ ఖాజా మొహిద్దీన్, షేక్ మీరా మొహిద్దీన్ అహ్మద్, మొహమ్మద్ మన్సూర్, అహ్మద్ ఆస్తులకు ఆనుకుని ఒక అడుగు వెడల్పు గల గోడ - 43.6 అడుగులు, దక్షిణం: గూడపాటి వెంకటేశ్వర్లు, గూడపాటి సుబ్బారావు చట్టపరమైన వారసుల ఆస్తి, ఈ ఆస్తికి సంబంధించిన సరిహద్దు గోడ - 4.9 అడుగులు, పడమర: ఈ ఆస్తికి సంబంధించిన ముందు స్థలం మొదలైనవి, 11.9 అడుగులు, 1వ ఐటం ఆస్తి ముందు స్థలం మరియు ఇతర సౌకర్యాలు -10.0 అడుగులు, ఉత్తరం: షాహిదా ఆస్తి సరిహద్దు గోడ - 1.0 అడుగులు, పడమర తిరగండి: షాహిదా ఆస్తి సరిహద్దు గోడ - 20- అడుగులు, ఉత్తరం తిరగండి: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్ - 4.6 అడుగులు, మొత్తం ఐటం నెం. 1 2 లలో మొత్తం విస్తీర్ణం 32 చ॥గ॥లు. | | |
| 4 | 1. శ్రీమతి మేకతోటి శరణ్ కుమారి (రుణగ్రహీత), 2. శ్రీ మేకతోటి రవీంద్ర బాబు, (...1వ సహ-రుణగ్రహీత), 3. శ్రీ మేకతోటి బాలస్వామి (...2వ సహ-రుణగ్రహీత), 4. శ్రీమతి మేకతోటి మరియమ్మ (...3వ సహ-రుణగ్రహీత), అందరి నివాసం: డివిజన్ నంబర్ 637, ఆర్‌సిసి భవనం, చర్చి రోడ్ దగ్గర, అంకిరెడ్డిపాలెం, గుంటూరు జిల్లా, నల్లపాడు ఉప జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522005. రుణ ఖాతా నెంబు. AP/GNT/GNTR/A000000565. | 14-06-2025 రూ. 18,02,493/- | 16-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఐటం నెం. 1: (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 726/1995 ప్రకారం) గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, అంకిరెడ్డిపాడు సబ్ జిల్లా, అంకిరెడ్డిపాలెం గ్రామపంచాయతీ ఏరియా, అంకిరెడ్డిపాలెం గ్రా॥, డి.నెం. 637, ప్లాట్ నెం. 6బి, 84.5 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములో ఉన్న ఆర్‌సిసి దాబా గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజారు -23.3 అడుగులు, దక్షిణం: శ్యామల సత్యనారయణ్ రెడ్డి మరియు ఇతరుల మిగిలిన స్థలం - 32.8 అడుగులు, పడమర: మేకతోటి బాలా స్వామి స్థలం 23.3 అడుగులు, ఉత్తరం: 12.5 అడుగుల వెడల్పు బజారు-32.10 అడుగులు. ఐటం నెం. 2: (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 731/1995 ప్రకారం) గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, అంకిరెడ్డిపాడు సబ్ జిల్లా, అంకిరెడ్డిపాలెం గ్రామపంచాయతీ ఏరియా, అంకిరెడ్డిపాలెం గ్రా॥, డి.నెం. 637, ప్లాట్ నెం. 6ఎ, 84.5 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములో ఉన్న ఆర్‌సిసి దాబా గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మేకతోటి మరియమ్మ స్థలం -23.3 అడుగులు, దక్షిణం: శ్యామల సత్యనారయణ రెడ్డి మరియు ఇతరుల మిగిలిన స్థలం - 23.3 అడుగులు, పడమర: 12.5 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 12.5 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 5 | 1. శ్రీ గోసు చిరంజీవి (రుణగ్రహీత), 2. శ్రీ శ్రీనివాసరావు గోసు (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: 14-93, హెచ్/ఓ. పురుషోత్త పట్నం, గణపవరం, పల్నాడు, గణపవరం, అర్బన్, చిలకలూరిపేట, ఆంధ్రప్రదేశ్- 522619 ఇంకా ఇక్కడ కూడా నివాసం: 1-4-19, ప్రభుత్వ పశు వైద్యశాల వెనుక వైపు, గణపవరం గ్రామం, నాదేండ్ల మండలం, పల్నాడు జిల్లా, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522619. రుణ ఖాతా నెంబు. AP/VWD/VJDA/A000001143. | 23-06-2025 రూ. 8,02,790/- | 16-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, మార్టూర్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, మార్టూర్ మం॥, రావులపాలెం గ్రామపంచాయతీ, రాజుపాలెం గ్రా॥, డి.నెం. 420 వద్ద 121.33 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ఆస్తి నిర్మాణాలు గల డోర్ నెం. 3-39/ఎ, అసెస్‌మెంట్ నెం. 78 యావదాస్తి. సరిహద్దులు: ఆర్‌సిసి 940 చ॥అ॥లు, అసెస్‌మెంట్ నెం. 746. తూర్పు: సాకమూరి రవి మరియు ఇతరుల కు చెందిన ఆస్తి, దక్షిణం: జాస్తి శ్రీనివాస రావ్ కు చెందిన ఆస్తి, పడమర: గల్లి బజార్, ఉత్తరం: సర్కార్ రోడ్డు, గమనిక: "ఈ నోటీసు ద్వారా, రుణ ఖాతా నంబరులో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా గుర్తుచేసుకుంటున్నాము". | | |
| 6 | 1. కుమారి అనురాధ గుడివాడ (రుణగ్రహీత), 2. సాయి శ్రీనివాస్ లికిత్ గుడివాడ (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డి.నెం. 30-3-443, 16/13ఎ, బ్రోడిపేట, మాస్టర్ మైండ్స్ ఎదురుగా, అన్నమయ్య క్యాంపస్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522002. రుణ ఖాతా నెంబు. AP/VWD/VJDA/A000000825. | 12-06-2025 రూ. 45,64,496/- | 16-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి, బ్రాడీపేట్ ప్రాంతం, మున్సిపల్ పాత వార్డ్ నం. 2, కొత్త వార్డ్ నం. 5, బ్లాక్ నం.1, టి.ఎస్. నం. 24/3, ఎ. 0-34413 చ॥అ॥ల విస్తీర్ణంలో 100 చ॥అ॥ల విస్తీర్ణంలో ఉన్న డోర్ నం. 5-67-83/3, అసెస్‌మెంట్ నం. 3435/సి, ప్రస్తుత అసెస్‌మెంట్ నం. 1021011855, ఆర్‌సిసి భవనం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గోవరాజు కృష్ణారావు ఆస్తి 64.0 అడుగులు, దక్షిణం: పన్నాల దక్షిణామూర్తి శాస్త్రి & ఇతరుల ఆస్తి 8-3/4 అడుగులు, పడమర: ఆర్ అన్నపూర్ణమ్మ కు చెందిన ఆస్తి 53-1/3 అడుగులు, ఉత్తరం: 15 అడుగుల వెడల్పు గల గల్లీ ప్యాసేజ్ 22-1/2 అడుగులు, ఈ సరిహద్దులలో 100 చ॥గ॥లు లేదా 83.61 చ॥మీ॥ల విస్తీర్ణంలో స్థలం, దీనిలో నిర్మించిన ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు, రెండవ అంతస్తు భవనం అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌తో, కరెంట్ సర్వీస్ కనెక్షన్ నం. 370916, 372984, 372985, 032912, 370915, అన్ని సౌలభ్య హక్కులతో మున్సిపల్ వాటర్ ట్యాప్ కనెక్షన్ డిపాజిట్. | | |
| 7 | 1. శ్రీ కోటయ్య నాగుల (రుణగ్రహీత), 2. శ్రీమతి తిరుపతమ్మ నాగుల (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డి.నెం. 94-24-1781, హనుమాన్ నగర్, అగ్రహారం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522004. రుణ ఖాతా నెంబు. AP/VWD/VJDA/A000000788. | 20-06-2025 రూ. 32,38,594/- | 16-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు నగరం, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, టి.టి అగ్రహారం, నల్లపాడు గ్రామం, 550.6 చ॥గ॥ల స్థలం విస్తీర్ణంలోని సాయి శబరి టవర్స్ అపార్ట్‌మెంట్ లోని డి.నెం. 111/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దూళిపాళ్ల హైమవతి ఇంటి స్థలం -112.0 అడుగులు, దక్షిణం: మున్సిపల్ రోడ్ - 45.0 అడుగులు, పడమర: సాహితీ రెసిడెన్సీ - 112.0 అడుగులు, ఉత్తరం: చిల్లర సుబ్బమ్మ ఇల్లు - 45.0 అడుగులు. ఈ సరిహద్దుల పరిధిలో 550.6 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములో సాయి శబరి టవర్స్ అపార్ట్‌మెంట్‌లో 47.6 చ॥గ॥ల అవిభాజ్యవాటా స్థలం విస్తీర్ణంలో సగం పూర్తైన మూడవ అంతస్తు డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ నెం. 403 యావదాస్తి. సరిహద్దులు: డోర్ నెం. 26-46-781. తూర్పు: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, మరియు స్టెయిర్‌కేస్, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఖాళీ ప్రదేశం. | | |
| 8 | 1. కుమారి అలివేలు మంగమ్మ కట్రు (రుణగ్రహీత), 2. శ్రీ సాయికృష్ణ కట్రు (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 16బి-17-13, తంగెల్లిమూడి, ఏలూరు మం॥, పుష్పలీల నగర్, అర్బన్, ఏలూరు, ఆంధ్రప్రదేశ్ - 534001. రుణ ఖాతా నెంబు. AP/VWD/BMVR/A000000009 & CO/CPC/CPOF/A000005944. | 23-06-2025 రూ. 30,90,031/- | 16-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు ఎస్‌ఆర్‌ఓ, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్, తంగెళ్ళమూడి వద్ద టి.ఎస్. నెం. 2 భాగము మరియు 3 భాగములలో భూమి విస్తీర్ణము 194.40 చ॥గ॥ల స్థలంలో ఉన్న ఆర్‌సిసి గృహము డి.నెం. 168-17-13, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: టి.ఎస్. నెం. 3 కు చెందిన స్థలం 25.0 అడుగులు, దక్షిణం: ప్లాట్ నెం. 33 కు చెందిన స్థలం 70.0 అడుగులు, పడమర: 33 అడుగుల వెడల్పు రోడ్డు, 25.0 అడుగులు, ఉత్తరం: భూరెడ్డి కృష్ణ కు చెందిన ఇల్లు, 70.0 అడుగులు. సరిహద్దుల్లో అన్ని సౌలభ్య హక్కులతో కూడిన 194.4 చ॥గ॥ల స్థలంలో ఉన్న ఆర్.సి.సి. గృహము. | | |
| 9 | 1. శ్రీమతి కొలికపూడి కుమారి (రుణగ్రహీత), 2. శ్రీ కిరణ్ బాబు కొలికపూడి (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: 24-147, నంబూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522508. రుణ ఖాతా నెంబు. AP/VWD/VJDA/A000001434. | 20-06-2025 రూ. 10,20,371/- | 18-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా, పెదకాకాని మం॥, నంబూరు గ్రా॥ వద్ద ఆర్‌ఎస్ నెం. 261లో 0.02 సెంట్లు లేదా 96.8 చ॥గ॥లు లేదా 80.936 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: నంబూరు పూర్ణమ్మ ఆస్తి, దక్షిణం: నంబూరు శ్రీనివాసరావు ఆస్తి, పడమర: రోడ్డు, ఉత్తరం: బి- షెడ్యూల్ ఆస్తి. సరిహద్దుల లోపల 0.02 సెంట్లు లేదా 96.8 చ॥గ॥లు లేదా 936 చ॥మీ॥ల ఖాళీ స్థలం. షెడ్యూల్-బి: గుంటూరు జిల్లా, పెదకాకాని మం॥, నంబూరు గ్రా॥ వద్ద ఆర్‌ఎస్ నెం. 261లో 0.02 1/2 సెంట్లు లేదా 121.0 చ॥గ॥ల భూమి విస్తీర్ణములో నిర్మాణములో ఉన్న ఆర్‌సిసి భవనము డోర్ నెం. 21-156 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: నంబూరు పూర్ణమ్మ ఆస్తి, దక్షిణం: ఎ-షెడ్యూల్ ఆస్తి, పడమర: రోడ్డు, ఉత్తరం: బుల్ల ఆసు ఆస్తి. సరిహద్దుల లోపల 0.02 1/2 సెంట్లు లేదా 121.0 చ॥గ॥ల భూమి విస్తీర్ణములో నిర్మాణములో ఉన్న ఆర్‌సిసి భవనము. ఎ మరియు బి షెడ్యూల్‌ల మొత్తం విస్తీర్ణం 0.04 1/2 సెంట్లు లేదా 217.8 చ॥గ॥ల స్థలంలో ఆర్‌సిసి భవనము. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 19.10.2025, సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# అసహ్యించుకునేలా వైకాపా అసత్య ప్రచారాలు

ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి వేల కోట్ల దోపిడీ

కల్తీ మద్యంపై వైకాపా మాట్లాడటం సిగ్గుచేటు

చంద్రబాబు పాలనతో అభివృద్ధిలో దూకుడు

మీడియా సమావేశంలో మంత్రి పార్థసారథి



**విజయవాడ, అక్టోబర్18(నినాదం):** ప్రజలు అసహ్యించుకునేలా వైకాపా అసత్యాలు చెబుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. ప్రపంచమంతా ఏపీ దిశగా చూస్తుంటే.. వైకాపా మాత్రం అసత్యాలు మాట్లాడుతోందని విమర్శించారు. నకిలీ మద్యంపై కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ విషయంలో ఎవర్నీ వదిలిపెట్టేదిలేదన్నారు. గత ప్రభుత్వ నేతలు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి రూ.వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు సమర్థపాలన చూసి ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ప్రజల్లో వైషమ్యాలు రెచ్చగొట్టేలా వైకాపా నేతలు ప్రవర్తిస్తున్నారు. రాజకీయ లబ్ది కోసం ప్రయత్నిస్తున్నారు. కల్తీ మద్యంపై వైకాపా నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. వైకాపా హయాంలో నాసిరకం మద్యం వల్ల ప్రజలు అనారోగ్యం పాలయ్యారు. నకిలీ మద్యాన్ని మా ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేస్తోంది. సిట్ రిపోర్టుకు అనుగుణంగా తదుపరి చర్యలు ఉంటాయని పార్థసారథి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. గోబెల్స్ సిగ్గుపడేలా అభివృద్ధి జరుగుతోందన్నారు. వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. గత జరిపిన ప్రజలు భయభ్రాంతులకు గురవుతారని... ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో ఎన్నికల్లో చూశామన్నారు మంత్రి. మద్యం కుంభకోణంలో వాస్తవాలు బయట పడుతున్నాయని.. దీనితో కల్తీ మద్యం పేరిట డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. నాటి వైసీపీ పాలనలో మద్యంలో కూడా హానికర పదార్థాలు ఉన్నాయని రిపోర్ట్ వచ్చిందని వెల్లడించారు. అయితే ఈరోజు మద్యం పరీక్షల్లో హానికర పదార్థాలు లేవని రిపోర్ట్ వచ్చిందని.. అది కూటమి ప్రభుత్వ నిష్పక్ష ధోరణి అని చెప్పుకొచ్చారు. కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. టీడీపీ నేతలున్నా పార్టీ నుంచి ఇప్పటికే సస్పెండ్ చేశామని అన్నారు. కల్తీ మద్యాన్ని అరికట్టాలని ప్రభుత్వ సురక్ష యాప్ తీసుకొచ్చిందని తెలిపారు. యాప్ ద్వారా హోలో గ్రామ్ నుంచి సమాచారం తెలుసుకోవచ్చని.. దీనిపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. వైసీపీ హయాంలో స్కూటర్స్‌లో మద్యం డోర్ డెలివరీ చేశారని.. నేడు నేతి బీరకాయ మాటలు చెప్తున్న హాస్యాస్పదమంటూ ఎద్దేవా చేశారు. డిజిటల్ పేమెంట్స్ కే ఎక్కువ ప్రాధాన్యత అని తెలిపారు. ప్రభుత్వ అధికారులతో తాము మద్యం అమ్మడం లేదని స్పష్టం చేశారు. తక్కువ ధరకు లిక్కర్ అన్ని నియోజక వర్గాల్లో అందిస్తున్నామన్నారు. బార్లలో 15 శాతం ఎక్కువ ట్యాక్స్‌తో లిక్కర్ అమ్మే దానిపై కమిటీ వేయనున్నట్లు తెలిపారు. పీపీపీ విధానంపై వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీ లో మాట్లాడేవారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కుంభకోణాలు లేకుండా పాలన సాగుతోందన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని చెప్పారు. అధికారుల మనోధైర్యం దెబ్బ తీసేలా ప్రవర్తిస్తోందని విమర్శించారు. చట్టపరంగా పని చేసే అధికారులకు అండగా ప్రభుత్వం ఉంటుందన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తామని కలలు కంటోందన్నారు. దళిత, బడుగు వర్గాల అధికారులే టార్గెట్‌గా వైసీపీ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ త్వరలో కల్తీ మద్యంపై వాస్తవాలు బహిర్గతం చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

# నిధుల కొరత ఉన్నా.. నెట్టుకు వస్తున్నాం

స్వచ్ఛాంధ్రలో ప్రతినెలా ఒక థీమ్‌తో వెలుతున్నాం

పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి



**విజయవాడ, అక్టోబర్18(నినాదం):** నగరంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనటం జరిగిందని.. ఈ కార్యక్రమాన్ని 2014లో సీఎం చంద్రబాబు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. పీఎం మోదీ ఏ నిబంధనలు అయితే పెట్టారో అవే స్వచ్ఛాంధ్రలో ఉన్నాయని తెలిపారు. ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఉంటుందని.. ప్రతి నెల ఒక థీమ్‌తో ముందుకు వెళ్తున్నామన్నారు. కాలుష్య నివారణ , సోలార్, గ్రీన్ ఎనర్జీ, సూర్య ఘర్ వంటి వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. సూర్య ఘర్‌లో ప్రతి ఒక్కరికి సబ్సిడీ ఉంటుందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు పూర్తి స్థాయిలో సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. డ్రైనేజ్ వాటర్‌ను కాల్వలోకి మళ్ళించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 2014, 2019 లో అనేక స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టామని.. కానీ 2019, 2024 మధ్య స్వచ్ఛాంధ్రను పక్కన పెట్టారని మండిపడ్డారు. మళ్ళీ 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి స్వచ్ఛాంధ్రను పట్టాలు ఎక్కించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలో లైట్స్, రోడ్డుపై దృష్టిపెట్టామని చెప్పారు. నిధుల కొరత ఉన్న మాట వాస్తవమని.. గత ప్రభుత్వం చేసిన 10 లక్షల కోట్ల అప్పులు ఉన్నందున కొంత ఇబ్బంది ఉందన్నారు. అన్నింటినీ అధిగమిస్తూ ముందుకు వెళ్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణతో పాటు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

# సమభావన బిజెపి సిద్ధాంతం: మాధవ్

**తిరుపతి, అక్టోబర్18(నినాదం):** బీజేపీ పార్టీకి ఒక మతాన్ని అంటకట్టడం పరికాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ అన్నారు. తిరుపతి పట్టణంలో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడారు. సర్వధర్మ సమభావన, హైందవ ధర్మం నిత్యనూతనమనేది బీజేపీ నినాదమని స్పష్టం చేశారు. లోకాకళ్యాణార్థనీ.. అన్ని వర్గాల ప్రజల క్షేమం కోసం దేశవ్యాప్తంగా యాగాలు నిర్వహిస్తామని చెప్పారు. వివక్ష గురవుతున్న సమాజంలో వారి గుర్తింపు, గౌరవాన్ని పెంచుతామని చెప్పారు. క్షురకులు అంటే సమాజంలో చిన్నచూపు ఉందని.. నాయిబ్రాహ్మణులు బలహీనులు కాదు, బలవంతులని తెలియచెప్పడమే బీజేపీ ఉద్దేశ్యమని తెలిపారు.



# అప్పుల నరకాసురుడిని వధించడమే కర్తవ్యం !

సంపాదకీయం

తెలుగు రాష్ట్రాలను అప్పుల నరకాసురుడు వేధిస్తున్నాడు. కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడు. మనమంతా కలసికట్టుగా ఈ అప్పుల నరకాసరుడిని అంతమొందించాలి. వీడిని మనకు తగించిన రాజకీయ పార్టీలకు తగు విధంగా బుద్ది చెప్పాలి. లేకుంటే మనమంతా కాళరాత్రిలో కాలం గడపాల్సి ఉంటుంది. ఉమ్మడిగా ఉన్న ఎపిలో లేనంత అవినీతి అక్రమాలు, విడిపోయాక విజృంభించాయి. ఏటా దీపావళి ఆనందాలు వెల్లివిరియాల్సిన చోట..అప్పుల అమావాస్య కమ్మకుంది. ప్రస్తుత, గత పాలకుల తీరు చూస్తే ఈ రెండు రాష్ట్రాలు అప్పుల ఊబినుంచి బయటపడే మార్గం కనిపించడం లేదు. వరాల జల్లు కురిపించడం ద్వారా ప్రజలను నట్టేట ముంచుతున్నారు. అధికారంలోకి వచ్చాక చేతికి ఎముక లేదన్నట్లుగా ఉచిత పథకాలు అమలు చేస్తున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడులాంటి పెద్దమనిషి అడపదడపా హెచ్చరిస్తున్నా పట్టించుకోవడం లేదు. అలాగని చేసిన అప్పులతో రాష్ట్రాలు బాగుపడ్డాయా అంటే అదీ లేదు. నెలనెలా జీతాలు ఇవ్వడం కూడా ఇప్పుడు ప్రభుత్వ ప్రతిభకు గీటురాయిగా మారింది. అప్పులు చేయడంలో వెనుకబడకూడదని పాలక పార్టీలూ భావిస్తున్నాయి. సంక్షేమ పథకాల పేరిట డబ్బు పంచి పెట్టినంత మాత్రాన ప్రజలు మళ్లీ మళ్లీ గెలిపిస్తున్నారా అంటే అదీ లేదు! ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలూ ప్రజలకు డబ్బు పంచుతున్నాయి. తాజాగా బీహార్ ఎన్నికలు కావచ్చు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కావచ్చు డబ్బు పందేరాలకు రెడీగా ఉన్నారు. ప్రజలుకూడా వచ్చిన కాడికి తీసుకోవాలన్న ధోరణిలో ఉన్నారు. అయితే డబ్బు తీసుకుంటున్న ప్రజలు మాత్రం తాము అనుకున్న వారికే ఓటు వేస్తున్నారు. ఈ డబ్బు పంపకం ఆగితే తప్ప మన ప్రజాసవామ్యం బాగుపడదు. అలాగే సంక్షేమ పథకాల పేరుతో చేస్తున్న డబ్బు పందేరాలకు కూడా ఎక్కడో ఒక చోట ఫుల్ స్టాప్ పడకపోతే తిప్పలు తప్పేలా లేవు. అలాగే పథకాలు పొందని ప్రజలు, పన్నులు చెల్లిస్తున్న వారు దీనిని నిలదీయక మానరు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో గత పన్నెండేళ్లుగా ఇదే సాగింది. భావి తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వడం ఎలా అన్నది పక్కకు పోయింది. అపపులు చేసి పండగ చేస్తున్నారు. ప్రజలు కూడా అలవాటు పడ్డారు. ఓట్ల పండగ రావాలని కోరుకుంటున్నారు. ఈ పద్ధతి మారకుంటే అభివృద్ధి అన్నది పక్కకు పోయి పంచడమే పాలన అనే పద్ధతి పాకిపోతుంది. అలా జరగకుండా రాజకీయ పార్టీలను కట్టడి చేయడానికి ప్రజలే పూనుకోవాలి. ప్రజలే చొరవ తీసుకొని హద్దులు మీరుతున్న సంక్షేమ పథకాల అమలుపై నిరసన గళం ఎత్తాలి. అప్పులతో ప్రజలకుపంచడంతో పాటు, పాలకులు కూడా సోకులు చేసుకుంటున్నారు. ఇలా ఎంతకాలం చేసిన ప్రజలకు అమావాస్య చీకట్లు తప్పవు. పాలకలుకు నిత్యదీపావళి కూడా తప్పదు. తాజా పరిస్థితులు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. ఎంతకాలమీ అప్పుల జాతర అన్నది తెలియడం లేదు. లేని పక్షంలో రెండు తెలుగు రాష్ట్రాలు కోలుకోలేని విధంగా అప్పుల ఊబిలో కూరుకుపోతాయి!అప్పు చేయనిదే పూట గడవని పరిస్థితి ఉన్నప్పటికీ రెండు రాష్ట్రాల్లో కొనసాగుతోంది. ప్రభుత్వాల మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయి. ఏదడిగినా లేదనకుండా హామీలు ఇచ్చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకేఈ దుస్థితి ఎందుకు వచ్చిందన్నది తెలుసుకోవాలి. ఎపి విభజన తరవాత కెసిఆర్, జగన్ చేసని నిర్వాకంతో ఇదంతా మొదలయ్యింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ ధనిక రాష్ట్రమని కెసిఆర్ ఊరూరా ఊదరగొట్టారు. రాష్ట్రం రెవెన్యూ మిగులులో ఉందని కేసీఆర్ ప్రకటించారు. అదే సమయంలో విభజిత ఆంధ్రప్రదేశ్ రూ.20 వేల కోట్లకు పైగా రెవెన్యూ లోటుతో ఏర్పడిరది. 11 ఏళ్లు గడిచేసరికి ధనిక రాష్ట్రమైన తెలంగాణ కూడా అప్పుల కుప్పగా మారింది. అప్పు కోసం వెళితే దొంగను చూసినట్టు చూస్తున్నారని ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాస్తవాన్ని బయటపెట్టారు. తెలంగాణ పరువు తీస్తావా అని బిఆర్ఎస్ నేతలు రేవంత్‌పై కత్తులు దూస్తున్నారు. ఆంధ్రలో కూడా ఇదే దుస్థితి ఉంది. జగన్ తనను తాను ఓ యువరాజుగా భావించి భీమిలి బీచ్ వద్ద ప్యాలెస్‌లు కట్టుకున్నారు. రాష్ట్రం అప్పులు పది లక్షల కోట్లు దాటాయి. అటు ధనిక రాష్ట్రం, ఇటు రెవెన్యూ లోటుతో ఏర్పడిన రాష్ట్రం కూడా కుదేలవడానికి కారణం ఇద్దరు నేతలే అని వేరుగా చెప్పనక్కర్లేదు. పలు పతకాల పేరుతో రాష్ట్రాలను లూటీ చేయించారు. ప్రజాధనాన్ని పప్పు బెల్లాల్లా పంచి పెట్టడంతో ఇప్పుడు దివాళకు చేరుకున్నాయి. దారుణం ఏమంటే సంక్షేమ పథకాలకు కూడా అప్పులు చేయవలసి వస్తోంది. వేలకోట్లు వడ్డీలుగా చెల్లించాల్సి వస్తోంది. ప్రభుత్వ ఆస్తులను కుదువ పెట్టడమే కాకుండా, భవిష్యత్ ఆదాయాలను కూడా తాకట్టు పెట్టి అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్లనే తెలుగునాట దుర్భర పరిస్థితి దాపురించింది. అధికారం కోసం రాజకీయ పార్టీలు అడ్డమైన గడ్డి తింటాయనడానికి ఈ రెండు రాష్ట్రాల ఆర్థిక దుస్తితి కారణంగా చెప్పు కోవాలి. ఇప్పుడు పాలకులు దీని నుంచి బయటపడకుండా మరీ అప్పులు చేసేస్తున్నారు. సంక్షేమం పేరిట అలవికాని పథకాలను ప్రకటిస్తూ తెలుగు రాష్ట్రాలను దివాలా తీయిస్తున్నారు. దీంతో ప్రజలకు మౌలిక సదుపాయాలు కరువై అల్లాడుతున్నారు. ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని తెలిసి కూడా కొత్త పథకాల ప్రకటనలో పాలకపార్టీలు తగ్గేదేలే అన్నట్టుగా పోటీ పడుతున్నాయి. ఉచితబస్సు, ఉచిత బియ్యం, ఉచితంగా వేల రూపాయల బదిలీలు ..వంటివన్నీచేస్తున్నారు. కానీ ఒక్క రోడ్డు గుంత పూడ్చడానికి మత్రం డబ్బులు ఉండడం లేదు. ఎన్నికల్లో ప్రయోజనం పొందడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను రేసు గుర్రాల్లా వదిలారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల కోసం ప్రస్తుత రేవంత్ హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములను కూడా ఎడా పెడా అమ్మేస్తున్నారు. అయినా రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతూనే ఉంది. రైతు రుణ మాఫీ కోసం దాదాపు పాతిక వేల కోట్ల రూపాయలు పంచిపెట్టిన తీరువవల్ల కలిగిన ప్రయోజనం కూడా అంతంత మాత్రమే. జగన్ బాధ పోయినా ఆంధ్రప్రదేశ్‌లో కూడా సంక్షేమ పథకాల జాతర ఆగడం లేదు. తెలంగాణలో ప్రారంభమైన అనేక పథకాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపసోపాలు పడుతున్నరు. 2 1ప్పుల నరకాసురుడిని మనమే కాల్చాలి. ప్రజలే ఇందుకు పూనుకోవాలి. పథకాల పేరుతో చేస్తున్న అప్పులపై ప్రశ్నించాలి. అప్పుడే మనకు నిజమైన దీపావళి అని గుర్తించాలి.

# నేరస్తుని కత్తికి సిసిఎస్ కానిస్టేబుల్ బలి

- ఇద్దరు ఎస్సైలకు సైతం గాయాలు
- అమరవీరుల సంస్మరణ వారోత్సవాల వేళ ఘటన
- పరారీలో హంతకుడు షేక్ రియాజ్
- హంతకుడిపై రూ.50 వేల రివార్డు
- అధికార లాంచనాలతో ప్రమోద్ అంత్యక్రియలు
- నిర్లక్ష్యమే కారణమంటూ అభిప్రాయాలు
- అంత్యక్రియలకు హాజరైన ఐజీ చంద్రశేఖర్ రెడ్డి










**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 18 (నినాదం) :**

**పాత నేరస్తుల విషయంలో పోలీసుల నిర్లక్ష్యం కానిస్టేబుల్ ప్రాణాలను తీసింది. విధి నిర్వహణలో పోలీసుల వద్ద ఆయుదాలు లేకపోవడం, విచారణ నిమిత్తం ఆదుపులోకి తీసుకునే నేరస్తులను పరిశీలించకపోవడం వారి ప్రాణాల మీదకు తెచ్చింది. ముగ్గురు పోలీసులు ఉన్నా ఒక నేరస్తుడిని విచారణ నిమిత్తం స్టేషన్ కు తరలించడంలో చేసిన పొరపాటు ఓ ప్రాణం తీసింది. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల వేళ కానిస్టేబుల్ ను బలి తీసుకుంది.**

**వివరాలివి.....**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రాత్రి జరిగిన ఘటన రాష్ట్రంలో సంచలనం రేపింది. జిల్లా కేంద్రంలోని మహ్మదీయ కాలనీకి చెందిన షేక్ రియాజ్ పాత నేరస్తుడు. అతడిపై 40కి పైగా దొంగతనాలు, హత్య కేసులు, చైన్ స్నాచింగ్ కేసులు ఉన్నాయి. కొంతకాలంగా అతడు పోలీసులకు చిక్కకుండా తప్పించుకుతిరుగుతున్నాడు. విషయం తెలిసిన సీసీఎస్ అధికారులు విశ్వసనీయ సమాచారంతో షేక్ రియాజ్ మహ్మదీయ కాలనీ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు గుర్తించారు. ఉన్నఫలంగా అతడిని పట్టుకునేందుకు సీసీఎస్ ఎస్సైలు విఠల్, భీంరావులు, కానిస్టేబుల్ ప్రమోద్ లు రెండు బైక్ లపై వెళ్లారు. అక్కడ తన స్నేహితులతో ముచ్చటిస్తున్న షేక్ రియాజ్ ను అదుపులోకి తీసుకునే సమయంలో తప్పించుకునేందుకు కాలువలో దూకాడు. అయినప్పటికీ కానిస్టేబుల్ ప్రమోద్ , ఎస్సై భీంరావులు కాలువలోకి దూకి రియాజ్ ను పట్టుకున్నారు. అక్కడి నుంచి వినాయక్ నగర్ లోని సీసీఎస్ పోలీస్ స్టేషన్ కు ఒక బైక్ పై ప్రమోద్ అతని వెనుక పాత నేరస్తుడు షేక్ రియాజ్ ను కూర్చోబెట్టుకోగా, మరో బైక్ పై ఇద్దరు ఎస్సైలు వారిని ఫాలో చేస్తూ ఉన్నారు. వినాయక్ నగర్ వద్దకు చేరుకోగానే బైక్ నడిపుతున్న ప్రమోద్ గొంతు పిసికేందుకు రియాజ్ ప్రయత్నించాడు. బైక్ ను ఆపగానే తన వద్ద ఉన్న కత్తిని తీసి గుండెలో పొడిచాడు. దానితో ప్రమోద్ అక్కడే కుప్పకూలిపోయాడు. ప్రమోద్ బైక్ ను ఫాలో చేస్తున్న ఎస్సైలు విఠల్, భీంరావులు రియాజ్ ను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దానితో అతడు వారిపై కూడా కత్తితో దాడి చేయడంతో వారికి కత్తి గాయాలయ్యాయి. అప్పటికే పోలీసుల బైక్ ను ఫాలో చేస్తున్న రియాజ్ అనుచరులు అక్కడికి రాగానే వారి వెంట అతడు తప్పించుకుని పారిపోయాడు. ఆ సమయంలో ప్రమోద్ ప్రథమ చికిత్స చేసేందుకు స్థానికులెవ్వరు సాహసం చేయలేదు. కనీసం ఆసుపత్రికి తరలించేందుకు ధైర్యం చేయకపోవడంతో అతను అక్కడ తీవ్ర రక్తస్రావంతో విలవిలలాడాడు. అదే సమయంలో అదే రోడ్డులో వెళ్తున్న మోపాల్ ఎస్సై సుస్మిత ఘటనను గమనించి హుటాహుటిన తన వాహనంలో ప్రమోద్ తో పాటు మిగితా ఇద్దరు పోలీసులను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో ప్రమోద్ ను పరీక్షించిన వైద్యులు అతను అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. విషయం తెలిసిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఆరా తీశారు. పరారీలో ఉన్న పాత నేరస్తుడి కోసం పోలీసు శాఖ 9 ప్రత్యేక బ`దాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం ఉదయం వరకు కూడా రియాజ్ ఆచూకీ దొరకకపోవడంతో పోలీసు శాఖ అతన్ని పట్టించిన వారికి లేదా ఆచూకీ తెలిపిన వారికి రూ.50 వేల రివార్డును ప్రకటించింది.

**నిజామాబాద్ జిల్లా ప్రజలకు మానవత్వం లేదు... నిజామాబాద్ సీపీ సాయి చైతన్య**

నిజామాబాద్ జిల్లా ప్రజలకు మానవత్వం లేదని సీపీ సాయి చైతన్య సంచలన వ్యాఖ్యలు చేశారు. కానిస్టేబుల్ ప్రమోద్ హత్య దురదృష్టకరమన్నారు. శనివారం నిజామాబాద్ మెడికల్ కాలేజీ వద్ద సీపీ మీడియాతో మాట్లాడారు. నడిరోడ్డుపై ఘటన జరుగుతుంటే ప్రజలెవరు అడ్డుకోలేదని, గాయపడ్డ పోలీసును షిఫ్ట్ చేసేందుకు ఎవరు ముందుకు రాలేదని విమర్శించారు.హత్య జరుగుతుండగా కాపాడాల్సిన ప్రజలు మొబైల్ ఫోన్లలో వీడియోలు తీశారని, అక్కడున్న వారికీ మానవత్వం లేదని, ఈవిషయం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని వ్యాఖ్యనించారు. హంతకుడు రియాజ్ కోసం బృందాలు గాలిస్తున్నాయన్నారు. సీసీఎస్ పోలీసుల వద్ద ఆయుధాలు ఉన్నాయన్నారు.

**అధికార లాంఛనాలతో కానిస్టేబుల్ అంత్యక్రియలు...**

అధికార లాంఛనాల మధ్య హత్యకు గురైన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ అంత్యక్రియలు శనివారం నిర్వహించారు. ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, సీపీ సాయిచైతన్య మృతుడికి నివాళులర్పించారు. రౌడీషీటర్ రియాజ్ ను స్టేషన్ కు తరలిస్తున్న క్రమంలో నగరంలోని వినాయక నగర్లో కానిస్టేబుల్ పై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో కానిస్టేబుల్ ప్రమోద్ మృతి చెందాడు.పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందం పోలీస్ శాఖ లాంఛనాలతో అంతిమయాత్రను నిర్వహించారు. నగరంలోని కంఠేశ్వర్లోని న్యూ బ్యాంక్ కాలనీలో ఉన్న ప్రమోద్ స్వగృహానికి ఇన్స్పెక్టర్ జనరల్ చంద్రశేఖర్ రెడ్డి చేరుకొని నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. అనంతరం అధికారిక లాంఛనాల మధ్య ప్రమోద్ అంత్యక్రియలు నిర్వహించారు. అడిషనల్ డీసీపీ బస్వారెడ్డితో పాటు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఏసీపీలు, నగర సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, పోలీస్ వెల్ఫేర్ సంఘం ప్రతినిధులు, భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు.

**కానిస్టేబుల్ హత్యపై డిజిపి సీరియస్ ....**

నిజామాబాద్ సిసిఎస్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నప్రమోద్ హత్య సంఘటనపై డిజిపి శివధర్ రెడ్డి సీరియస్ అయ్యారు. సిన్సియర్ గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ప్రమోద్ మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ ప్రమోద్ ను కత్తితో పొడిచి హత్య చేసి పరారైన నిందితున్ని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ను ఆదేశించారు. మల్టీ జోన్ బి1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డిని సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించాలని, వారికి అవసరమైన సహాయం చేయాలన్నారు. లభించిన ఆధారాలను బట్టి, గాలింపు చేపట్టాలని, నిందితుడిని వెంటనే పట్టుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు కొనసాగుతుందని డిజిపి తెలియజేశారు.

### పాత నేరస్తుడు రియాజ్ పై 43 కేసులు

పాత నేరస్తుడు రియాజ్ నిజామాబాద్ నగరంలో పలు కేసులలో నిందితుడుగా ఉన్నాడు. ప్రధానంగా చోరీలు, గొలుసు దొంగతనాలు లాంటి కేసులు అతడిపై 43 కేసులు నమోదయ్యాయి. నగరానికి చెందిన సమద్ అనే రౌడి షీటర్ గ్యాంగ్ సభ్యుడిగా రియాజ్ సుపరిచితుడు. సమద్ పాల్గొన్న అన్ని దొంగతనాల కేసులో రియాజ్ కు ప్రమేయం ఉంది. ఇటీవల కాలంలో సమద్ తో పాటు రియాజ్ కుడా పరారీలో ఉన్నారు. రియాజ్ పై పోలీసులు వరుస కేసుల నేపథ్యంలో షీట్ ఒపెన్ చేశారు. సమద్, రియాజ్ లో స్థానికంగా ఉన్నారు అనే సమాచారం తెలిసి సీసీఎస్ పోలీసులు రియాజ్ ను అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. ఆ సమయంలో అక్కడే ఉన్న సమద్ పరారీ కాగా రియాజ్ ను సీసీఎస్ పోలీస్ స్టేషన్ కు తరలిస్తుండగా తన వద్ద ఉన్న కత్తితో ప్రమోద్ పై కత్తితో దాడి చేశారు. నిజామాబాద్ నగరంలో రౌడీ షీటర్లు , దొంగలు, చీటర్లు , చైన్ స్నాచర్ లు కత్తులు లేకుండా బయటకు వెళ్లరు అనే నానుడి ఉంది. శత్రు గ్యాంగ్ లతో గొడవలతో పాటు సాధారణ ప్రజలను భయ పెట్టడానికి కత్తులు చూపడం బెదిరించడం నిత్యం జరిగే తంతు. రియాజ్ ను అదుపులోకి తీసుకున్న సీసీఎస్ పోలీసులు అతని వద్ద కత్తులు ఉంటాయా అని అంచనా వేయలేకపోవడమే వారి ప్రాణాల మీదకు తెచ్చింది.

### 2003 బ్యాచ్ కు చెందిన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్



నిజామాబాద్ నగరంలోని నాల్గవ టౌన్ పరిధిలోని వినాయక్ నగర్ లో పాత నేరస్థుడు రియాజ్ చేతిలో హత్యకు గురైన ప్రమోద్ 2003 లో కానిస్టేబుల్ గా రిక్రూట్ అయ్యారు. అతని తండ్రి నగరంలోని రైల్వే కమాన్ వద్ద ఉంటు తాహసీల్దార్ గా పని చేసి పదవి విరమణ చేశారు. ప్రమోద్ సోదరుడు నర్సింగ్ పోలీస్ శాఖలో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్నారు. ఇటీవల వరకు ట్రాఫిక్ లో పనిచేసిన ప్రమోద్ బదిలీలలో భాగంగా సీసీఎస్ లో చేరినట్లు తెలిసింది. ప్రమోద్ కు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. అందరితో సౌమ్యంగా ఉండే ప్రమోద్ ప్రాణాలు వదలడం కుంటుంబంలో తీవ్ర విషాదం నింపింది.

# కుల గణన కాగితాలు.. ఎన్నికల జిమ్మిక్కు కోసమేనా?

**నేడు తెలంగాణ రాజకీయాలు ఒక విచిత్రమైన, కానీ అత్యంత ప్రమాదకరమైన నాటకానికి సాక్ష్యం పలికాయి. బీసీ రిజర్వేషన్ల డిమాండ్‌పై జరిగిన బంద్‌లో, ఢిల్లీని పాలిస్తున్న బీజేపీ, హైదరాబాద్‌ను పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీలు కలిసి పాల్గొనడం వెనుక ఉన్న రాజకీయ కుట్రను ప్రజలు గమనించాలి. ఈ రెండు పార్టీలు తమ తమ అధికార పరిధిలో సమస్యను పరిష్కరించడానికి బదులు, వీధుల్లోకి వచ్చి ఆందోళన చేయడం ప్రజలను మభ్యపెట్టే పగటి వేషం తప్ప మరొకటి కాదు. ఆర్టికల్ 340 ను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉండగా, స్థానిక జీఓలను పటిష్టంగా కాపాడాల్సిన బాధ్యత రాష్ట్రంపై ఉంది. ఈ బాధ్యతలను విస్మరించి, పాలకులే ప్రతిపక్షాలై మారిన ఈ 'ముఠా డ్రామా' కేవలం రాబోయే వోట్ల వేట కోసమే తప్ప, సామాజిక న్యాయం కోసం కాదనేది నిర్ద్వంద్వంగా స్పష్టమవుతోంది.**

వాస్తవం వర్సెస్ వాటా :

బీసీల హక్కుల పోరాటం వెనుక ఉన్న వాస్తవ సంఖ్యలను పరిశీలిస్తే, జరుగుతున్న ద్రోహం ఎంత పెద్దదో అర్థమవుతుంది. వివిధ అంచనాలు, నివేదికల ప్రకారం దేశవ్యాప్తంగా బీసీల జనాభా సుమారు 56 శాతానికి పైగా ఉంది. కానీ, వారికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యలో కేవలం 27% రిజర్వేషన్ మాత్రమే లభిస్తోంది. ఇక తెలంగాణ విషయానికి వస్తే, ప్రభుత్వం ఇటీవల జరిపిన కులగణన సర్వే ప్రకారం, ముస్లిమేతర బీసీలు 46.25%, ముస్లింలలోని బీసీలు 10.08% కలిపి మొత్తం బీసీ జనాభా 56.33% గా అధికారికంగా నిర్ధారించబడింది. ఇంత భారీ జనాభా ఉన్నా, న్యాయపరమైన అడ్డంకులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో కూడా బీసీలకు 29% రిజర్వేషన్లు మించి అమలు కావడం లేదు. ఈ జనాభా-రిజర్వేషన్ల మధ్య భారీ అంతరం అనేది పాలకవర్గాల అగ్రకుల ఆధిపత్య మనస్తత్వాన్ని, అంబేద్కర్ ఆశయాలకు జరుగుతున్న అపచారాన్ని స్పష్టం చేస్తోంది.

చట్టపరమైన చిక్కుముడి :

బీసీలకు వారి జనాభా దామాషా ప్రకారం న్యాయం దక్కకపోవడానికి ప్రధాన సాంకేతిక అడ్డంకి సుప్రీంకోర్టు విధించిన 50% రిజర్వేషన్ల పరిమితి. న్యాయస్థానం విధించిన ఈ హద్దు కారణంగానే, తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో GO 9 ద్వారా 42% రిజర్వేషన్లు ప్రకటించినప్పటికీ, హైకోర్టు స్టే విధించాల్సి వచ్చింది. దేశంలోని ఏ రాష్ట్రం కూడా, జనాభా లెక్కలు ఉన్నప్పటికీ, ఈ 50% గోడను దాటి బీసీలకు న్యాయం చేయలేకపోతోంది. తమిళనాడు మినహా (9వ షెడ్యూల్ ద్వారా), మిగిలిన రాష్ట్రాలన్నీ రిజర్వేషన్ల విషయంలో న్యాయస్థానాల్లో పోరాడుతూనే ఉన్నాయి. ఈ చిక్కుముడిని విప్పాలంటే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ ద్వారా 50% పరిమితిని సడలించాలి లేదా బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలి. అది చేయకుండా, బంద్‌లో పాల్గొని, సమస్యను రాష్ట్ర ప్రభుత్వ మెడకు చుట్టడం కేంద్ర పాలకుల తప్పించుకునే ధోరణిని వెల్లడిస్తోంది.

బీసీ పోరాటంపై అగ్రకుల శక్తుల దాడి!

తెలంగాణలో స్థానిక సంస్థల రిజర్వేషన్లపై అగ్రకుల సంఘాలు కోర్టు మెట్లెక్కడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందనేది బీసీ సంఘాల ప్రధాన ఆరోపణ. ఈ చర్య GO 9 ను నిర్వీర్యం చేయడానికే ఉద్దేశించినప్పటికీ, బంద్‌లో పాల్గొంటున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ పరోక్ష సహకారాన్ని అందిస్తున్నారనే విమర్శలు బలంగా ఉన్నాయి. ఒకవైపు రిజర్వేషన్లు కావాలని నినదిస్తూ, మరోవైపు తమ తమ అధికార కేంద్రాల ద్వారా అన్యాయాన్ని కొనసాగించడం రాజకీయ కపటం. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, బీసీ ఐక్యతను దెబ్బతీయడానికి, సమస్యను మరింత రాజకీయం చేసి, తమ వోటు బ్యాంకులను పదిలం చేసుకోవడానికే ఈ 'బంద్' నాటకాన్ని పాలకులే ప్రోత్సహించారనేది నిస్సందేహం.

న్యాయం దక్కేదెప్పుడు?

తెలంగాణలో జరిగిన ఈ బంద్, సామాజిక న్యాయ పోరాటాన్ని రాజకీయం చేసే పాలకుల వికృత రూపం మాత్రమే. బీసీలు తమ హక్కుల కోసం వీధుల్లోకి రావాల్సిన దుస్థితిని కల్పించిన బాధ్యత ఢిల్లీలోని, హైదరాబాద్‌లోని రెండు ప్రభుత్వాలదే. కేవలం ఒక రోజు బంద్‌తో సమస్య పరిష్కారం కాదు. 56.33% జనాభా ఉన్న బీసీలకు జనాభా దామాషా ప్రాతిపదికన న్యాయం దక్కాలంటే, ఈ రాజకీయ పగటి వేషాలను ఖండించి, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించే విధంగా శాశ్వత పోరాటం చేయాలి. ఇకనైనా రాజకీయ పార్టీలు తమ 'బ్లేమ్-గేమ్' (బాధ్యతను తప్పించుకోవడానికి ప్రయత్నించే ప్రవర్తన) ను పక్కన పెట్టి, రాజ్యాంగ సవరణ దిశగా పారదర్శకంగా కృషి చేయాలి. లేనిపక్షంలో, బీసీల ఆగ్రహ జ్వాలలు ఎన్నికల్లో ఈ పాలకుల సింహాసనాలను కాల్చివేయడం ఖాయం.

**( ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ 9640466464 )**



# సాంస్కృతిక వారసత్వ చిహ్నం మన దీపావళి

**దీపావళి రోజు లక్ష్మీపూజలకు ప్రత్యేకం**
**ప్రమిదల`లో నూనెతో దీపాలు వెలగించడం శుభకరం**

భారతీయ సాంస్కృతిక వారసత్వ చిహ్నం మన దీపావళి. దీనికి అనేక కథనాలు మనకు కనిపిస్తాయి. ప్రధానంగా నరకాసురుడిని వధించన రోజుగా... దీపావళిని యుగయుగాలుగా జరుపుకొంటున్న పండుగ దీపావళి. భారతీయ సనాతన ధర్మం దీపారాధనకు విశిష్ట స్థానం ఇచ్చింది.

దీపావళి నాడు లక్ష్మీ పూజ నిర్వహించాలని విష్ణు, మార్కండేయ పురాణాలు ప్రత్యేకంగా చెప్పాయి. క్షీరసాగర మథనంలో లక్ష్మీదేవి ఆవిర్భవించిన రోజును దీపావళిగా కూడా పేర్కొంటారు. దీపావళి నాటి సాయంత్రం ఇంటి ముంగిట కల్లాపు చల్లి ముగ్గులు పెట్టాలి. తులసికోట దగ్గర అలంకారాలు చేయాలి. అష్టయిశ్వర్యాలు అనుగ్రహించే లక్ష్మీదేవితోపాటు గణపతిని కూడా అర్చించాలి. ప్రమిదల్లో దీపాలు వెలిగించాలి. షడ్రుచులతో కూడిన వంటకాలను నివేదించాలి. ధూప, దీప నివేదనలు పూర్తయిన తరువాత... ప్రమిదలను ఇంటి ముంగిట అలంకరించాలి. తులసికోట దగ్గర, ప్రతి గుమ్మానికి ఇరువైపులా దీపాలు పెట్టాలి. అలా దీప జ్యోతులతో ప్రకాశవంతమైన ఇంటికి మహాలక్షి వచ్చి కొలువై ఉంటుందంటారు.

దీపదర్శనం సకల పాపాలను పోగొడుతుంది. హృదయం అనే ప్రమిదలో భక్తి అనే తైలాన్ని నింపి, విశ్వాసం అనే వత్తిని ప్రేమ అనే అగ్నితో జ్వలింపజేసేదే దీపం. కళ్ళలో కనిపించే వెలుగు దాని కాంతి, జ్ఞానం అనే జ్యోతి. దీపకాంతులు విరజిమ్మే ఇంట్లో లక్ష్మీదేవి నివసిస్తుందనీ, నిత్యం ఉభయ సంధ్యల్లో దీపాలు వెలిగే ఇంట సిరిసంపదలు, సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయని శాస్త్రవచనం. దీపావళి వేడుకలు ప్రాచీన కాలం నుంచి జరుగుతున్నాయి. పురాణాల్లో, ఇతిహాసాల్లో దీని ప్రస్తావన ఉంది. శ్రీఆదిశంకరాచార్యులు షణ్మత స్థాపన చేసినప్పుడు... పంచాయతన పూజా విధానంలో స్కంధునికి ప్రతీకగా... దీపారాధన ఏర్పాటు చేశారు. ఏ శుభ కార్యాన్ని ప్రారంభించినా ముందుగా దీపారాధన చేయడం ఆచారం. దీపం అగ్నికి సంకేతం. సత్కార్యాన్ని అడ్డుకోవడానికి వచ్చిన దుష్టశక్తులను దహించేయాలన్నది దానిలోని అంతరార్థం. సృష్టి, స్థితి, లయలకు దీపంతో సంబంధం ఉంది.

కార్తిక మాసం ప్రారంభం రోజును... అంటే 'బలి పాడ్యమి'గా పరిగణిస్తారు. ఆ రోజున గోవర్ధన పూజలు జరుగుతాయి. విదియనాడు సోదరి ఇంట సోదరుడు విందు (భగినీ హస్తభోజనం) ఆరగించి, దీవెనలు, కానుకలు ఇస్తాడు. ఇది రక్షాబంధన్‌ను పోలి ఉంటుంది. దక్షిణ భారతదేశంలో... నరక చతుర్దశి, దీపావళిగా... రెండు రోజుల పండుగగా దీన్ని నిర్వహిస్తారు. బెంగాల్ ప్రాంతంలో కాళీ పూజలు, తమిళనాడులో ప్రత్యేకంగా పితృ పూజలు చేస్తారు. దీపావళి ముందురోజే ఇంట్లో అందరూ తైలంతో అభ్యంగన స్నానం చెయ్యాలి. తైలంలో లక్షి , జలంలో గంగ సూక్ష్మరూపంలో ఉంటారని శాస్త్రాలు చెప్పాయి.

# చీకటి వెలుగుల రంగేళి..

## చెడుపై విజయానికి ప్రతీక..





### కళ్లు చెదిరే దీపకాంతులు..
### నోరూరించే పిండివంటలు
### రేపు దీవ్య కాంతుల దీపావళి



చెడుపై సాధించిన విజయానికి ప్రతీక.. చీకటిని పారద్రోలి వెలిగించే జ్ఞానదీపిక దీపావళి. శ్రీకృష్ణుడు సత్యభామ సమేతంగా నరకుడు అనే రాక్షసుడిని సంహరించి శ్రీరాముడు రావణుని వధించినందుకు వేడుకగా ఈ పండుగ ప్రసిద్ధి. కళ్లు చెదిరే దీపకాంతులు.. నోరూరించే పిండివంటల ఘుమ ఘుమలు.. నూతన వస్త్రాలు.. దిక్కులు పిక్కటిల్లేలా పటాకుల శబ్దాలు.. వేరేసి దీపావళి సోయగాలు అన్ని ఇన్ని కావు.. పండుగ సంబురం అంతా ఇంతా కాదు.. అలాంటి సంబురాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. దీపావళి అంటే దీపాల పండుగ.. రంగు.రంగుల దీపాలతో ఇల్లంతా సుందరంగా అలంకరించుకుని పండుగ ఇదే. అమావాస్య చీకటి ఆకాశాన్ని దేదీప్యమానంగా వెలిగించే టపాసులు.. అదంతా ఒక్క మనోహర ఆనందం.. దీపావళి దేశమంతా జరుపుకునే పండుగైనా ఆ ఉత్సాహాన్ని జరుపుకునే తీరులో మాత్రం ఉత్తరాదికి, దక్షిణాదికి తేడా ఉంది. దేశం మొత్తం మీద పిల్లలు మాత్రం టపాసులు కాల్చి ఆనందిస్తారు. అయితే దక్షిణాదిన నరకాసురుడి మీద శ్రీకృష్ణుడి విజయాన్ని దీపావళి గా పరిగణిస్తారు. సిరిసంపదలు కలిగించే లక్ష్మీదేవికి ఆహ్వానం పలికేందుకు ప్రతి ఇంటిని ముస్తాబు చేసి 'నోములు' నోచు కుంటారు. శనివారం భోగి ఆదివారం దీపావళి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకోనున్నారు.



*జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):*

**దివ్య దీపావళి..!**

నిజానికి దీపావళి ఋతువులు మారే సమయానికి వస్తుంది. వర్షాలు వెనుకబడి వ్యవసాయ పనులు ముగుస్తాయి. వ్యవసాయ పనిముట్లు శుభ్రం చేసి పక్కకు పెట్టడం జరుగుతుంది. రాబోయే కాలపు చలిని తట్టుకునేందుకు ప్రజలు సిద్ధమవుతారు. బంధువులంతా ఒక చోటకు చేరుతారు. కొత్త పెళ్లిళ్లు చేసిన కుటుంబాలతో కూతుర్లు, అల్లుడిని ఆహ్వానిస్తారు. నోములు అయ్యాక ఇంటి ముందు దీపాలను వెలిగించడం ఆనవాయితీ.

**ఎంతో విశిష్టత..!**

ఆనందానికి సద్గుణాలను నింపడంతో పాటు మహిళల్లో కార్తీక మాసమంతా ఆచరించే దీపాలకు ఎంతో విశిష్టత ఉంది. దీపావళి పండుగ రోజు తెల్లవారు జామునే మేల్కొని అభ్యంగన స్నానాలు చేస్తారు. మహాలక్ష్మి పూజ నిర్వహిస్తారు. దీంతో సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని వారి నమ్మకం. లక్ష్మీదేవితో పాటు గణపతిని కూడా పూజిస్తారు. మరోవైపు సకల స్వరూపిణి అమ్మవారిని కూడా పూజిస్తారు. దీపావళికి సిరిసంపద లను, భోగ భాగ్యాలను ప్రసాదించమని పూజలు ప్రారంభిస్తారు. ఈ పండుగ రోజు రకరకాల పిండి వంటలు చేసి నైవేద్యం సమర్పిస్తారు. దీపావళికి నోములు ప్రత్యేకం. నోములకు దేవుడికి ఎలాంటి మందులు లేకుండా ప్రకృతిపరంగా వచ్చే దుస్స వడ్ల బియ్యంతో నైవేద్యాన్ని సమర్పిస్తారు.

**దీపాలంకరణ, లక్ష్మీ పూజ..!**

దీపం జ్యోతిః పరంబ్రహ్మ దీపం సర్వతమోపహమ్!
దీపేన సాధ్యతే సర్వమ్ సంధ్యా దీప నమ్మోస్తుతే !!

దీపజ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా, మనోవికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సజ్జనత్వానికి, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారు. మహిళామణులంతా ఆశ్వీయుజ బహుళ చతుర్దశి నుండి కార్తీక మాసమంతా సంధ్యా సమయంలో మట్టి ప్రమిదలలో దీపాలను వెలిగిస్తారు. చివరకు ఈ దీపాలను ముత్తయిదువులు కార్తీక





పౌర్ణమికి సముద్ర స్నానాలను ఆచరించి జీవనదులలో వదులుతారు. ఇవి సౌభాగ్యానికి, సౌశీల్యానికి, సౌజన్యానికి ప్రతీకలుగా భావిస్తారు. పైగా ఈ దీపావళి శరద్రు తువులో అరుదెం చటం విశేషం. మనోనిశ్చల తకు, సుఖశాంతు లకు అనువైన కాలమిది. దీపాలపండుగ అయిన దీపావళి రోజున మహాలక్ష్మీ పూజను జరుపుకోవడానికి ఓ విశిష్టత ఉంది. పూర్వం దుర్వాస మహర్షి ఒకమారు దేవేంద్రుని ఆతిథ్యానికి సంతసించి, ఒక మహిమాన్వితమైన హారాన్ని ప్రసాదించాడు. ఇంద్రుడు దానిని తిరస్కార భావముతో తన వద్దనున్న ఐరావతం అను ఏనుగు మెడలో వైస్తాడు అది ఆ హారాన్ని కాలితో తొక్కివేస్తుంది. అది చూచిన దుర్వాసనుడు ఆగ్రహము చెంది దేవేంద్రుని శపిస్తాడు. తత్ఫలితంగా దేవేంద్రుడు రాజ్యమును కోల్పోయి, సర్వసంపదలు పోగొట్టుకుని దిక్కుతోచక శ్రీహరిని ప్రార్థిస్తాడు. ఈ పరిస్థితిని గమనించిన శ్రీ మహావిష్ణువు దేవేంద్రుని ఒక జ్యోతిని వెలిగించి దానిని శ్రీ మహాలక్ష్మి స్వరూపంగా తలచి పూజించమని సూచిస్తాడు. దానికి తృప్తిచెందిన లక్ష్మీదేవి అనుగ్రహంతో తిరిగి త్రిలోకాధిపత్యాన్ని, సర్వసంపదలను పొందాడని పురాణాలు చెబుతున్నాయి.

### దీపావళి నేపథ్యం..!

హిందూ సంప్రదాయాల్లో మహాలక్ష్మి (గౌరీదేవి) ని పూజించే పండుగ దీపావళి. నరకాసురుడనే రాక్షస రాజు అనేక మంది యువతుల్ని అనేక రకాలుగా వేధించేవాడు. ప్రజలను హింసిస్తూ ఆనందించేవాడు. అతనికి ఎదురే కాకుండా పోవడంతో అందరినీ కాపాడే భక్తజన శ్రీకృష్ణుడు విహారానికి బయలు దేరుతాడు. ఆ రాక్షస సంహారానికి తాను తోడు ఉంటానని సత్యభామ కూడా కృష్ణుడితో బయలుదేరి వెళ్ళి రాక్షస సంహారం చేస్తుంది. దీంతో నరకుడి పీడ వదులుతుంది. నరకుడి పీడ వదిలించినందుకు ప్రజలు దీపాలు వెలిగించి పండుగను జరుపుకుంటారు. అప్పటి నుంచి దీపావళిని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. దీపావళి గురించి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నప్పటికీ పురాణాలలో ఈ కథ ప్రాచుర్యం పొందింది. శ్రీ మహావిష్ణువు చెంతనే ఉండే మహాలక్ష్మీదేవిని ఇంద్రుడు ఇలా ప్రశ్నించాడు. తల్లి నీవు కేవలం శ్రీహరి వద్దనే ఉండటం న్యాయమా? నీ భక్తులను కరుణించవా? అంటాడు. దీనికి ఆ మాత సమాధానమిస్తూ.. త్రిలోకాధిపతీ.."నన్ను త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులకు వారి వారి అభీష్టాలకు అనుగుణంగా మహర్షులకు మోక్షలక్ష్మీ రూపంగా, విజయాన్ని కోరేవారికి విజయలక్ష్మిగా, విద్యార్థులు నన్ను ఆరాధిస్తే విద్యాలక్ష్మిగా, ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించేవారికి ధనలక్ష్మిగా, వారి సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మీదేవిగా ప్రసన్నురాలౌతానని" సమాధానమిచ్చింది. అందుచేత దీపావళి రోజున మహాలక్ష్మిని పూజించేవారికి సర్వసంపదలు చేకూరుతాయని విశ్వాసం.



## త్రయోదశి రోజున సర్‌ప్రైజ్..
# తగ్గిన బంగారం వెండి ధరలు

నినాదం మార్కెట్

ధన త్రయోదశి రోజున వినియోగదారులకు సర్‌ప్రైజ్. బంగారం, వెండి ధరల్లో నేడు భారీ తగ్గుదల నమోదైంది. బంగారం ధరల్లో యథాప్రకారం తగ్గుదల కనిపించగా వెండి ధరలు మాత్రం భారీగా పతనమయ్యాయి

గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం, ఈసారి ట్రెండ్‌కు భిన్నంగా ధన త్రయోదశి రోజున వెండి ధరల్లో భారీగా కోత నమోదైంది. ముంబైలో ఇటీవల దాదాపు రూ.2 లక్షలకు చేరువైన కిలో వెండి ధర ప్రస్తుతం రూ.1.72 లక్షలకు చేరుకుంది. నిన్నటితో పోలిస్తే ఏకంగా రూ.13 వేల మేర ధరల్లో కోత పడింది. గత 72 గంటల్లో



ఏకంగా రూ.19 వేల మేర ధర తగ్గింది. ఢిల్లీలో కూడా వెండి ధర రూ.1.72 లక్షలుగా ఉంది. ఇక హైదరాబాద్‌లో మాత్రం కిలో వెండి ధర కూడా రూ.1,90,000 వద్ద తచ్చాడుతోంది. ఢిల్లీ, ముంబై, చెన్నై మహానగరాల్లో బంగారం ధరల్లో నేడు తగ్గుదల నమోదైంది. 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,086కు చేరుకుంది. నిన్నటితో పోలిస్తే రూ.1910 మేర ధర తగ్గింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల ఆర్నమెంటల్ గోల్డ్ ధర కూడా రూ.1750 మేర తగ్గి రూ.1,19,950గా ఉంది. హైదరాబాద్‌లో కూడా దాదాపు ఇదే స్థాయిలో పసడి ధరల్లో తగ్గుదల కనిపించింది.

## ఇకపై 36 నెలలు ఆగాల్సిందే..
### పీఎఫ్‌లో మారిన ఈ రూల్స్ గురించి తెలుసా..?




ఉద్యోగులకు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ మరో గుడ్ న్యూస్ తెలిపింది. పీఎఫ్ విషయంలో కీలక మార్పులు చేసింది.ఈ రూల్స్ మనీ విత్ డ్రాను మరింత ఈజీగా మార్చనున్నాయి. జాబ్ కోల్పోయిన ఉద్యోగుల కోసం ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుంది.ఒక వ్యక్తికి ఉద్యోగం పోయి, ఖాళీగా ఉంటే,వాళ్ళు తమ పీఎఫ్ డబ్బుల్లో 75 శాతం వరకు వెంటనే తీసేసుకోవచ్చు. ఇంకా ఉద్యో గం దొర కకపోతే మిగిలిన 25శాతం డబ్బును ఒక సంవత్సరం తర్వాత తీసుకోవడానికి అవకాశం ఉంది.

పెన్షన్ డబ్బులకు కొత్త వెయిటింగ్
ఇక్కడ నిరాశ కలిగించే విషయం ఏంటంటే.. జాబ్ పోయిన తర్వాత మీ పెన్షన్ స్కీమ్ డబ్బులు తీసుకోవాలంటే ఇకపై కేవలం 2 నెలలు కాదు.. ఏకంగా 36 నెలలు ఆగాల్సి ఉంటుంది. భవిష్యత్తులో మీకు లేదా మీ కుటుంబానికి పెన్షన్ ప్రయోజనాలు దక్కేలా చూసేందుకే ఈ మార్పు అని ప్రభుత్వం చెబుతోంది. ఆర్థిక భద్రతను ప్రోత్సహించాలనేదే తమ లక్ష్యమని ప్రభుత్వం చెబుతోంది.

**ఉద్యోగం మారితే ఏం చేయాలి..?**
ఉద్యోగం మారేటప్పుడు పీఎఫ్ విషయంలో **పాటించాల్సిన సింపుల్ రూల్స్:**
ట్రాన్స్‌ఫర్ చేయడం: మీరు కొత్త ఉద్యోగంలో చేరినప్పుడు పాత పీఎఫ్ ఖాతాను అలాగే వదిలేయకుండా, వెంటనే కొత్త ఖాతాకు బదిలీ చేయండి.
**ఎలా బదిలీ చేయాలి:** మీ UAN నంబర్ ఉపయోగించి EPFO వెబ్‌సైట్‌లో సులభంగా ట్రాన్స్‌ఫర్ చేయొచ్చు.

**బదిలీ చేస్తే లాభం:** ఇలా బదిలీ చేస్తే, మీ పాత సర్వీస్ అంతా కంటిన్యూ అవుతుంది. అప్పుడు మీకు పన్ను మినహాయింపులుఉంటాయి. మీ డబ్బు పెరుగుతూనే ఉంటుంది.

PF ఖాతాను ఎప్పుడూ మర్చిపోవద్దు!
మీ పీఎఫ్ ఖాతాను ఎక్కువ కాలం పట్టించుకోకపోతే ఇబ్బందులు వస్తాయి
వడ్డీ పోతుంది: చాలా కాలం అట్లాగే ఉంటే ఆ ఖాతాకు వడ్డీరావడం ఆగిపోవచ్చు.డబ్బు తీసుకోవడం కష్టం: మీ బ్యాంక్ వివరాలు,ఫోన్‌నంబర్ లేదా కేవైసీ పాతవైపోతే తర్వాత డబ్బులు తీసుకో వడానికి లేదా క్లెయిమ్ చేయడానికి చాలా కష్టమవుతుంది.
**ఇలా చేయండి:** మీరు ఉద్యోగాలు మారినప్పుడు పీఎఫ్ ఖాతాను బదిలీ చేయండి లేదా ఖాళీగా ఉన్నప్పుడు డబ్బును తీసుకోండి. మీ వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ ఉండండి.

## బంపర్ ఆఫర్.. రూ.1కే
## నెల రోజుల పాటు ఉచిత ఇంటర్నెట్

దేశ ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ( BSNL ) తమ యూజర్స్ కోసం దీపావళికి ప్రత్యేక ఆఫర్‌ను ప్రారంభించింది. కొత్త కస్టమర్లను ఆకర్షించేందుకు బీఎస్ఎన్ఎల్ ఈ సరికొత్త ఆఫర్‌ను పరిచయం చేసింది. ఈ ఆఫర్‌లో భాగంగా కొత్త కస్టమర్లు ఇప్పుడు కేవలం రూ.1 పెట్టి కొత్త సిమ్ కొంటే ఒక నెల పాటు ఉచిత 4+ మొబైల్ డేటాను పొందవచ్చు. ఈ దీపావళి బొనాంజా ఆఫర్ అక్టోబర్ 15 నుండి నవంబర్ 15, 2025 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్లాన్‌లో అన్‌లిమిటేడ్ వాయిస్ కాల్స్, రోజుకు 2GB హై-స్పీడ్




డేటా, రోజుకు 100 SMS ను పొందవచ్చు. ఈ ఆఫర్ ముగిసిన తర్వాత కూడా కస్టమర్లు బీఎస్ఎన్ఎల్‌తోనే ఉండేలా మా నెట్‌వర్క్ పనిచేస్తుందని BSNL చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ A. రాబర్ట్ J. రవి అన్నారు. ఈ దీపావళి బోనస్ మా 4G నెట్‌వర్క్‌ను యూజ్ చేసే కస్టమర్లకు గర్వాన్ని అందిస్తుందన్నారు. ఈ సేవ నాణ్యత వారిని ఎల్లకాలంలో మాతోనే ఉంచేందుకు సహాయపడుతుందన్నారు.
BSNL దీపావళి ఆఫర్ ఎలా పొందాలి?
మీరు బీఎస్ఎన్ఎస్‌కు కొత్త కస్టమర్ అయితే అక్టోబర్ 15, నవంబర్ 15 మీరు ఈ ఆఫర్‌ను పొందవచ్చు. అందుకోసం మీరు మీ దగ్గర్లోని BSNL స్టోర్‌కు వెళ్లి రూ.1 పెట్టి కొత్త సిమ్ కార్డు తీసుకొండి. ఆ సిమ్ కార్డు నంబర్ 15లోపు యాక్టీవేట్ అయితే మీరు ఈ ఆఫర్‌ను పొందవచ్చు.

## ఇకపై ఏసీ బోగీల్లో..

మన దేశంలో ఎక్కువ మంది ప్రజలు ప్రయాణించేది రైళ్లలోనే. రోజూ కోట్ల మందిని రైల్వే తమ గమ్యస్థానాలకు చేర్చుతుంది. ఛార్జీలు తక్కువ, దేశంలో ఎక్కడికైన వెళ్లగలిగేలా ఉండడమే రైళ్లలో రద్దీకి కారణమని చెప్పొచ్చు.

రైలులో ఏసీ కోచ్‌లలో ప్రయాణించే వారికి రైల్వే ఒక ముఖ్యమైన మార్పు తెచ్చింది. ఇకపై దుప్పట్ల శుభ్రత గురించి మీరు కంగారు పడాల్సిన అవసరం లేదు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా ప్రయాణికులకు ఇచ్చే దుప్పట్ల శుభ్రతపై ఉండే సందేహాలను పూర్తిగా తొలగించడమే దీని ముఖ్య ఉద్దేశం

కొత్తగా ఏం వస్తుంది?
ప్రతి ప్రయాణికుడికి, ప్రతి ప్రయాణంలో శుభ్రమైన కవర్లతో కప్పిన దుప్పట్లను అందిస్తారు. ఈ కవర్లు ఉతకగలిగే పదార్థంతో తయారు చేస్తారు. ప్రతి ట్రిప్ తర్వాత తప్పనిసరిగా మార్చి శుభ్రం చేస్తారు. కవర్లు వెల్క్రో లేదా జిప్ లాక్‌లతో మూసివేసి ఉంటాయి. తద్వారా వాటి పరిశుభ్రత చివరి వరకు చెక్కుచెదంకుండా ఉంటుంది. ప్రారంభంలో మన్నిక, సులభంగా ఉతకడం కోసం సంగనేరి ప్రింట్ ఫాబ్రిక్‌ను



ఉపయోగిస్తున్నారు. ప్రయోగ ఫలితాలను బట్టి భవిష్య త్తులో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి సాంప్రదాయ ప్రింట్‌లను కూడా చేర్చడానికి ప్రణాళికలు ఉన్నాయి.

ఎందుకు ఈ కొత్త చొరవ?
ప్రస్తుతానికి ఈ కొత్త దుప్పటి కవర్ల వ్యవస్థ జైపూర్-అహ్మదాబాద్ మార్గంలో నడుస్తున్న రైలులో ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. "రైల్వే వ్యవస్థలో దుప్పట్ల వాడకం ఎప్పటినుంచో ఉన్నా వాటి శుభ్రత విషయంలో ప్రయాణికులలో ఎప్పుడూ ఒక సందేహం ఉండేది. వాటిని పూర్తిగా తొలగించడానికి.. జైపూర్ రైల్వే స్టేషన్ నుండి పైలట్ కార్యక్రమంగా దుప్పటి కవర్ల స్కీమ్ తీసుకొచ్చాం" అని తెలిపారు. అంతేకాకుండా చిన్నస్టేషన్లలో కూడా ప్లాట్‌ఫామ్ ఎత్తు, సైన్‌బోర్డులు, సమాచార వ్యవస్థలలో సౌకర్యాలను పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.

**లాభం ఏమిటి?**
**మంచి శుభ్రత:** వ్యాధులు లేదా ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.సంతోషంగా ప్రయాణం: శుభ్రమైన దుప్పటి దొరికినందుకు ప్రయాణికులు మరింత సంతృప్తిగా ఫీల్ అవుతారు.

**దేశమంతా అమలు:** ఈ ప్రయోగం విజయవంతమైతే త్వరలోనే దేశంలోని అన్ని ఏసీ రైళ్లలో ఈ కొత్త పద్ధతిని అమలు చేస్తారు.

## 15 రోజులు చక్కెర తీసుకోవడం ఆపండి..
### లోపలంతా క్లీన్.. బయటంతా షైన్

భారతీయ ఇళ్లలో చక్కెరను విస్తృతంగా ఉపయోగిస్తారు.. టీ - కాఫీ నుంచి ప్రతి తీపి వంటకం వరకు.. పంచదారను ఉపయోగిస్తారు. అయితే, చాలా మందికి చక్కెర వినియోగం, స్వీట్ల వల్ల కలిగే ప్రమాదాల గురించి బాగా తెలుసు..

అందువల్ల, తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలనుకునే వారు చక్కెర తీసుకోవడం తగ్గించి, తీపి కోసం బెల్లం లేదా తేనె వైపు మొగ్గు చూపుతున్నారు. మరికొంతమంది అయితే.. చక్కెరను పూర్తిగా వదులుకున్నారు. మీ ఆహారం నుంచి చక్కెరను తొలగించడం వల్ల శరీరంలో గణనీయమైన మార్పులు వస్తాయని నిపుణులు కూడా చెబుతున్నారు.

ఈ మార్పులు సానుకూలంగా.. ప్రతికూలంగా ఉండవచ్చు. కాబట్టి, మీరు చక్కెరను నివారించాలని చూస్తున్నట్లయితే, ఈ వార్త మీ కోసమే. 15 రోజులపాటు చక్కెర మానేసిన తర్వాత శరీరంలో సంభవించే మార్పుల గురించి తెలిస్తే మీరే షాకవుతారు.. హార్వర్డ్‌లో శిక్షణ పొందిన డాక్టర్ సౌరభ్ సేథ్ చక్కెర మానేస్తే కనిపించే మార్పులేంటో వివరించారు..

ఈ మేరకు డాక్టర్ సేథ్ వీడియోను షేర్ చేశారు.

హార్వర్డ్‌లో శిక్షణ పొందిన వైద్యుడు సౌరభ్ సేథ్ తరచుగా తన సోషల్ మీడియాలో వీడియోల ద్వారా ఆరోగ్య చిట్కాలను పంచుకుంటారు.. ఈసారి, మీరు 15 రోజులు చక్కెరను వదులుకుంటే శరీరంలో సంభవించే మార్పులను ఆయన వివరించారు. అతని ప్రకారం, ఈ నిర్ణయం ప్రారంభంలో కొంచెం సవాలుగా అనిపించవచ్చు.. కానీ చివరికి, ఇది మీకు చాలా ప్రయోజనాలను అందిస్తుంది.

మీరు 15 రోజులు చక్కెర మానేస్తే ఏమవుతుంది?



చక్కెరను తగ్గించడం వల్ల చర్మపు మంట - కొవ్వు తగ్గుతుందని డాక్టర్ సేథి వివరిస్తున్నారు. ఇది మీ ముఖం మరింత పదునుగా.. ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఇది కాలేయంలో కొవ్వు నిల్వలను కూడా తగ్గిస్తుంది.. ఇది బొడ్డు కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇంకా, కళ్ళ చుట్టూ ఉబ్బరం కూడా క్రమంగా తగ్గుతుంది.

డాక్టర్ సేథ్ ...

మీరు 15 రోజులు చక్కెర తినకపోతే ఈ మార్పులు కనిపిస్తాయి.15 రోజుల పాటు చక్కెర వాడకాన్ని నివారించడం వల్ల కడుపుపై అత్యధిక ప్రభావం చూపుతుందని డాక్టర్ సేథి వివరించారు. చక్కెర వాడకాన్ని మానేయడం వల్ల ఆరోగ్యకరమైన పేగు మైక్రోబయోమ్ ఏర్పడుతుంది. ముఖంపై ఎరుపు లేదా మొటిమలు ఉన్నవారు చక్కెర వాడకాన్ని మానేసిన తర్వాత స్పష్టమైన - ఆరోగ్యకరమైన చర్మాన్ని అనుభవించవచ్చు.. ఎందుకంటే చక్కెర వాడకాన్ని పెంచుతుంది. చక్కెర తీసుకోవడం తగ్గించడం వల్ల మొటిమలు.. మచ్చలు క్రమంగా తగ్గుతాయి. అయితే, మొదటి కొన్ని రోజుల్లో మీరు చిరాకుగా అనిపించవచ్చు.. కానీ మీరు పట్టుదలతో ఉండాలని సూచించారు.

## మీ లివర్‌ను క్లీన్ చేసి విషాన్ని
## బయటకు పంపే 5 కూరగాయలు ఇవే..





పాలకూర: పాలకూర యాంటీఆక్సిడెంట్లు, ముఖ్యమైన ఖనిజాలతో నిండి ఉంటుంది. ముఖ్యంగా ఇందులో గ్లూటాతియోన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది కాలేయం విష పదార్థాలతో సమర్థవంతంగా పోరాడటానికి, వాటిని విచ్ఛిన్నం చేయడానికి సహాయపడుతుంది. దీన్ని మీరు పప్పుల్లో, కూరగాయల్లో కలపవచ్చు. ఇంకా సులభంగా తినాలంటే మీ ఉదయం స్మూతీలో రెండు లేదా మూడు పాలకూర ఆకులను వేసుకుని తాగండి.

నీటి పాలకూర: ఈ కూరగాయ జీర్ణక్రియకు అద్భుతంగా సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన కాలేయ కణాలను నిర్వహించడానికి తోడ్పడుతుంది. ఇది రక్తాన్ని శుద్ధి చేసే గుణాన్ని కూడా కలిగి ఉంటుంది. దీని రుచి సాధారణంగా ఉంటుంది. కాబట్టి దీనిని సాధారణ కూరగాయలా వండుకుని, రోజూ తినడం చాలా సులభం.

బ్రోకలీ: బ్రోకలీలో సల్ఫర్ సమ్మేళనాలు పుష్కలంగా ఉంటాయి. ఈ సమ్మేళనాలు కాలేయం వ్యర్థాలను శరీరం నుండి సులభంగా తొలగించే ముఖ్యమైన ఎంజైమ్‌లను ఉత్పత్తి చేయడానికి సహాయపడతాయి. కాలేయ శుద్ధి ప్రక్రియకు ఇది అత్యంత కీలకం. బ్రోకలీని తేలికగా ఆవిరి పట్టవచ్చు లేదా కాల్చి సలాడ్‌గా మీ ఆహారంలో చేర్చుకోవచ్చు. దీని క్రంచీనెస్ చాలా మందికి నచ్చుతుంది.

కాకరకాయ: కాకరకాయ చేదుగా ఉన్నప్పటికీ, ఇది కాలేయానికి ఒక అద్భుతమైన ఔషధం లాంటిది. ఇది పిత్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. కాలేయం పనిని సులభతరం చేస్తుంది. తద్వారా విషాన్ని వేగంగా తొలగించే ప్రక్రియకు మద్దతు ఇస్తుంది. కాకరకాయ చేదును తగ్గించుకోవాలంటే దానిని కోసిన తర్వాత కొద్దిసేపు ఉప్పులో నానబెట్టి ఆపై బాగా కడగాలి దీనివల్ల చేదు తగ్గుతుంది. మీరు దాని పోషకాలను పూర్తిగా పొందవచ్చు.

కాలే : కాలే అనేది క్యాబేజీ కుటుంబానికి చెందిన పోషక విలువలు అధికంగా ఉండే ఆకుపచ్చని కూరగాయ. ఇందులో విటమిన్లు %ఖ,"ా, జ%లకు శక్తివంతమైన మూలం. ఇది కాలేయ కణాలను బలోపేతం చేస్తుంది. ఫ్యాటీ లివర్ వంటి సమస్యలను నివారిస్తుంది. మనకు కాలే అంత సులభంగా అందుబాటులో లేకపోతే దాని స్థానంలో ఇతర ముదురు ఆకుపచ్చ ఆకుకూరలను మీ ఆహారంలో చేర్చుకోవచ్చు.

## అర్హులు సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 18 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ – 2 కి చెందిన బాలుడు బొమ్మగాని రేయన్ష్ తండ్రి బొమ్మగాని గౌతమ్ కుమార్ (8) అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. విషయాన్ని స్థానిక నాయకులు శ్రీనివాస్ ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బొమ్మగాని రేయాన్ష్ కు (1,10,000/- రూపాయలు) విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించగా మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్ చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కే యం గౌరీష్ మాట్లాడుతూ ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రాష్ట్ర బంద్ విజయవంతం



**అల్వాల్, అక్టోబర్ 18 (నినాదం):** మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు అల్వాల్ లో ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బీసీ జేఏసీ బందు కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన తెలంగాణ బంద్ కు మద్దతుగా కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ ఆధ్వర్యంలో అల్వాల్ ఇందిరా గాంధీ విగ్రహం కూడలి నుండి ఈసేవ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్లమెంట్‌లో బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు లుగా వాడుకుంటున్నాయి కానీ వారి రాజకీయ ఎదుగుదలకు అడ్డుకుంటున్నాయి అని బీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్ లో చట్టం తీసుకురావడానికి అన్ని పార్టీలు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సురేందర్ రెడ్డి, ఉదయ్ కుమార్, భాస్కర్, సి ఎల్ యాదగిరి, రాజసింహారెడ్డి, నల్ల బలవంత రెడ్డి, నాగేశ్వరరావు కృష్ణ గౌడ్, మల్లెల శివ, శ్రీనివాస్ గౌడ్, మీనస్ మేరీ, సర్వేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, మధు, భవత , గాయత్రి, శశికళ, పద్మ, శకుంతల నాయుడు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అల్లినగర్ ప్రభుత్వ భూమిలోని..

## అక్రమ నిర్మాణాలు నేలమట్టం



**జిన్నారం, (నినాదం):** గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని అల్లినగర్ గ్రామంలో ప్రభుత్వ భూమిపై చేపట్టిన అక్రమ నిర్మాణాలపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. సర్వే నంబర్ 27లో ఇటీవల హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. జిన్నారం తహసిల్దార్ "దేవదాస్" ఆదేశాల మేరకు ఆర్ఐ "జయప్రకాష్ నారాయణ" ఆధ్వర్యంలో గడ్డపోతారం మున్సిపల్ అధికారుల సహకారంతో సర్వే నంబర్ 27 లో అక్రమంగా నిర్మించిన బేస్మెంట్లను జెసిబీల సాయంతో పూర్తిగా నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ, "ప్రభుత్వ భూములను ఆక్రమించేందుకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే ఫైన్ పడినట్లే

**అల్వాల్, అక్టోబర్ 18 (నినాదం):** మల్కాజ్గిరి సర్కిల్ ఈస్ట్ ఆనందబాగ్ డివిజన్ తిరుమల నగర్ యందు నిఘా కెమెరా మైక్ అనౌన్స్మెంట్ ఏర్పాటును మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు. కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ప్రారంభోత్సవం చేశారు. తిరుమల్ నగర్ యందు బహిరంగ చెత్త వేయు ప్రాంతాన్ని గుర్తించి ప్రాంతంలో సీసీ కెమెరా మరియు మైకు అనౌన్స్మెంట్ 11 వేల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ తిరుమల్ నగర్ కాలనీ అధ్యక్షులు నర్సింగరావు మరియు సభ్యులు అభ్యర్థన మేరకు బహిరంగ చెత్త ఏయూ ప్రాంతంలో నిఘా కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు కార్పొరేటర్ శ్రీ వై ప్రేమ్ కుమార్ తన సొంత నిధులతో నిఘా కెమెరామైక్ అనౌన్స్మెంట్ ఏర్పాటు చేయించినారు. మాజీ శాసనసభ్యులు శ్రీ మైనంపల్లి హనుమంతరావు పర్యవేక్షించి కాలనీ సభ్యులను కార్పొరేటర్ ను అభినందించినారు బహిరంగంగా చెత్త వేయు



ప్రాంతాలలో ఇటువంటి టెక్నాలజీలు ఉపయోగించి ఎవరైతే చెత్త వేయుచున్నారు అట్టి వారిని గుర్తించుటకు సీసీ కెమెరా చెత్త వేయకుండా హెచ్చరికలు తెలుపు మైకు అనౌన్స్మెంట్ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపినారు. ఇదే మాదిరి డివిజన్లోని అన్ని ప్రాంతాలలో మైకు అనౌన్స్మెంట్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు ప్రయత్నాలు చేయుచున్నామని ప్రజలు ముఖ్యంగా రోడ్ల పైన బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయరాదని స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే చెత్తను అందించాలని ప్రతినెల వారికి 100 రూపాయల చొప్పున ఫీజు చెల్లించాలని తెలిపారు. పై చర్యలు పాటించినచో పర్యావరణ పరిరక్షణ ప్రజల ఆరోగ్యంగా ఉంటారని అదంతా ప్రజల సహకారం తో సాధ్యం అవుతుందని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ , తిరుమల నగర్ కాలనీ అధ్యక్షులు నర్సింగరావు, సభ్యులు, సిహెచ్ శ్రీనివాస్,.సూపర్వైజర్ మనీషా, అంజయ్య, యాదగిరి, సూపర్వైజర్స్ పోతుల వినోద్ ,యాదవ్, నర్సింగరావు,రాందాస్ సంతోష్ ముదిరాజ్, వెంకటేశ్వరరావు, చుంకు శ్రీనివాస్ కన్నా యాదగిరి, ఇస్తారీ, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాల్సిందే..

### కడ్తాల్ మండల కేంద్రంలో బంద్ విజయవంతం

**మహేశ్వరం, అక్టోబర్ 18 (నినాదం) :** రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలనే డిమాండ్‌తో రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో శనివారం కడ్తాల్ మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిప్పల్ల వెంకటేష్ మరియు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ ల ఆధ్వర్యంలో సంపూర్ణ బంద్,ర్యాలీ,రోడ్డుపై బైఠాయింపు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఉదయం నుంచే కడ్తాల్ మండలంలోని అన్ని వర్గాల ప్రజలు,బీసీ సంఘాల నాయకులు,ప్రజాప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,యువత,పెద్ద సంఖ్యలో రోడ్లపై వచ్చి బీసీల హక్కుల సాధన కోసం నినాదాలు చేస్తూ బంద్ ను విజయవంతం చేశారు. వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు,ప్రభుత్వ కార్యాలయాలు, హోటళ్లు, చికెన్ సెంటర్లు, వైన్స్‌షాపులు స్వచ్ఛందంగా మూసివేయడం ద్వారా అన్ని వర్గాల వారు తమ మద్దతును తెలియజేశారు. ముందుగా కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన బీసీ నాయకులు మరియు ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,అన్ని సబ్బండ వర్గాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. పట్టణ ప్రధాన రహదారులపై ర్యాలీ నిర్వహించిన అనంతరం బస్టాండ్ వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి,జాతీయ రహదారిపై బైఠాయించి రస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ బంద్ కార్యక్రమానికి మద్దతుగా జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు,బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారీ,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ బీసీలు రాష్ట్రంలో జనాభాలో అత్యధిక వర్గం అయినప్పటికీ,రాజకీయ,ఆర్థిక,విద్యా రంగాల్లో ఇప్పటికీ వెనుకబడి ఉన్నారనీ,బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వడం కేవలం ఒక హక్కు మాత్రమే కాదనీ,సామాజిక న్యాయానికి ప్రతీక అనీ,ప్రభుత్వం వెంటనే రిజర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. బీసీల అభివృద్ధి లేకుండా తెలంగాణ అభివృద్ధి అసంపూర్ణమని పేర్కొన్నారు. రాష్ట్ర బంద్ బీసీ వర్గాల ఐక్యతకు చిహ్నంగా నిలిచిందనీ బీసీలు రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్నప్పటికీ,రాజకీయ,విద్యా,ఉద్యోగ రంగాల్లో ఇంకా వెనుకబడిపోయారనీ,ఈ నేపథ్యంలో 42% రిజర్వేషన్ అమలు బీసీల ఆత్మగౌరవానికి,భవిష్యత్ తరాల అభివృద్ధికి మార్గం చూపుతుం



దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే న్యాయపరమైన చర్యలు తీసుకుని రిజర్వేషన్లు అమలు చేయాలి అని గట్టిగా డిమాండ్ చేశారు.

**9వ షెడ్యూల్ లో చేర్చి ఆమోదించాలి..**

బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ మరియు కడ్తాల్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిప్పల్ల వెంకటేష్ లు మరియు బీసీ నాయకులు మాట్లాడుతూ గవర్నర్ చేతిలో ఉన్న బీసీ బిల్లును వెంటనే ఆమోదించి,పార్లమెంట్లో ప్రవేశపెట్టి చట్టబద్ధతతో కూడిన తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని బీజేపీ నాయకులను మరియు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. బీసీల హక్కుల కోసం చివరి వరకు పోరాడుతామనీ,రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తూ బీసీల హక్కులు సాధించే వరకు మా పోరాటం ఆగదనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్,మాజీ సర్పంచులు లక్ష్మీ నర్సింహారెడ్డి,లాల్కోట నర్సింహా గౌడ్,మాజీ ఎంపీటీసీలు బొప్పిడి గోపాల్,శ్రీనివాస్ రెడ్డి,గురిగళ్ల లక్ష్మయ్య,మాజీ ఉప సర్పంచులు కడారి రామకృష్ణ,వినోద్,వెంకటేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యా నాయక్,బీజేపీ మండలాధ్యక్షుడు దోనాదుల మహేష్,ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు అబ్బు రమేష్,సీఐటీయూ కన్వీనర్ పెంటయ్య,బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి మూడ రవి,వివేకానంద యూత్ అధ్యక్షుడు మాదవులు మరియు నాయకులు సత్యం యాదవ్,జహంగీర్ అలీ,మాలే మల్లేష్ గౌడ్,హెచ్ఆర్.మహేష్,సుధాకర్ గౌడ్,లాయక్ అలీ,వరికుప్పల రాజు,నాగరాజు,శ్రీశైలం గౌడ్,భూపాల్, గణేష్ గౌడ్,భిక్షపతి, మంగలపల్లి నర్సింహా, సిద్దిగారి దాసు,రాయికంటి సురేష్,శ్రీకాంత్, గూడే రాములు యాదవ్, భానుకిరణ్,మూడ అశోక్ మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చిన బీసీ నాయకులు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### బంద్‌లో పాల్గొన్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



**కాప్రా, అక్టోబర్ 18 (నినాదం) :** 42% బీసీ రిజర్వేషన్ అమలుకు మద్దతుగా చర్లపల్లి డివిజన్‌లో నిర్వహించిన బంద్ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు. బీసీ వర్గాల హక్కుల సాధన కోసం జరుగుతున్న పోరాటానికి కార్పొరేటర్ మద్దతు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్‌ను చట్టబద్ధంగా అమలు చేయాలని, బీసీ వర్గాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వికారాబాద్‌లో బంద్ ప్రశాంతం



**వికారాబాద్, అక్టోబర్ 18(నినాదం):** బీసీ రిజర్వేషన్లు 42 శాంతానికి పెంచుతూ బిల్లు రాజ్యాంగ సవరణకై బీసీ జే ఏసీ శనివారం తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చిన సందర్భంగా వికారాబాద్ జిల్లాలో బంద్ ప్రశాంతంగా జరిగింది. అన్ని రాజకీయపార్టీలు మద్దతు ప్రకటించడంతో సమిష్టిగా బంద్ లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ నేపథ్యంలో కొంత జనజీవాననికి అంతరాయం ఏర్పడింది. జిల్లా కేంద్రంతో పాటు తాండూర్, పరిగి, కొడంగల్, పట్టణాలతో పాటు, మండల కేంద్రాల్లో బంద్ ను పాటించారు. కొందరు వ్యాపారులు బంద్ ను శ్వచ్ఛందంగా పాటించారు. నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ బిల్లు అమలు కొరకు రాజ్యాంగ సవరణ కై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేయాలిని అన్నారు. రాష్ట్ర గవర్నర్, కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లుగా బీసీ సామాజిక వర్గం భావిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు వివిధ రాజకీయ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలు గానే కొనసాగుతున్నారని రాజ్యాధికారం కృషి చేయాలని కొందరు బీసీ నాయకులు పి లుపునిచ్చారు. రిజర్వేషన్ల అమలుతో నైనా బీసీలు అభివృద్ధి చెందే అవకాశం ఉన్నప్పటికీ అధికారంలో ఉన్న పాలకవర్గ పార్టీలు అందుకు కృషి చేయడం లేదని ఆరోపించారు. బి సి రిజర్వేషన్ బిల్లు అమలు కై రాజ్యాంగ సవరణ చేసి సామాజిక బాధ్యతను నిరూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆయా రాజకీయ పార్టీల నాయకులు, బీసీ జే ఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి

**అల్వాల్, అక్టోబర్ 18 (నినాదం):** బీసీ బిల్లు ఆమోదం కోసం జరుగుతున్న ఉద్యమంలో భాగంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ బందు కు పిలుపునిచ్చారు మల్కాజ్గిరి ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు పుట్నాలకృష్ణ టీజేఎస్ జిల్లా జనరల్ సెక్రెటరీ దయాకర్, రవి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు శోభన్ బాబు, సుధీర్, మచ్చ బొల్లారం డివిజన్లోని తెలంగాణ తల్లి కి పూలమా లలు సమర్పించి బైక్ ర్యాలీ మచ్చ బొల్లారం మార్కెట్ మీదుగా ఇందిరాగాంధీ విగ్రహం ఓల్డ్ ఆల్వాల్ మీదుగా జేఏసీ ప్రాంగణం వరకు కొనసాగింది, ఈ కార్యక్రమంలో సతీష్, ముత్యాలు, నర్సింగ్ రావు, యాదగిరి, పాల్గొన్నారు



# బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు

### కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 18 (నినాదం):** టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డివిజన్లలో, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర బీసీ బందు అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతును తెలిపాయని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు న్యాయం చేయాలని కుట్రలు పన్నుతున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18న బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు లభించిందన్నారు. బీసీల పట్ల నిజమైన చిత్త శుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణలో బీసీలు విద్య,ఉద్యోగ, ఉపాధి, రాజకీయాలలో (స్థానిక సంస్థల ఎన్నికల్లో) బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలనే కృతనిశ్చయంతో, దృఢ సంకల్పంతో బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించే దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందన్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లు ఆర్డినెన్స్ ను ప్రవేశపెడితే బీజేపీ, భారస పార్టీలు మద్దతు ఇచ్చినట్లే ఇచ్చి కోర్టులో నాటకమాడి స్థానిక ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్ రాకుండ అడ్డుకుని,బీసీలను మోసం చేసిన బీసీ ద్రోహులు ఈ బీజేపీ,భారసా పార్టీలు అన్నారు. రాష్ట్రంలో బీజేపీకి 8 ఎంపీలు (ఇద్దరు కేంద్ర మంత్రులతో )సహా ఉండి ఏంటి ఉపయోగం అని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి



కేంద్ర బీజేపీ సర్కార్ మెడలు వంచి బీసీ బిల్లును ఆమోదింపజేసి చట్టం ద్వారా 9 వ షెడ్యూల్లో చేర్చడానికి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తే సహకరించాల్సిన బీజేపీ,భారస పార్టీలు మొహం చాటేశాయన్నారు. బీజేపీ,భారస పార్టీలు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తూ బీసీలకు ద్రోహం చేస్తున్నాయి. తెలంగాణాలో పూర్తి స్థాయిలో సమగ్ర కులగణన చేసి బీసీలకు న్యాయం చేసిందే కాంగ్రెస్ పార్టీ. బీసీ ప్రధాని, బీసీ ఉపరాష్ట్రపతి,బీసీ కేంద్ర మంత్రులు ఉన్నారు అని గొప్పలు చెప్పుకునే కేంద్ర బీజేపీ పార్టీ,నిజంగా బీసీలపట్ల చిత్త శుద్ధి ఉంటే బీసీల సంక్షేమం కోసం దేశ వ్యాప్తంగా కులగణన చేసి బీసీలకు న్యాయం చేకూర్చే దిశగా పనిచేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ హక్కుల కోసం బంద్ విజయవంతం

### మల్కాజ్‌గిరిలో భారీ ర్యాలీ

**అల్వాల్, అక్టోబర్ 18 (నినాదం):** బీసీలకు 42% రిజర్వేషన్లు అమలుకావాలన్న డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన బీసీ బంద్ విజయవంతంగా ముగిసింది. బీసీ సమాజ హక్కుల సాధనలో భాగంగా చేపట్టిన ఈ ఉద్యమానికి టిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించగా, అనేక రాజకీయ పార్టీల నాయకులు, బీసీ సంఘాలు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. పాల్గొని మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని నేరేడ్మెట్ చౌరస్తా వద్ద బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడి నుండి మల్కాజ్‌గిరి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించగా, స్థానిక ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేరెడ్డి మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరగాలంటే 42 శాతం రిజర్వేషన్ అమలుకావాల్సిందే. బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చి పార్లమెంటులో పాస్ చేస్తేనే న్యాయం జరుగుతుంది. బీసీలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలంటే ఇది అత్యవసరం. బీసీ హక్కుల సాధన కోసం నా పోరాటం కొనసాగుతుందన్నారు. బంద్‌ను శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించామని, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, సామాన్య ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడం హర్షణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు.ప్రజా ప్రతినిధులు:కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్



గౌడ్,మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మురుగేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులుబద్దం పరుశురాం రెడ్డి,రావుల అంజయ్య,జీ.కే. హనుమంతరావు,కరంచంద్ తోట నరేందర్ రెడ్డి,చిన్న యాదవ్,శివ గౌడ్ సుమన్ గౌడ్, శరణ గిరి, శోభ, కమల, మంజుల యాదవ్ తదితరులు వామపక్ష నాయకులు పార్టీల నాయకులుఒగ్గు చంద్రశేఖర్ టీడీపీ,నవీన్ గౌడ్ కాంగ్రెస్,హరి సీపీఐఎం,యాదగిరి గౌడ్, మురళి, దశరథ్,పార్టీ వర్గాల ప్రకారం, ఈ బంద్ బీసీ హక్కుల పోరాటంలో ఒక కీలక ఘట్టంగా నిలిచిందని, ప్రజలు, మహిళలు, యువత భాగస్వామ్యం ఉద్యమ విజయానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు.

# అన్నివర్గాల ప్రజల మద్దతుతో సంపూర్ణ బంద్

### సహకరించిన జేఎంసి బీసీ సంఘాల నేతలు

**జవహర్‌నగర్, అక్టోబర్ 18 (నినాదం):** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీసీ జేఏసీ ఇచ్చినపిలుపుమేరకు బీసీ కుల సంఘాల, వివిధ రాజకీయ పార్టీల మరియు జవహర్ నగర్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం రోజున తెలంగాణ బంద్ జవహర్‌నగర్‌లో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు వివిధ పార్టీల అధ్యక్షులు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో వెంటనే 42 రిజర్వేషన్లు కల్పించాలని అందుకు ఉద్యమించేందుకు ప్రతి ఒక్క బీసీ బిడ్డ కదిలే మన హక్కులను సాధించుకోవాలని, మరియు ఈ బందు శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ బందును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్ ,జవహర్ నగర్ పశ్చిమ కలికోట కమలాకర్ చారి, జవహర్ నగర్ మాజీ మేయర్ , మేకల కావ్య, మరియు శాంతి కోటేష్ గౌడ్ బిఎస్పీ



జవహర్ నగర్ అధ్యక్షులు బిర్రు యాకస్వామి,బీఆర్ఎస్ నాయకుడు బండకింది ప్రసాద్ గౌడ్ ,విశ్వకర్మ జేఏసీ జవహర్ నగర్ అధ్యక్షులు మారోజు సోమచారి, గౌడ సంఘం అధ్యక్షులు కారంగుల రాజు, మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు భాస్కర్ ,రజక సంఘ అధ్యక్షులు శనిగరపు నరసింహ, కురుమ సంఘం నాయకులు సురేందర్, డిసిసి వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రంగుల శంకర్, క్రాంతి కళాబృందం వెంకటాచారి,పద్మశాలిసంఘనాయకులు,పాముబచ్చాయ్య, ముదిరాజ్ సంఘంఅధ్యక్షులు ముదిరాజ్,నరసింహ, యాదవ సంఘం



అధ్యక్షులు అశోక్ యాదవ్, ఎమ్మార్పీఎస్, కొయ్యడవెంకటేష్ ,జేఏసీగౌరవసలహాదారులు తాటికొండ శ్రీరాములు, చారి బాషపల్లి రమేష్ చారి, సుధాకర్ చారి ,రమేష్ బాబు, రమణాచారి,సదానంద చారి, విర భద్ర సంఘం అధ్యక్షులు సురేందర్ డిసిసి జిల్లాఅధికార ప్రతినిధి, గడ్డంశ్రీను, విశ్వకర్మ జేఏసీ ప్రధాన కార్యదర్శి కేకే చారి,మేడ్చల్ జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నరసింహ, తోటపల్లి శంకర్, శివబాబు, కుమ్మరి సంఘం అధ్యక్షులు నరసింహ విశ్వకర్మ జేఏసీ ఉపాధ్యక్షులు,రామ్ బ్రహ్మాచారి వెంకటేష్ చారిపుల్లాచారి, నవీన్ చారి, రామాచారి బైరవచారి,తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లపై మరో మిలీనియం మార్చ్ తప్పదు

### జేఎంసీ బీసీ జేఏసీ నాయకులు



**జవహర్‌నగర్, అక్టోబర్ 18 (నినాదం):** బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణలో మరో ఉద్యమం తప్పదని, ప్రత్యేక తెలంగాణ కోసం ట్యాంక్ బండ్ లో నిర్వహించిన మిలీనియం మార్చ్ తరహాలో బీసీ రిజర్వేషన్లపై మరో మిలీనియం మార్చ్ నిర్వహిస్తామని బీసీ జేఏసీ నాయకులు అన్నారు. శనివారం బిసి తెలంగాణ బంద్ నేపథ్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ ప్రధాన రహదారిపై, పార్టీలకతీతంగా బీసీ నాయకులు మానవహారాన్ని నిర్వహించారు. చాయ్ హోటల్ నుండి మొదలుకొని కొని కిరాణా దుకాణాల వరకు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేసి ఏ పార్టీ అనే విషయం కాకుండా ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా బందులో పాల్గొని తమ నిరసనను తెలిపారు . ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు, మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, మారగోని నాగరాణి వెంకటేష్, పంతంగి సిద్దులు యాదవ్, గూడెల్లి సురేష్ ముదిరాజ్, చాగంటివెంకటేష్ పోలాస సాయికుమార్, అనిల్ ముదిరాజ్, రాజు పోలాస కిరణ్, పొలాస అశోక్, కటకం శీను, కృష్ణ యాదవ్ సింగన్న బాలరాజు పటేల్, భాస్కర్ చారి కే రామకృష్ణ పృథ్వీరాజ్ మూల సోమయ్య, వెంకటేష్ గౌడ్, మల్లేష్ యాదవ్ బాల నరసింహ రామస్వామి నరహరి గౌడ్ రమేష్ గౌడ్ శ్రావణ్ గౌడ్ మధు గౌడ్ డాక్టర్ యాదగిరి నరేష్ యాదవ్ సోమరాజు రాజశేఖర్ యాదవ్ దిలీప్ మధు క్రాంతి మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బంద్‌కు మద్దతుగా ర్యాలీ

### పాల్గొన్న కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



**కాప్రా, అక్టోబర్ 18 (నినాదం) :** మీర్పేట్ – హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలో బీసీ బంద్ కు మద్దతుగా బీసీ సంఘాల నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపిందని పార్టీ పిలుపు మేరకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ర్యాలీ చేపట్టామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్ర బీసీ సంఘాలు పిలుపు నిచ్చిన సందర్భంగా మా పూర్తి మద్దతు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, ఉల్లెం బాలరాజు, మల్లేష్ గౌడ్, చారి, బాలయ్య గౌడ్, నవీన్ గౌడ్, సాయి కుమార్, పూస రమేష్, శివాజీ, దేవేందర్ కుమార్, కుమార్, వడ్డెర శ్రీనివాస్, శేఖర్ గౌడ్, పెరిక రాజు, కటిక మోహన్, దండెం నరేందర్, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను మోసం చేస్తున్న బిజెపి బంద్‌లో పాల్గొనడం సిగ్గుచేటు

**42 శాతం రిజర్వేషన్ల ను తొమ్మిదో షెడ్యూల్లో ఎందుకు చేర్చడం లేదు?**

**సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్**



**జమ్మికుంట, అక్టోబర్ 18 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర గవర్నర్ కు బిల్లు పంపి 6 నెలలు గడుస్తున్నా బిల్లును ఆమోదించకపోవడం మూలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, బీసీలను మోసం చేసింది ముమ్మాటికి బిజెపి పార్టీ అని సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మోత్కులగూడెం చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా మీదుగా గాంధీ చౌరస్తా నుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి బందులో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా శీలం అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒక వైపు బీసీ బిల్లు ఆమోదించకుండా దొంగే దొంగ దొంగ అని అరిచినట్లు బీసీల పట్ల మొసలి కన్నీరు కారుస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు పై హైకోర్టులో స్టే రావడం, సుప్రీం కోర్టులో కూడా నిరాశ గురి కావడం బలహీన వర్గాలను నిరాశపరచిందని ఆందోళన వ్యక్తం చేశారు 42 శాతం బీసీ బిల్లుని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర బీజేపీ సర్కార్ స్పందించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి ప్రత్యేక ఆర్డినెన్స్ గవర్నర్కు పంపి మూడు నెలలు గడిచినా కూడా ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడంతో బీసీ రిజర్వేషన్ల బిల్లు జీవో నెంబర్ 9 ద్వారా అమలు చేయడానికి ప్రయత్నం చేసి అది నిలబడకుండా పోయిందని దీనికి పూర్తి బాధ్యత కేంద్ర బిజెపి ప్రభుత్వం వహించాలన్నారు. ఇప్పటికైనా తెలంగాణలో 8 మంది ఎంపీలు 8 మంది ఎమ్మెల్యేలు కేంద్ర బీజేపీ ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి బీసీ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్,వడ్లూరి కిషోర్ కుమార్,కన్నం సదానందం, సిరికొండ పోచయ్య, సల్ల కుమార్, గిరవేణ రాజు, ఎం కిరణ్, సిరికొండ మదనయ్య, సల్ల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీసంఘాల బంద్ విజయవంతం



**జమ్మికుంట, అక్టోబర్ 18 (నినాదం):** జమ్మికుంట పట్టణంలో దుకాణాలు విద్య సంస్థలు ఉద్యోగ సంఘాలు బ్యాంకులు పెట్రోలు బ్యాంకులు సినిమా హాళ్లు ఆటోలు స్వచ్ఛందంగా బంద్ ను పాటించటం బంద్ సంపూర్ణ విజయం జరిగిందని బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కె వీరస్వామి గౌడ్ తెలిపారు. శనివారం 42 శాతం రిజర్వేషన్ అమలుపై అన్ని పార్టీలు ప్రజా సంఘాలు కదలి రావటం సంతోషంగా ఉందని బీసీ సంఘాల ఛైర్మన్ ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ విజిఆర్ నారగోని దాసు సురేష్ ఆదేశాల మేరకు అన్నిరాజకీయ పార్టీలు అఖిల పక్షంతో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు వచ్చి బీసీ జనాభా వాటా ప్రకారం స్థానిక సంస్థల్లో పాటు విద్య ఉద్యోగ రాజకీయ చట్టసభల్లో రాజ్యాంగాన్ని సవరించి రిజర్వేషన్ సాధించటానికి కృషి చేయాలని వీరస్వామిగౌడ్ అన్నారు. త్వరలో బీసీ జేఏసి అన్ని జిల్లా మండల గ్రామ కమిటీలు వేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వీర స్వామిగౌడ్ అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు కులసంఘాలు అంబేద్కర్ సంఘాలు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బొమ్మిడి గణపతి రాజ్ గౌడ్ జిల్లా కార్యదర్శి ముంజల కుమార్ గౌడ్ మండల నాయకులు జక్కె కిరణ్ గౌడ్ పాల్గొన్నారు.

## దీపావళి పండుగకు ముస్తాబైన మహాశక్తి ఆలయం

**19న ధన త్రయోదశి, 20న నరక చతుర్దశి, దీపావళి పండుగ**

**31 నుంచి నవంబర్ 6 వరకు కార్తీక మాసంలో శివ వైభవ పురాణం ప్రవచనములు**

**దీపావళి వేడుకల్లో పాల్గొననున్న కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్, అక్టోబర్ 18 (నినాదం):** దీపావళి పర్వదిన మహెూత్సవానికి కరీంనగర్లోని మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం శరవేగంగా ముస్తాబవుతుంది. మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహా సరస్వతీ అమ్మవార్ల కొలువుదీరిన మహిమాన్విత దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో దీపావళి పండుగ కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధి పతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వాముల వారి ఆశీస్సులతో ఈనెల 19 నుండి 21 వరకు జరిగే దీపావళి పర్వదిన మహెూత్సవ వేడుకల ను అత్యంత భక్తిశ్రద్ధలతో పవిత్రతతో, వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సమస్త భక్తులకు శ్రీ మహాశక్తి దేవాలయం కనువిందు చేసేలా దేవాలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పూల అలంకరణలతో, ఆకర్షణీయమైన విద్యుత్ దీపాలతో ముస్తాబు చేయిస్తున్నారు. అలాగే ఆలయ ప్రాంగణం ఆకట్టుకునే విద్యుద్దీపాల అలంకరణల వెలుగులతో వీరజిమ్మేళ ఏర్పాట్లు చేస్తున్నారు. దీపావళి పర్వదిన మహెూత్సవ వేడుకల్లో భాగంగా 19వ తేదీ ఆది వారం రోజున ధన త్రయోదశి సంద ర్భంగా సాయంత్రం 6 గంటలకు అమ్మవార్లకు నానాలతో పూజ, పుష్పాభిషేకం, రాత్రి 7.30 గంటల నుండి అమ్మవార్లకు మహాభిషేకం, మంగళ ద్రవ్యాభిషేకం , 20 తేదీ సోమ వారం రోజున నరక చతుర్దశి, దీపావళి పండుగ సందర్భంగా ఉదయం 8 గంటలకు అమ్మవార్లకు మహాహారతి, ఉదయం 9 గంటలకు లక్ష్మి కుబేర హెూమం పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహ కులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

**భక్తులకు కొంగుబంగారం...**

కోరి న కోరికలు తీర్చే శ్రీ మహాశక్తి అమ్మవార్లు.శ్రీ మహాశక్తి అమ్మవార్లు నిజంగా చల్లని తల్లులు. ముల్లోకాలకు మూలమైన శ్రీ మహాదుర్గ, మహాలక్ష్మి, మహాసరస్వతి అమ్మ వార్లు కొలువుదీరిన దివ్య క్షేత్రం. ఆ తల్లులను ప్రార్థిస్తే జ్ఞానం, ఐశ్వర్యం, సంతానం, కీర్తి ప్రతిష్టలు, ఇలా ఒకటేమిటి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లులనే భక్తుల విశ్వాసం. మహాశక్తి దేవాలయంలో ఇటీవల జరిగిన శ్రీదేవి నవ రాత్రి ఉత్సవాలు కనివిని ఎరగని రీతిలో అంగరంగ వైభవంగా , లక్షలాది భక్తుల రాక సందడితో కన్నుల పండుగగా కొనసాగాయి. అలాగే దీపావళి పర్వదిన వేడుకల్లో శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాలక్ష్మి దర్శనం శుభం, లక్ష్మీప్రదం అయినందున సమస్త హిందూ బంధువులందరూ దీపావళి పర్వదిన మహెూత్సవ పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవార్ల అనుగ్రహానికి పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు. పవిత్ర కార్తీక మాస పంచపర్వాలలో అక్టోబర్ 31 నుండి నవంబర్ 6 వరకు ప్రతి రోజు సాయంత్రం 6 .30 నుండి పౌరాణిక ప్రవర, ప్రవచన చక్రవర్తి, వేదమూర్తులు శ్రీ మల్లాది చంద్రకర శాస్త్రి గారి ప్రియశిష్యులు బ్రహ్మశ్రీ డా. గర్రెపల్లి మహేశ్వర శర్మ చే మహాశక్తి దేవాలయంలో శ్రీ శివ వైభవం పురాణం పై ప్రవచనములు జరగనున్నాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొని ఆ పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగరని కోరారు.

## బీసీల రిజర్వేషన్ బిల్లు కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలి



**జమ్మికుంట, అక్టోబర్ 18 (నినాదం):** ఇల్లందకుంట మండల కేంద్రంలో బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శాంతియుత బందు చేపట్టడం జరిగింది. ఈ బందులో బీసీ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ, సీపీఐ పార్టీ, ఎమ్మార్పీఎస్ ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్, ఇంగ్లే రామారావు, అన్నం ప్రవీణ్, గుండ్ల గణపతి, తిరుమల మాట్లాడుతూ 42% శాతం బీసీల రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనాభాలో సగ భాగానికి పైగా ఉన్న బీసీల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తే సహించేది లేదన్నారు. 56% శాతం ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే కొన్ని వర్గాలు ఎందుకు అడ్డుకుంటున్నాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి, కుల గణన ప్రక్రియ పూర్తి చేసి, శాసన సభలో బిల్లు ఆమోదం పొంది గవర్నర్ పంపిందని, గవర్నర్ కేంద్రానికి పంపడం జరిగిందని పంపి 3 నెలలు గడుస్తున్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించకపోతే బీసీలు అత్యంత వెనుకబాటుకు గురవుతున్నారని, కనీస ప్రాతినిధ్యం లేక బీసీలు ఎంతో నష్టపోతున్నారని అన్నారు. మీమేంతో మాకంతా, రిజర్వే షన్లు బీసీల న్యాయమైన హక్కు, 56% ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల ఎవరి హక్కులు కాలరాయట్లేదని, ఈ రిజర్వేషన్లు ఎవరికి వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. కొంత మంది రెడ్డి మిత్రులు కావాలని రిజర్వేషన్లు అడ్డుకుంటూ రాక్షస ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం గల్లీలో ఓ మాట ఢిల్లీలో ఓ మాట మాట్లాడుతూ బీసీల రిజర్వేన్ల అంశాన్ని నిర్లక్ష్యం చేస్తోందన్నారు. పార్లమెంటులో వెంటనే చట్టం చేసి, 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఉద్యమ కార్యాచరణతో కేంద్ర ప్రభుత్వంపై రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు బీసీ నాయకులు మోత్కూరి శ్రీనివాస్, పెద్ది కుమార్, అన్నం ప్రవీణ్, మాదారపు రత్నాకర్, రావుల రాజబాబు పాల్గొన్నారు.

## బిసి బంద్ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, అక్టోబర్ 18(నినాదం):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు సాధనకు బీసీ సంఘాలు చేపట్టిన రాష్ట్ర బంద్ లో భాగంగా శనివారం ఉదయం కరీంనగర్లో పలుచోట్ల జరిగిన నిరసన కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులతో కలిసి రాజీవ్ చౌక్ టవర్ సర్కిల్, ప్రకాశం గంజుతో పాటు, పలు ప్రాంతాల్లో జరిగిన నిరసన కార్యక్రమాల్లో రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని రాజేందర్ రావు ఆరోపించారు.

### బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో స్వచ్ఛభారత్



**కరీంనగర్, అక్టోబర్ 18(నినాదం):** శనివారం రోజున ఉదయం స్టేడియంలో వాకింగ్ ట్రాక్ పైన ఉన్న పిచ్చి చెట్లను ముళ్ళ చెట్లను, చెత్తా చెదారాన్ని వాకర్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 304 ఎలక్ట్ గవర్నర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టేడియం వాకర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గుడిపాటి రమణారెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ మున్సిపల్ సిబ్బంది, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ సిబ్బంది స్టేడియంలోని అన్ని వాకర్ సంఘాల సభ్యుల సహకారంతో శ్రమదానం చేయడం జరిగింది. స్టేడియంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వాకర్స్ వాకింగ్ యోగా జిమ్ కు వస్తుంటారు అలాగే సీనియర్ సిటిజన్స్ మహిళలు విద్యార్థులు వస్తుంటారు ముళ్ళ చెట్లు, పిచ్చి చెట్ల ద్వారా చాలా ఇబ్బంది పడుతున్నారు దీనిని గమనించి స్టేడియంలో స్వచ్ఛభారత్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాకర్ సభ్యులకు, మున్సిపల్ సిబ్బందికి, డిఎస్డిఓ సిబ్బందికి ధన్యవాదములు తెలిపిన అధ్యక్షులు ఈ కార్యక్రమం లో వాకర్ సభ్యులు రాగి రాజకుమార్, శ్రీధర్ రెడ్డి, తోడుపునూరి శ్రీనివాస్, ఆడెపు కమలాకర్, పెద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### పంజాల స్వామిగౌడ్ ఆధ్వర్యంలో బీసీ బంద్



కరీంనగర్, అక్టోబర్ 18(నినాదం): కొత్త పెల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పంజాల స్వామిగౌడ్ ఆధ్వర్యంలో బీసీ బంద్, ఆసిఫ్ నగర్, బావుపేట్, బద్దిపెల్లి లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వామి గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బిసి రిజర్వేషన్ 42శాతం ఇవ్వడానికి కట్టుబడి వున్నాడని, బిజెపి కావాలని జాప్యం చేస్తుంది అన్నారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు. అసెంబ్లీ అధ్యక్షులు పంజాల కృప సాగర్, రాజా గౌడ్, గుండ మల్లేశం, ఆరె మల్లేశం, దావా ప్రభాకర్, ఆడవుని శ్రీనివాస్, నిమ్మల అంజయ్య, దుర్గం అంజయ్య, ఓరుగంటి చంద్రయ్య, జెట్టి సత్యనారాయణ, పెంట శేఖర్, సుంకె రాజు, బోనాల అశోక్, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### బిసి జేఏసీ బందులో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



మల్యాల ,అక్టోబర్ 18 ( నినాదం): 42% రాజకీయ ఉద్యోగ విద్య అన్ని రంగాల్లో రిజర్వేషన్ పెంపుకై బిసి జేఏసీ పిలుపుమేరకు శనివారం మల్యాల మండలం టిఆర్ ఎస్ నాయకులు బందులో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, తాటిపాముల రాజేందర్, పోతరాజు శ్రీనివాస్, దొంతరవేణి శేఖర్, కాళికంటి స్వామి గౌడ్ ,మిట్టపల్లి దశరథం, బాలే సంజీవ్, మల్యాల గణేష్, అరుణ్, చందు ,రూపేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లను సాధించేవరకు పోరాటం ఆగదు

**బిఆర్ఎస్ యువజన నాయకుడు కొండ అర్జున్ గౌడ్**



**జమ్మికుంట, అక్టోబర్ 18 (నినాదం):** బీసీ రిజర్వేషన్ల విషయంలో దోబూచులాట లాడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచైన బీసీ రిజర్వేషన్లను సాధించి తీరుతామని తెలంగాణ ఉద్యమకారుడు, టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు కొండ అర్జున్ గౌడ్ అన్నారు. శనివారం బంద్ ఫర్ జస్టిస్ పేరిట బీసీ జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా జమ్మికుంట మండలం వావిలాల లో వివిధ పార్టీల నాయకులు. కుల సంఘాల నాయకులతో కలిసి బంద్‌కి సంపూర్ణ మద్దతు తెలిపి, వర్తక వ్యాపారాలు, విద్యాలయాలు బంద్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా బందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించేందుకు సకలజనులు బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్ లో పాల్గొనడం అభినందనీయమన్నారు. మనమెంతో మనకంత అనే లక్ష్యంతో బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు సమన్వయంతో ఉద్యమాన్ని ఉధృతం చేసి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో అగ్రవర్ణాల పార్టీలు రాజకీయ కుట్రలు చేస్తున్నాయని, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం మాట ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ అమలులో భాగంగా బీసీలకు రిజర్వేషన్లను కల్పించడంలో విఫలమైందన్నారు. సమగ్ర కులగణనను మొదలుకొని, బీసీ రిజర్వేషన్ల బిల్లును రాష్ట్రపతికి పంపించడం, ఆ బిల్లు పెండింగ్ లో ఉండగానే మరో ఆర్డినెన్స్ తేవడం, ఆ ఆర్డినెన్స్ గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉండగానే, జీవో 9 ని తీసుకురావడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఘోరా తప్పిదమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అంటూనే కాంగ్రెస్ ప్రభుత్వం 5 శాతం ఉన్న రెడ్డిలకు ఎక్కువగా ప్రాధాన్యతనిస్తుందని, బీసీలపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో బీసీని ముఖ్యమంత్రిని చేయాలన్నారు. అలా చేసినప్పుడే బీసీలకు సముచిత న్యాయం దక్కుతుందన్నారు. అదేవిధంగా బీసీ ప్రధానిగా చెప్పుకుంటున్నా నరేంద్ర మోడీ బీసీల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నాడని, బ్రాహ్మణ ఆర్ఎస్ఎస్ చెప్పు చేతుల్లో పనిచేస్తున్న బిజెపి బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని మండిపడ్డారు. బంద్ ఫర్ జస్టిస్ బీసీ జేఏసీ బంద్ పిలుపులో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకత్వం ప్రధాని నరేంద్ర మోడీని ఒప్పించి బీసీ రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్లో చేర్పించి రాజ్యాంగ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా దేశంలో కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బీసీలు రాణించాలంటే చట్టసభలలో రిజర్వేషన్లను ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్లను రాజకీయ కోణంలో ఆలోచించకుండా అన్ని పార్టీలు ఏకమై బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కృషి చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షం తో ఢిల్లీకి వెళ్లి నరేంద్ర మోడీని ఒప్పించాలని డిమాండ్ చేశారు. బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ మర్రి మల్లేష్, కనవెన సదానందం, మామిడి మల్లయ్య, బొడ్డుపెల్లి రాజమౌళి,దగ్గుల ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు. బొడ్డుపెల్లి సతీష్, బీజేపీ నాయకులు తుటి గణేష్ చేపురి గట్టయ్యా పాల్గొన్నారు.

### ఎస్‌జిఎఫ్ఐ సెలక్షన్‌లో ఉత్తమ ప్రతిభ చాటిన తేజస్ టీమ్



**కరీంనగర్, అక్టోబర్ 18(నినాదం):** 69వ ఎస్జిఎఫ్ఐ అండర్-17 క్రికెట్ టోర్నమెంట్ జోనల్ స్థాయిలో తేజస్ జూనియర్ కళాశాల విద్యార్థి బి. అభి ఎంపిక అవ్వడం జరిగిందని ఛైర్మన్ సతీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ,. విద్యార్థులు చదువు తో పాటు, ఆటల్లో కూడా చురుకుగా పాల్గొనాలని అలాగే జోనల్ స్థాయి కి ఎంపికైన అభి ని క్రికెట్ కోచ్ నరేన్ ను తేజస్ జూనియర్ కళాశాల ఛైర్మన్ సిహెచ్ సతీష్ రావు అభినందించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉరివేసుకొని ఐటిఐ విద్యార్థి ఆత్మహత్య



**జమ్మికుంట, అక్టోబర్ 18 (నినాదం):** హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో ఐటిఐ చదువుతున్న ఓ యువకుడు ఇంట్లో ఫ్యాన్ కి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. పట్టణంలోని కొత్తపల్లి ఇంద్రనగర్ కాలనీకి చెందిన ఐటిఐ విద్యార్థి మోరే రిషి(20) తన కిరాయి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాలు ఇలా ఉన్నాయి. హుజురాబాద్ మండలం కొత్తపల్లి ఇంద్రనగర్ కాలనికి చెందిన మోరే నాగరాజు కుమారుడు మోరే రిషి జమ్మికుంటలోని గాయత్రి ఐటిఐ కళాశాలలో ఐటీఐ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ఈ యువకుడు, ఇటీవల కాలంలో ఏదో కారణం చేత తీవ్ర మనస్తాపానికి గురైనట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలో శనివారం సాయంత్రం రిషి తాను నివాసముంటున్న కిరాయి ఇంట్లో ఫ్యాన్‌కు తాడుతో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ దారుణాన్ని గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే అతడిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు అతడిని పరీక్షించిన అనంతరం రిషి అప్పటికే మృతి చెందినట్లుగా నిర్ధారించారు. ఆత్మహత్యకు గల కారణాలేంటి!? చిన్న వయసులోనే రిషి అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడటానికి గల కారణాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. రిషి తండ్రి నాగరాజు పక్షవాతంతో బాధపడుతుండగా ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో నూతనంగా ఇల్లు నిర్మించుకోవడం జరుగుతుంది. మానసిక ఒత్తిడ లేదా ప్రేమ వ్యవహారాలు అయి ఉంటాయా, ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. మృతుడి తండ్రి మోరే నాగరాజు అనారోగ్య రీత్యా పక్షవాతంతో (పెరాల్సిస్) బాధపడుతూ ఇంట్లోనే ఉంటున్నారు. చేతికొచ్చిన కొడుకు అకాల మరణంతో ఆ కుటుంబానికి తీరని లోటును మిగిల్చింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. రిషి కుటుంబ సభ్యుల రోదనలు ఇంద్రనగర్ కాలనీలో హృదయవిదారకంగా మారాయి. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## రాష్ట్రంలో సై ...ఢిల్లీలో నై

**ప్రధానితో ఎందుకు మాట్లాడలేక పోతున్నారు**

**బిసి బంద్‌లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ, అక్టోబర్ 18(నినాదం) :** 42 శాతం రిజర్వేషన్ కోసం రూపొందించిన చట్టాలను రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎమ్మెల్యేలు ఇక్కడ స్వాగతించి కేంద్రంలో ఎందుకు ఒప్పించలేకపోతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. బీసీ సంఘాల జె ఏసీ ఇచ్చిన పిలుపు మేరకు వారికి మద్దతుగా వేములవాడ ఆర్టీసీ డిపో వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిసి బిడ్డలా మనోభావాలు తెలిపేందుకు చేపట్టిన బంద్ కు కాంగ్రెస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు తెలిపామన్నారు. 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరిస్తూ తీసుకొచ్చిన ఆర్డినెన్స్ ను గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే ఈరోజు బిసి బిడ్డలా నోటికాడి బుక్క ఎత్త కొట్టకుండా ఉండే అవకాశం ఉండేదన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, బిజెపి స్టేట్ చీఫ్ రామచంద్రరావు నాయకత్వం వహించి చట్టాలకు అనుమతి తీసుకొచ్చి, షెడ్యూల్ 9 లో చేర్పించే బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కనికరపు రాకేష్, నాయకులు చిలుక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఆర్డీవో మహేశ్వర్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్, అక్టోబర్ 18(నినాదం):** కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కుందారపు మహేశ్వర్ జన్మదిన వేడుకలు శనివారం రోజున కరీంనగర్ ఆర్డీవో కార్యాలయంలో ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమాన్ని జేఏసీ ఛైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ మడిపల్లి కాళీచరణ్ నేతృత్వంలో నిర్వహించగా, వివిధ శాఖల ఉద్యోగులు, నాయకులు పాల్గొని ఆర్డీవో మహేశ్వర్ కు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా జేఏసీ ఛైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహేశ్వర్ పరిపాలనలో నిబద్ధత, నిజా యితీకి ప్రతీక. ఆయన నాయకత్వం ఉద్యోగులకు ప్రేరణగా నిలుస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారంలో అనునిత్యం శ్రమిస్తూ, ఉద్యోగ సంఘాలకు వెన్నుముకగా నిలు స్తున్న ఆ అధికారి నూరేళ్లు ఆయురా రోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నాం అన్నారు. జేఏసీ కన్వీనర్ మడిపల్లి కాళీచరణ్ మాట్లాడుతూ,ఆర్డీవో సహకారం, మార్గదర్శనం వల్ల కార్యాలయ వాతావరణం సానుకూలంగా మారింది. ఉద్యోగుల ఉత్సాహం మరింత పెరిగింది అని పేర్కొన్నారు. తదుపరి ఆర్డీవో కే. మహేశ్వర్ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, ఉద్యోగులు ప్రజాసేవలో అంకితభావంతో కొనసా గాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్ర మంలో టీఎన్జీవో, టీజీవో నాయ కులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సరస్వతి, సబిత, నరేందర్, సుధాకర్, టీఎన్జీవో జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి, ప్రభాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, టీజీవో జిల్లా కార్యదర్శి అరవింద్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో బీసీ బంద్ ప్రశాంతం



**వెల్గటూర్,అక్టోబర్18(నినాదం న్యూస్):** వెల్గటూర్ ఉమ్మడి మండల వ్యాప్తంగా బీసీ బంద్ ప్రశాంతంగా సాగింది.తెలంగాణ రాష్ట్రంలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లను కల్పించాలని కోరుతూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ కు అన్ని పార్టీల మద్దతుతో విజయవంతంగా చేపట్టారు.మండల కేంద్రంలో శనివారం ఉదయం నుండే అన్ని పార్టీల నాయకులు,కుల సంఘాలు,యువత ఆధ్వర్యంలో వ్యాపార సముదాయాలన్నీ .స్వచ్ఛందంగా బంద్ పాటించి బీసీ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలిపారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లను కల్పించాలని బీసీ సంఘాల నాయకులు ముక్త కంఠంతో నినాదాలు చేశారు.కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు,కుల సంఘాలు,యువకులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న సుడా చైర్మన్

**-దరఖాస్తు చేసుకున్న వారికి కూడా ఇండ్లు మంజూరు చేస్తాం**

**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, అక్టోబర్ 18(నినాదం):** దుర్శేడ్ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారుల భూమి పూజలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నదని పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో మోసం మాటల గారడి తప్ప వేరే ఏమీ లేదని విమర్శించారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని మిగిలిపోయిన అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి,మండల్ ప్రెసిడెంట్ కంరెడ్డి రాంరెడ్డి,గాజుల అంజయ్య, మీసాల సాయిలు, బుర్ర హరీష్ గౌడ్, పాలకుర్తి లక్ష్మణ్గౌడ్,కాశిపాక మురళి కృష్ణ,గాజుల శివ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పురాతన ఆలయాల పరిరక్షణకు కృషి



**మల్యాల, అక్టోబర్ 18 (నినాదం):** సనాతన ధర్మాన్ని కాపాడడమే లక్ష్యంగా ఆలయాల పరిరక్షణ కోసం దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్టు విశ్వ మానవ ధర్మ ప్రచారం ముందుకు సాగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా జురా సంఘం మండలం బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ మహా మండేశ్వరి 108 మహంతి సిద్దేశ్వర నందగిరి మహారాజు తెలిపారు. శనివారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టును సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు, ఆగమ పాఠశాల విద్యార్థులచే వేదమంత్రాలు నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఏర్పాటు చేసిన సమావేశంలో పీఠాధిపతులు మాట్లాడుతూ సనాతన ధర్మం అంటేనే శాశ్వతమైన విధి ఇది కాలతీతమైన సత్యాన్ని ప్రతిబింబి స్తుంది విశ్వం ఉనికికి మూలమని పేర్కొ న్నారు.

# బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలి

**బంద్‌ను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు**

**బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**





**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 18 (నినాదం):** బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత దక్కడానికి మొదటి నుండి బీసీ సమాజమంతా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం తమకేమీ సంబంధం లేనట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ విమర్శించారు. శనివారం వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో బీసీ పొలిటికల్ జెఏసి ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ బంద్ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సుభాష్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో రాచాల మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజలు శాంతియుతంగా స్వచ్ఛందంగా బంద్ పాటించారని, బంద్ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ బీసీల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఒక్క బస్సు కూడా డిపోల నుంచి బయటకు రాలేదని, ఈ బంద్ న్యాయమైనది కాబట్టి ప్రతి ఒక్కరూ సహకరించారన్నారు. ఏళ్ల తరబడి చూస్తున్న ఆకాంక్ష నెరవేర్చుకునే సమయం ఆసన్నమైందని, మొట్టమొదటి సారిగా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసి రిజర్వేషన్ల పెంపు బిల్లులను గవర్నర్ దగ్గరికి పంపితే కేంద్రం అడ్డుకుంటుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేర్చి ఉంటే న్యాయపరమైన అవరోధాలు ఉండేవి కావని, బీసీ రిజర్వేషన్ల చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదన్నారు. ఈ బంద్ వల్ల కేంద్రానికి కనువిప్పు కలుగుతుందని, పార్టీలకు అతీతంగా ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. రిజర్వేషన్ సాధించే వరకు ప్రతి బీసీ బిడ్డ పోరాటం సాగించాలని కోరారు. ఇకనైనా రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు వివి గౌడ్, దేవర శివ, రాఘవేందర్ గౌడ్, బత్తుల జితేందర్, వడ్డె రాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, నాగరాజు, నరేందర్ సాగర్, ధర్మేంద్ర సాగర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



**కోదాడ, అక్టోబర్ 18(నినాదం):** మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ బందుకు మద్దతుగా బిఆర్ఎస్ శ్రేణులు తో కలిసి శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నల్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్,బీజేపీలు బీసీ లకు అన్యాయం చేస్తున్నాయన్నారు.రిజర్వేషన్ కు అడ్డుపడితే సహించేది లేదని,బీసీలు ఐక్యంగా పోరాటం చేయాలని పేర్కొన్నారు.42 శాతం రిజర్వేషన్ తోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ శ్రీను,మండల ఉపాధ్యక్షులు అఫ్జల్,వందిరి వీరయ్య,బెల్లంకొండ ఏడుకొండలు,లక్ష్మీ వెంకటయ్య, సైదులు, పూర్ణచంద్రరావు,శ్రీను,యాకోబు పాల్గొన్నారు.

## మునుగోడులో ప్రశాంతంగా బీసీ బంద్



**మునుగోడు, అక్టోబర్ 18 (నినాదం):** మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో , బీసీ బంద్ ను అఖిల పక్ష పార్టీలతో కలిసి వంటావార్పు కార్యక్రమంలో పాల్గొని బీసీ బందుని విజయవంతం చేయడం జరిగింది. బీసీ లకు స్థానిక ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమాలు చేస్తామని అన్ని పార్టీల నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు బూడిద లింగయ్య యాదవ్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్ యాదవ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అనగంటి కృష్ణ, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుంటోజు వెంకటాచారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, బీజేపీ మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం కురుమ, సీపీఐ పార్టీ మండల అధ్యక్షుడు చాపల శ్రీను, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, సీపీఐ పార్టీ బీసీ హక్కుల సమితి జిల్లా నాయకులు ఈదులకంటి కైలాష్, మునుగోడు మాజీ సర్పంచ్ మిరియాల వెంకన్న, వట్టికోటి శేఖర్, మారగోని అంజయ్య, బోలుగురి నర్సింహ, ఎరుకొండ శ్రీను, మాలిగా యాదయ్య, ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బుడిగపాక లింగస్వామి, నేరటి మల్లేష్, దర్శనం వేణు, పాలకూర నర్సింహ, తాటికొండ సైదులు, జిట్టగొని యాదయ్య, జక్కల శ్రీను, జలా వెంకన్న,పగిల్లా బిక్షం, ఈర్ల లింగస్వామి, సాగర్ల లింగస్వామి, మాదగోని నరేందర్, పందుల పాండు, దోటి కరుణాకర్, కంభంపాటి శంకర్, మంటిపెల్లి లక్ష్మణ్,జక్కల శ్రీశైలం, సాయి, నవీన్, వెంకన్న పాల్గొన్నారు.

## మక్కా యాత్ర విజయవంతం కావాలి

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ అక్టోబర్ 18 (నినాదం) :** పవిత్ర మక్కా యాత్ర విజయవంతం కావాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. శుక్రవారం రాత్రి మిర్యాలగూడ బంగారిగడ్డలోని మదర్స లో ఉమ్రా యాత్రకు వెళ్లే ముఫ్తీ ఇమ్రాన్, మౌజం ఇషాక్, హఫీజ్ షాకిర్, అశ్వక్, ఇస్మాయిల్ లకు శాలువా పూలదండలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ముస్లిం లకు సంప్రదాయాలలో మక్కా యాత్ర చాలా పవిత్రమైందని ప్రతి ఒక్కరు యాత్ర చేయాలని ప్రయత్నిస్తారని తెలిపారు. అందరికి అవకాశం దొరకదని అవకాశం వచ్చినవారు యాత్రను విజయవంతంగా చేసుకొని మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల సంతోషాలతో ఉండే విధంగా ప్రార్ధనలు చేయాలని కోరారు. అందరూ సోదర భావంతో మెలిగే విధంగా ప్రత్యేక ప్రార్ధనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖారీ నిజాముద్దీన్, మౌలానా యాసిర్, మౌలానా వలియుల్లా, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ సలీం, అహ్మద్ చావుస్, ముఫ్తీ నాసిర్ మన్నాన్, మౌలానా ఖదీర్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, తాజా మాజీ కౌన్సిలర్ షేక్ జావేద్, దేశిడి శేఖర్ రెడ్డి, నియోజకవర్గయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజహరుద్దీన్, హాఫీజ్ఇలియాజ్, నాయకులు మొయిజ్, షరీఫ్, షేక్ అహ్మద్, రఫీ, ముఫ్తీ ఇషాక్ సలీం, సోనా బేకరీ ఇమ్రాన్, పాషా, సమద్, అహద్, ఇంతియాజ్, మోసిన్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తితో కలెక్టర్, ఎస్పీ భేటీ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్పర్సన్ సి. హెచ్. రమేష్ బాబుతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్.పి. కిరణ్ ఖరే శనివారం భేటీ అయ్యారు. అండర్ ట్రయల్ ప్రిసెనర్లు ఇతర అంశాలపై సమీక్షించారు. న్యాయ, పరిపాలన రక్షణ పరమైన అంశాలపై కలెక్టర్, ఎస్. పి. లకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల , అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్ , సి.ఐ. నరేష్ కుమార్, స్పెషల్ పి. పి. ఎస్.విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మనకిచ్చిన మాట నిలబెట్టుకోలే..

**మంత్రుల ఇండ్లు ముట్టడించడానికి సిద్ధమవుదాం**



**డోర్నకల్/మరిపెడ అక్టోబర్ 18(నినాదం):** మా గీత కార్మికులకు మీరిచ్చిన హామీలన్నా అమలు చేయాలని ముఖ్యమంత్రికి,మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు.చెవిటి వారి ముందు శంఖం ఊదినట్లే ఉంది..శ్రీ కనకదుర్గ ఫంక్షన్ హాల్లోజరిగిన కల్లుగీత కార్మిక సంఘం మరిపెడ మండల మహాసభలో జిల్లాఅధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న,గౌనివెంకన్న మండిపడ్డారు.అనేక సార్లు వినతి పత్రాలు ఇచ్చాము,ఎక్స్‌గ్రేషియా బాధితులే స్వయంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరాహార దీక్షలు చేశారు.అయినా ప్రభుత్వానికి సోయి కూడా లేదు. ఇక ఓపిక నశించింది మంత్రుల ఇండ్లు ముట్టడించడానికి సిద్ధమవుదాం. బ్రతుకుతెరువు కోసం ప్రమాదకరమైనప్పటికీ గీత కార్మికులు తాడి చెట్లు ఎక్కుతున్నారు.ఇంటికి పెద్దదిక్కు చనిపోతే కుటుంబం ఆగమైపోతుంది.శాశ్వత వికలాంగులైతే కుటుంబం మొత్తం నరకయాతన అనుభవిస్తున్నారు.వీరికి ఇస్తామన్న ఎక్స్‌గ్రేషియా ఏండ్ల తరబడి పెండింగ్ లో పెడుతున్నారు.ఇట్ల చేస్తే ఈ ప్రభుత్వానికి వీళ్ళ ఉసురు తగులుతుంది.ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు ఏడాది గడిచినా ఇరవై వేలు మించ లేదు.ఈ విధంగా ఇస్తే 10 ఏళ్లు గడిచినా అందరికీ అందవు వృత్తి చేసే వారందరికీ తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు,ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు,మద్యం షాప్ టెండర్లలో 25 % పెంచాలి.సాఫ్ట్ డ్రింకులను ఉత్పత్తి చేసే బడా కార్పొరేట్ కంపెనీలు కోట్లాది రూపాయలు ప్రజల నుండి దండుకుంటున్నాయి. దేశీయ వస్తువులనే వాడండని ప్రధాని మోడీ గారు చెబుతున్నారు.పక్కా ఆర్గానిక్, ప్రకృతి పానీయం నీరా మరియు కల్లును ఎందుకు ప్రోత్సహించడం లేదు ?. ఇన్ని ఏండ్లలో కేంద్ర బీజేపీ సర్కార్ ఒక్క పథకమైనా గీత కార్మికుల సంక్షేమానికి ప్రవేశపెట్టిందా ? తామే పెంచిన జీఎస్టీని తగ్గించి ప్రజలు పండుగ చేసుకోండని ప్రధాని అంటున్నారు. నిరుపేదలైన వారందరికీ ఇంటికి 20 లక్షలు ఇవ్వండి అప్పుడు సంబరంగా పండుగ చేసుకుంటాము. స్వయం సహాయక సంఘాల సభ్యులని కోటీశ్వరులను చేస్తామంటున్నారు కల్లుగీత సొసైటీ సభ్యులు స్వయం పోషకంగా జీవిస్తున్నారు కదా వీరి గురించి ఎందుకు ఆలోచించరు. వృత్తిని ఆధునికరించి, నీరా తాటి ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి యువతీ యువకులకు ఉపాధి కలిగించే ఆలోచన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలి.తదనంతరం మండల నూతన కమిటీని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రకటించారు..మండల అధ్యక్షులుగా వీరగాని శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా గాదె గాని నాగన్న,ప్రధాన కార్యదర్శిగా మొగుళ్ళ యాకన్న,సహాయ కార్యదర్శిగా బోడ పట్ల రాజశేఖర్,సోషల్ మీడియా మండల కన్వీనర్ కమిటీ సభ్యులుగా తండ సతీష్,కొంపల్లి శ్రీను,రాంపల్లి బుచ్చిరాములు రాస,మండల రామదాసు ఎన్నిక చేశారు.

# 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి



**మహాముత్తారం, అక్టోబర్ 18(నినాదం):** బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో 42శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర బంద్‌కు ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు తెలుపుతూ మహాముత్తారం మండలం యామన్‌పల్లిలో మండలకమిటి ఆధ్వర్యంలో మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ బంద్‌కు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ సంపూర్ణ మద్దతు తెలిపారని, ఆయన ఆదేశాల మేరకు బంద్‌లో పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పంగ రాజయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శి పంగ చందు మాదిగ, మండలాధ్యక్షులు పుల్యాల రాజయ్య మాదిగ, ఎంఎస్ఎఫ్ యువసేన అధ్యక్షులు పంగా రమేష్ మాదిగ,పంగ బాబు మాదిగ, పంగ శివకుమార్, నీలాల ఎర్రయ్య మాదిగ ,పుల్యాల చంద్రయ్య మాదిగ పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్‌ను అడ్డుకుంటున్న బిజెపి

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ**



**మిర్యాలగూడ అక్టోబర్ 18 (నినాదం):** బీసీ 42 శాతం రిజర్వేషన్లకు బిజెపి పే అడ్డుకుంటుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆరోపించారు. శనివారం బీసీ బంద్ లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎన్ఎస్పి క్యాంపు నుండి బస్టాండు రాజీవ్ చౌక్ మీదుగా హౌసింగ్ బోర్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలలో అభివృద్ధిపరిచేందుకు రేవంత్ రెడ్డి సర్కారు కృషి చేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీసీ బిల్లు అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వం కాలయాపన చేస్తూ అడ్డుకుంటుందని ఆరోపించారు. కేంద్రంపై కొట్లాడి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే బీసీ బిల్లు అమలు అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, ధీరావత్ స్కైలాబ్ నాయక్, రామలింగ యాదవ్, నూకల వేణుగోపాల్ రెడ్డి, వంగాల నిరంజన్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, చిలుకూరి బాలు, గుండు నరేందర్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, బసవయ్య గౌడ్, పొదిల శ్రీనివాస్, దేశిడి శేఖర్ రెడ్డి, అజహర్, వెంకటేష్ గౌడ్, పాతూరి శరత్, బంటు రమేష్ ముదిరాజ్, షేక్ జిందా, కొమ్ము శ్రీనివాస్,సికిందర్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పు వివాదంతో అన్నదమ్ముల మధ్య ఘర్షణ

**ఒకరు మృతి, మరొకరికి తీవ్రగాయాలు**



**నల్లబెల్లి, అక్టోబర్ 18 (నినాదం):** ఇంటి స్థలం పంచిపెట్టడం, అప్పు వివాదం కారణంగా అన్నదమ్ముల మధ్య ఘర్షణ చోటుచేసుకుని ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన వరంగల్ జిల్లా, నల్లబెల్లి మండలం, కొండాపురం గ్రామంలో 15 అక్టోబర్ రాత్రి చోటుచేసుకుంది. స్థానిక వ్యక్తి మెరుగుర్తి రమేష్ (35) తన తల్లి మెరుగుర్తి సమ్మక్కతో ఇంటి స్థలం పంచిపెట్టమని వాగ్వాదం జరుపుతుండగా, అక్కడ ఉన్న తమ్ముడు మెరుగుర్తి సురేష్ (30) జోక్యం చేసుకుని, నేను ఇచ్చిన 10,000 రూపాయలు ఇవ్వకుండా అమ్మతో ఎందుకు గొడవపడుతున్నావు, అంటూ అన్నతో వాగ్వాదం ప్రారంభించాడు. కొద్ది సేపటికే వాగ్వాదం తీవ్రరూపం దాల్చి, సురేష్ కోపంతో తన దగ్గర ఉన్న కత్తితో తన అన్న రమేష్‌పై దాడి చేశాడు. రమేష్ పొట్ట, వీపు భాగాల్లో తీవ్ర గాయాలు పొందాడు. ఈ దృశ్యాన్ని చూసిన మెరుగుర్తి స్వరూప, గొడవను ఆపేందుకు ప్రయత్నించగా సురేష్ ఆమెపై కూడా దాడి చేసి ఛాతి భాగంలో కత్తితో పొడవగా ఆమె కిందపడింది. గాయపడిన రమేష్ స్వరూపలను స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతున్న సమయంలో మెరుగుర్తి స్వరూప రాత్రి 10:30 గంటలకు మరణించింది. మెరుగుర్తి రమేష్ ప్రస్తుతం ఎంజీఎం ఆసుపత్రి, వరంగల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడు మెరుగుర్తి సురేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో సురేష్ తన అన్నతో ఉన్న ఆర్థిక ఆస్తి సంబంధిత విభేదాల కారణంగానే ఈ దాడి జరిపినట్లు వెల్లడైంది. దర్యాప్తు అధికారి నల్లబెల్లి ఎస్సై గోవర్ధన్ రూరల్ సీఐ సాయి రమణ పర్యవేక్షణలో కేసు దర్యాప్తు పూర్తి చేసి, నిందితుడు ఈరోజు న్యాయస్థాన రిమాండ్‌కు తరలించబడ్డాడు. కుటుంబ, ఆస్తి లేదా ఆర్థిక సమస్యలను హింసకు దారితీయకుండా చట్టపరమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని ప్రజలకు పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తోంది. చిన్న గొడవలు కూడా ప్రాణాంతక పరిణామాలకు దారితీసే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# బీసీ బంద్ ప్రశాంతం

**మోకాళ్లపై నిలబడి బీసీ జర్నలిస్టుల నిరసన**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో 42శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలంటూ బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర బీసీ బంద్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. బంద్ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీసీ సంఘాల నాయకులు ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. బంద్ సందర్భంగా వ్యాపార వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి, ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.

**బీసీ జర్నలిస్టుల నిరసన...**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం బీసీ జర్నలిస్టులు మోకాళ్లపై నిలబడి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ బీసీ జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో బీసీ జర్నలిస్టులు బీసీ జేఏసీ కి మద్దతు తెలుపుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు సామల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోబూచులాడుతున్నాయని, బీసీలను అయోమయానికి గురిచేస్తున్నాయని అన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లలో తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు బీసీలందరూ ఏకం కావాలని చెప్పారు. వివిధ పార్టీలు, వివిధ సంఘాలలో ఉన్న బీసీ లందరూ బయటకు వచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని, అందుకు బీసీ జర్నలిస్టుల మద్దతు కూడా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జర్నలిస్టులు ఎడ్ల సంతోష్, తడుక సుధాకర్, శేఖర్ నాని, పాలకుర్తి మధు, తోట శ్రీనివాస్, అడ్డగట్ల శ్రీనివాస్, జగన్, క్యాతం వెంకటేశ్వర్లు తో పాటు తోటి జర్నలిస్టులు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం



**మహాదేవపూర్ అక్టోబర్ 18, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు ను శనివారం మహాదేవపూర్ లోని ఆయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అజ్మీర రాజు నాయక్ శాలువాతో సన్మానించారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకుడు అంద భాస్కర చారి ఉన్నారు.

## హనుమాన్ దీక్ష వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



**చింతపల్లి, అక్టోబర్ 18(నినాదం):** హనుమాన్ దీక్ష ఆధ్యాత్మిక భావాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుస్తుందని హనుమాన్ శక్తి జాగరణ రాష్ట్ర యువజన అధ్యక్షుడు బత్తుల పరమేష్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ రాజ రాజేశ్వరి దేవాలయ ప్రాంగణంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో కేతావత్ జయరాం గురుస్వామి ఆదేశాల మేరకు కార్తీక మాసంలో చేపట్టనున్న శ్రీ హనుమాన్ మండల దీక్ష గోడపత్రికలను శనివారం ఆయనతో పాటు హనుమాన్ శక్తి జాగరణ జిల్లా కోశాధికారి గోడుగు శ్రీనయ్య యాదవ్, హనుమాన్ శక్తి జాగరణ మండల అధ్యక్షుడు కడారి రవియాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి 26 వరకు హనుమాన్ మండల దీక్ష మాలధారణ ప్రారంభమవుతుందని తెలిపారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో హిందువులు హనుమాన్ దీక్ష 41 రోజులు వేసుకొని విజయవంతం చేయాలని కోరారు.అదేవిధంగా నవంబర్ 15న నల్లగొండ ఎన్జీ కాలేజీ గ్రౌండ్ లో లక్ష గలార్చన కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమరాజు ప్రదీప్, కోమిరిశెట్టి వెంకటయ్య, కంచుకట్ల వినోద్, మల్లేష్, బాలకృష్ణ, సతీష్, కృష్ణ, అంజి, శివ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ ప్రశాంతం



**మహదేవపూర్ అక్టోబర్ 18, (నినాదం):** 42 శాతం రిజర్వేషన్ కోసం బిసి నాయకులు ఇచ్చిన రాష్ట్ర బందు శనివారం ఉమ్మడి మహాదేవపూర్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. మహాదేవపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస రావు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో ఇరు పార్టీల నాయకులు చెండాలు చేతబూని కండువాలు వేసుకొని బందులో పాల్గొన్నారు. పలిమెల మండలంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బందు పాటించారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, కట్కం అశోక్, బుర్రి శివరాజ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, అలీమ్ ఖాన్, ఆన్కారి ప్రకాష్, పెండ్యాల మనోహర్, తడుకల రమేష్, పోల్సాని వంశీ వర్ధన్ రావు పాల్గొన్నారు.

## హరిత దీపావళికి ప్రతిఒక్కరూ సహకరించాలి





**జిల్లా ఐడిసి జనరల్ మేనేజర్ జ్యోతి**

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 18 (నినాదం):** హరిత దీపావళికి ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ సెంటర్ (ఐడిసి) జనరల్ మేనేజర్ జ్యోతి కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో ఎడ్యుకేషన్) లో శనివారం రెండవ రోజు క్యాంపస్ ఎకో బజార్ కు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె కళాశాల క్యాంపస్ లో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ను సందర్శించారు. అలాగే అమ్మకానికి ఉన్న వివిధ రకాల సహజ ఉత్పత్తులను స్వయంగా విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ తో పాటు కళాశాల విద్యార్థులు వారి వారి గ్రామాలలో గ్రామస్తులు ఇలా ప్రతి ఒక్కరు పర్యావరణహితమైన వస్తువుల వాడకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ఈ దీపావళి పండుగను హరిత దీపావళిగా జరుపుకోవడంలో వనపర్తి జిల్లా ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేస్తూ వాటితో సహజంగా తయారయ్యే ఎరువు, ధూప్ స్టిక్స్, వివిధ రకాల సహజ రంగులతో పాటు ఇంకా ఇతర వస్తువులను కూడా కళాశాలలో సందర్శనకు ఉంచినట్టుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్, క్యాంపస్ ఎకో బజార్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కే.ఉమా, లెక్చరర్స్ ధామ్ సింగ్, రామ కృష్ణ మూర్తి, మల్లికార్జున్, స్వప్న, నాగలక్ష్మి, వెంకటస్వామి, విద్యార్థిని, విద్యార్థులు అధిక మొత్తంలో పాల్గొన్నారు.

## సంజీవ్ మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది

**-మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 18(నినాదం):** పెద్దపల్లి జిల్లాలోని జూలపల్లి మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గండు సంజీవ్ పు క్రమాదం హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో మరణించడంతో శనివారం జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను తన ప్రగాఢ సానుభూతి, సంతా పాన్ని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి గండు సంజీవ్ అంతిమ యాత్రలో పాల్గొన్నారు.సంజీవ్ మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని మంత్రి అన్నారు.గండు సంజీవ్ మరణించడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే విచారం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛ పై దాడిని ఖండించిన పాత్రికేయులు



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 18 (నినాదం):** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సాక్షి దినపత్రికపై సాగిస్తున్న నిర్బంధకాండను శనివారం నిర్మల్ జిల్లాకేంద్రం (ఫ్రంట్ అన్ని) పాత్రికేయ సంఘాలు, నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముక్తకంఠంతో ఖండించారు. స్థానిక ప్రెస్ క్లబ్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయ సూపరింటెండెంట్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ..ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా స్వేచ్ఛను కాపాడాల్సిన ప్రభుత్వాలే కక్ష సాధింపు చర్యలకు దిగడం దారుణం అన్నారు. వార్తలు రాస్తే పోలీసులతో విచారణ చేయించే ప్రభుత్వాలను ఎన్నడూ చూడలేదని, సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి విచారణ పేరిట నిర్బంధం చేయడం ఖండిస్తున్నామన్నారు. రాజకీయపరమైన కక్ష సాధింపు చర్యలను పత్రికలపై చూపడం సరికాదన్నారు. మరోసారి సాక్షి దినపత్రిక జర్నలిస్టులపై నిర్బంధ కాండ కొనసాగిస్తే నిరసనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే( ఐజేయు) టియు డబ్ల్యూజే(143), టీఎస్ జేయూ, టీజేఏడబ్ల్యూఎఫ్, జాప్, మున్నూరు కాపు జర్నలిస్టు అసోసియేషన్ తదితర పాత్రికేయ సంఘాలతో పాటు నిర్మల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బాల్క సుమన్ జన్మదిన వేడుకలు



**చెన్నూర్ అక్టోబర్ 18 (నినాదం):** చెన్నూరు నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉదయాన్నే చెన్నూరు పట్టణం లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం, వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఉత్తమ డాక్టర్ అవార్డు స్వీకరించిన చెన్నూరు వాసి



**చెన్నూర్ అక్టోబర్ 18 (నినాదం):** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ అవార్డు స్వీకరించిన డాక్టర్ కృష్ణమోహన్.. మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణానికి చెందిన డాక్టర్ పోట్లూరి కృష్ణమోహన్ వైద్య వృత్తిలో ఉత్తమ సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. గతంలో కూడా పలు అవార్డులు అందుకున్న కృష్ణమోహన్ కు 2025 సంవత్సరం హెల్త్ కేర్ అవార్డు కు ఎన్నిక చేశారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరియు మాజీ రాష్ట్ర మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ఆయనకు అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ తనకు అవార్డు ప్రధానం చేయడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని తనకు అవార్డుకు ఎంపిక చేయడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రామగుండం నియోజకవర్గంలో బంద్ విజయవంతం

**బిజెపి ఇంచార్జీ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో బంద్ ప్రారంభం**





**గోదావరిఖని అక్టోబర్ 18 (నినాదం):** బీసీలకు 42% రిజర్వే షన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బంద్ పిలుపు నివ్వడం జరిగింది.ఈ బంద్‌కు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర స్థాయి లో సంపూర్ణ మద్దతు ప్రకటించిన నేపథ్యం లో రామగుండం నియోజక వర్గంలో బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో నేడు ఉదయం 7:00 గంటలకు గోదా వరిఖని ప్రధాన చౌరస్తా వద్ద నుండి బంద్ కార్యక్రమం ప్రారం భించారు. ఈ సందర్భంగా బిజెపి నాయ కులు, కార్యకర్తలు గోదావరిఖని పరిసర ప్రాంతాల్లో వర్తక వ్యాపారు లను, పౌరులను స్వయంగా కలిసి బం ద్‌కు సహకరించాలని కోరారు. తమ డిమాం డ్ న్యాయ సమ్మతమై నదని అవగాహన కల్పిస్తూ, అందరూ స్వచ్ఛందంగా దుకా ణాలు, వ్యాపార సముదాయా లను మూసివేసి బంద్ విజయవంతం చేయ డంలో భాగస్వాములయ్యారు. బంద్ కార్యక్రమం పూర్తిగా శాంతి యుతంగా సాగింది. బిజెపి కార్యక ర్తలు బీసీలకు న్యాయం జరగాలని నినాదాలు చేస్తూ, ప్రజల్లో బీసీ రిజర్వేషన్ ప్రాముఖ్యతపై అవగా హన కల్పించారు.ఈ సందర్భం గా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ "బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫ ల్యం అన్నారు. బీజేపీ ఎల్లప్పు డూ బీసీల హక్కుల కోసం కట్టుబడి ఉందని తెలియ జేశారు.బీసీ వర్గాలు సామాజిక, ఆర్థికం గా ముందుకు సాగాలంటే రిజర్వేషన్ హక్కు అత్య వసరం అనితెలిపారు. ప్రభు త్వం వెంటనే ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలి" అని తెలియజే శారు.. ఈ బంద్ విజయ వంతం కావ డానికి రామగుండం ప్రజలు చూపిన సహకారం పట్ల కందుల సంధ్యా రాణి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ముస్కుల భాస్కర్ రెడ్డి,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల నరహరి, మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, గుండబోయిన భూమన్న,బోడకుంట సుభా ష్ ,మా జీ కార్పొరేట్ పిడుగు కృష్ణ, మాజీ మండల అధ్యక్షుడు కోడూరి రమేష్, బండారి శ్యామ్,మాడ ప్రభాకర్ రెడ్డి, జక్కన బాలు,పులి విష్ణు వర్దన్ రెడ్డి,అందే రాజ్‌కుమార్, మెరుగు శ్రీనివాస్, గొల్లూరు పురుషోత్తం, మిడివెల్లి అంజి, బూడిదహర్ష ,జక్కుల పద్మ ,బుంగ మహేష్ ,బియ్యాల మహేందర్, శిలారపు కళ్యాణ్ ,గుంపుల వంశీ పాల్గొన్నారు.

# బీసీ బంద్ విజయవంతం



**మంథని టౌన్ అక్టోబర్ 18 (నినాదం):** తెలంగాణ లోని బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో చట్టసభలలో విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో 42% రిజర్వేషన్ కల్పించాలనే ప్రధాన డిమాండ్ తో శనివారం బీసీ సంఘాల ఐక్యవేదిక, అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు ఇచ్చిన తెలంగాణ బంధు విజయ వంతంగా ముగిసింది. ఇందులో భాగంగా బిజెపి మంథని పట్టణ శాఖ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు.పట్టణంలోని గాంధీ చౌక్ నుండి పురవీధుల గుండా వ్యాపార వాణిజ్య సంస్థలు విద్యాసంస్థలు, ఆటోలు, హోటల్లు అన్ని దుకాణాల సముదా యాలను బంద్ చేయించారు. అనంతరం పాత పెట్రోల్ బంక్ దగ్గర రాస్తారోకో నిర్వహించి బీసీల రిజర్వేషన్ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గంట సేపు రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి మంథని పట్టణ అధ్యక్షులు సబ్బని సంతోష్ , నాయకులు బూడిద తిరుపతి మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ పట్ల తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతుందని ఒకవైపు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నా మని బీసీ ప్రజలను మభ్యపెట్టి ఈ 42% లోనుంచి 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కల్పించడం అనైతికమని రాజ్యాంగ విరుద్ధమని ఇది యావత్ బీసీలను మోసం చేయడమేనని ఆరోపించారు. అనధికారిక జీవో నెంబర్ 9ని విడుదల చేసి మరోవైపు కాంగ్రెస్ పార్టీ అభిమాన నాయకునితో హైకోర్టులో రివ్యూ పిటిషన్ వేయించి హైకోర్టు ద్వారా రిజర్వేషన్ల అంశంపై స్టే విధించే తీర్పు తీసుకు రావడం అంతర్గతంగా బీసీలను నమ్మించి మోసం చేయడమే అవుతుందని వారు ఆరోపించారు. గతంలో 10 సంవత్సరాల పాటు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బీసీల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని రిజర్వేషన్ల బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్లో ఉండగా కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు బిజెపి పార్టీ పైన బురద చల్లడం వారి అవివేకానికి నిదర్శనమని ప్రజలు అన్ని గమనిస్తున్నారని వారు తెలిపారు .రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తప్పకుండా బుద్ధిచెబుతారని ఈ సందర్భంగా కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల నాయకులను హెచ్చరించారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, రాపర్తి సంతోష్ , అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, ఓబి సి మోర్చ మండల అధ్యక్షులు రేపాక శంకర్, సీనియర్ నాయకులు చిలివేరి సతీష్ , బోయిని నారాయణ, సామల అశోక్, ఎడ్లసాగర్, ఆకుల అరుణ్, బొల్లంపల్లి లక్ష్మణ్ ,సుంకరి రాకేష్, పార్వతి విష్ణు, వొడ్నాల శ్రీనివాస్ తదిత రులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఉంటూ
# అన్యాయాన్ని ఎండగడతాం



**చెన్నూర్ అక్టోబర్ 18, (నినాదం):** వేమనపల్లి మండలంలో ఇటీవలే ఆత్మహత్యకు పాల్పడిన ఏట మధుకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత వివరాల్లోకి వెళ్తే ఎలాంటి బాధలో ఉన్న బాధితులకు అండగా సీని యర్ మన సమాజం డిజిటల్ డైలీ చైర్మెన్, ఎడిటర్ పార్వతి రాజేష్, వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు పార్వతి సురేష్ కుమార్ శనివారం మంచిర్యాల జిల్లా వేమన్నపల్లి మండలంలో ఇటీవల అధికార పార్టీ నాయకుల వేధింపులకు గురై ఆత్మహత్యకు పాల్పడిన ఏట మధుకర్ కుటుంబాన్ని పరామర్శించి తోటి జర్నలిస్టులతో కలిసి రూ. 42,500 ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, మండలంలో ప్రశ్నించే గొంతుక లాంటి ఏట మధుకర్ ఆత్మహత్య బాధాకరమని అన్నారు. మధుకర్ ఆత్మహత్యకు కారకులైన వారిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకునేవరకు జర్నలిస్టులమంతా ఏకమై మధుకర్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు తమ బాధ్యతను నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు. మధుకర్ లాంటి ప్రజా సమస్యల పరిష్కారానికి పాటు పడేవారు ఎవరైనా పెత్తందారుల చేతుల్లో పీడింపబడినట్లయితే, ఇకమీద తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని, అలాంటి వారి పక్షాన నిలిచి పోరాడేందుకు నిఖార్సైన జర్నలిస్టులు ఉన్నారనే విషయాన్ని గుర్తించి, బాధితులు తమ సమస్యలను 99897 88438, 95054 85656 నెంబర్లకు కాల్ చేసి తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జర్నలిస్టులు, ప్రజా పతినిధులు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

**ఏవోగా బాధ్యతలు చేపట్టిన పైడితల్లి**



**సుల్తానాబాద్, అక్టోబర్ 18 (నినాదం):** రైతులకు మెరుగైన సేవలు అందించడమే తన లక్ష్యమని నూతనంగా మండల వ్యవసాయ అ ధికారిగా బాధ్యతలు చేపట్టిన పైడి పల్లి స్పష్టం చే శారు. శనివారం సుల్తానాబాద్ మండలం కాట్న పల్లి రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ నివాస్, ఏడీఏశ్రీనాథ్ ఆధ్వర్యంలో మండల ఫర్టిలై జర్స్ అసోసియేషన్ డీలర్లు పుష్ప గుచ్చం అంద జేశారు. ఈ సందర్భంగా ఏవో పైడితల్లి మాట్లాడు తూ, రైతులకు ఏ సమస్య వచ్చిన వెంటనే సంప్ర దించాలని కోరారు. రైతు బంధు, రైతు భీమ వంటి వాటికి ఇంక ఎవరైన దరఖాస్తులు చేసుకొని వారు ఉంటే వ్యవసాయ కార్యాలయంలోకి వచ్చి చేసు కోవాలని ఆమె కోరారు. ఏవో నాగార్జున, ఏ ఈవోలు రాజు, పద్మ రవితేజ తో పాటు ఫర్టిలైజర్ డీలర్ల సంఘం అధ్యక్షుడు మట్ట శ్రీనివాస్ రెడ్డి, గట్ల మల్లారెడ్డి, తిరుపతి రావు, ర వీందర్ రావు పాల్గొన్నారు.

## డి.ఎస్.పి ఉద్యోగానికి ఎంపికైన మహేందర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి,(బాసర) అక్టోబర్ 18. (నినాదం)** బాసర మండలంలోని కిర్గుల్ ( బి) గ్రామానికి చెందిన మహేందర్ డి. ఎస్. పి. ఉద్యోగానికి ఎంపిక కావడం తో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ శాలువ తో సత్కరించి, అభినందించారు. మన ప్రాంత యువకులు నిరుద్యోగులకు నా వంతు సహాయంగా ఉచిత కోచింగ్ సెంటర్ లను ఏర్పాటు చేసి మంచి ఉద్యోగాలు సాధించి భవిష్యత్తును ఉన్నతమైన జీవితాన్ని చేరుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డి.ఎస్.పి మహేందర్ ను ఆదర్శంగా తీసుకొని జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి ఉద్యోగాలకు మరింతమంది ఎంపిక కావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ బి. గంగాధర్, బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము తదితరులు పాల్గొన్నారు.

**బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం మద్దతు తెలిపిన సుంకే ప్రభాకర్**




**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 18.(నినాదం) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి మాదిగ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా కేంద్రంలో బిసి రిజర్వేషన్ కొరకు సంపూర్ణ మద్దతు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకే ప్రభాకర్ మండిపడ్డారు. నిర్మల్ జిల్లా ఆర్టీసీ బస్సు డిపో కేంద్రానికి తెల్లవారుజామున నాలుగు గంటలకే చేరుకొని సంపూర్ణ మద్దతు ఇచ్చి బిసి రిజర్వేషన్ అమలుకు మద్దతు తెలుపాలని విజ్ఞప్తి చేసి అనంతరం కిరాణా,పెట్రోల్ బంకు వివిధ రకాల వ్యాపారస్తుల యజమానులకు 42 శాతం బీసీ రిజర్వేషన్ హక్కులను వారికి వివరించి వెంటనే దుకాణాలా యజమానులు స్వచ్ఛందంగా మా వంతు మేము కూడా బీసీలకు బీసీ రిజర్వేషన్ల విషయంలో సహకరిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కత్తి విష్ణు, ప్రధాన కార్యదర్శి దాసరి శివ, మామడ మండల అధ్యక్షులు చిట్యాల వినోద్, బీసీ సంఘం నాయకులు పొన్నం నారాయణ గౌడ్, భాస్కర్, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు రవీందర్, దివ్యాంగుల ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు సట్టి సాయన్న ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే మా లక్ష్యం

**సాధించేవరకు పోరాటం ఆగదు**

**ఇది ఆరంభం మాత్రమే ముందు ముందు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**

**సుల్తానాబాద్ మండలంలో బంద్ విజయవంతం**



**సుల్తానాబాద్, అక్టోబర్ 18 (నినాదం):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే మా లక్ష్య మని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తా ళ్లపల్లి మనోజ్ గౌడ్ స్పష్టం చేశారు.రాష్ట్ర బీసీ సం ఘాల జేఏసీ పిలుపు మేరకు బీసీలకు 42 శాతం రిజర్వే షన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ బం ద్ కార్యక్రమం శనివారం సుల్తానాబాద్ మండలం లో విజయ వంతం అయింది. తెలంగాణ చౌరస్తా వద్ద స్థానిక భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వి లేకరులతో బీసీ శ్రేణులు మాట్లాడారు,బీసీలకు 42 శాతం రిజర్వే షన్లు కల్పించే వరకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోరాటంకొనసాగిస్తూనే ఉంటామ ని, తెలంగాణ ఉద్యమ తరహాలో రానున్న కాలంలో బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మనోజ్ గౌడ్ హెచ్చరించారు.బీసీల 42 శాతం రిజర్వేషన్లకు అడ్డుతగిలేవారు ఎంతటి వా రైనా సహించేది లేదని ఇకనైనా వారు తమ పద్ధ తిని మార్చు కోవాలని లేని యెడల తీవ్ర పరిణా మాలు ఉంటాయని ఆయన వార్నింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా జై బీసీ.... జై జై బీసీ ... బీసీ రి జర్వేషన్లకు అడ్డస్తే సహించేది లేదని పెద్ద ఎత్తున నినాదాలు హొ రెత్తిం చాయి.ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్ భారీ బందోబస్తు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి గుర్రాల మల్లేశం, మాజీ మార్కెట్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ పాల రామా రావు, మండల కిషన్ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు పన్నాల రాములు తో పాటు సాయిరి మహేం దర్, వేగోళం అబ్బయ్య గౌడ్, పారుపల్లి గుణపతి, చిలుక సతీష్, మిట్టపల్లి ప్రవీణ్, కందుల శ్రీనివా స్,దీకొండ భూమేష్, మొలుగురి అంజయ్య గౌడ్, పసిడ్ల సంపత్, కూకట్ల నాగరాజు, వేగోళం శంకర్ గౌడ్, కందునూరి కుమార్, గజబింకర్ పవన్, బం డి సంపత్ గౌడ్ తో పాటు అఖిలపక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు



**సుల్తానాబాద్, అక్టోబర్ 18 (నినాదం):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ ప బ్లిక్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు నూతన వస్త్ర వేషధారణలో రంగవ ల్లులతో అందంగా అలంకరించి దీపాలు వెలిగిం చారు.వేడుకలలో పాఠశాల చైర్మన్ మాటేటి సం జీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ పాల్గొని విద్యా ర్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పటాకులు కా ల్చేటప్పుడు తగుజాగ్రత్తలు తీసుకోవాలని విద్యా ర్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యా ర్థులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ అమలు కాకుంటే మరో తెలంగాణ ఉద్యమమే

**పూలే...అంబేద్కర్‌ను అర్థం చేసుకుంటేనే రాజ్యాధికారం సాధ్యం**

**బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా కుట్రలు జరుగుతున్నయ్**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**





**మంథని టౌన్ అక్టోబర్ 18 (నినాదం):** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్దితో బీసీ రిజర్వేషన్‌లు తీసుకువచ్చి బీసీల చేతుల్లో పెట్టాలని లేకుంటే మరో తెలంగాణ ఉద్యమంలా మారుతుం దని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. 42శాతం రిజ ర్వేషన్ అమలు చేయాలనే డిమాం డ్‌తో బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు శనివారం మంథనిలో చేపట్టిన బంద్‌లో ఆయన పాల్గొ న్నారు. ముందుగా మహాత్మా జ్యోతీ రావుపూలేకు నివాళులు అర్పించి ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ నిర్వ హించారు. ప్రధాన చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు, అనంతరం వంటా వార్పు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన బంద్‌లో పాల్గొన్న వారితో కలిసి సహపంక్తి బోజనం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లా డుతూ ఆనాడు మేమెంతో మాకంత అని మహాత్మాజ్యోతీరావు పూలే సంకల్పించారని, పూలేను అర్థం చేసుకున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి గొప్ప రాజ్యాంగం అందిం చారన్నారు. అయితే పూలే, అంబే ద్కర్‌ను అర్థం చేసుకోకపోవడం మూలంగానే అనేక అనర్థాలు జరుగు తున్నాయని, వారిని అర్థం చేసుకున్న నాడే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. బీసీ రిజర్వే షన్ కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు అన్ని రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ నాయ కులు రోడ్డు మీదకు వచ్చి బంద్ మద్దతు తెలుపడం సంతోషకరమ న్నారు. ఆనాడు తెలంగాణ ఉద్య మంలో పాల్గొనకపోతే తెలంగాణ ద్రోహులుగా మిగిలిపోతామని ప్రతి ఒక్కరు ఉద్యమంలో ముందుకు వచ్చారని, అదే తరహాలో ఈనాడు బంద్‌కు సహకరిస్తున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కానీ అసలు బీసీ రిజర్వేషన్‌లు ఇచ్చే వారు ఎవరు తీసుకునే వారు ఎవరనే అయోమయం నెలకొనెలా అధికార పార్టీలు పాల్గొంటున్నాయ న్నారు. బీసీ రిజర్వేషన్‌లు కేంద్రం ఇస్తుందా రాష్ట్రం ఇస్తుందా అని ఆలోచించకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నా రు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మద్దతు పై బీసీ సమాజం సూక్ష్మంగా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒకరిపై ఒకరు నెపం మోపి బీసీలు ఒక్కటి కాలేరనే ఆలోచనతో బీసీవర్గాల్లో చిచ్చు పెట్టి రిజర్వేషన్‌లు ఆపేందుకు కుట్రలు జరుగుతున్నాయనే అనుమానం వ్యక్తం చేశారు. అందరూ బాపనోళు అయితే రొయ్యల మొలతాడు ఏడ పోయినట్లు అన్న చందంగా అన్ని పార్టీల నాయకులు బీసీ బంద్‌లో పాల్గొంటే అసలు రిజర్వేషన్‌లు ఎవరు అమలు చేయాలనే ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ సంఘాల ఏర్పడిన జేఏసీ ఎవరో ఒకరిపై గురి పెట్టకపోతే అయోమయపరిస్థితులకు దారి తీస్తుందని ఆయన వాపోయారు. తెలంగాణ ఉద్యమంలో ఎలాగైతే ప్రభుత్వాల మెడలు వంచి తెలంగాణ సాధించుకున్నామో అదే రీతిలో బీసీ రిజర్వేషన్‌లు సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్ గాంధీ రోడ పై కాకుండా పార్లమెంట్‌లో గళమె త్తాలని, అలాగే ప్రధాని మోడీ బీసీల గురించి ఆలోచన చేయాలన్నారు. వీళ్లిద్దరు కలిసి మాట్లాడుకుంటే బీసీ రిజర్వేషన్‌లు సునాయమవుతాయనే అభిప్రాయం వ్యక్తం చేశారు. బీసీ సంఘాల పిలుపుమేరకు నియోజక వర్గంలో బంద్‌కు సహకరించిన వ్యాపార సంస్థలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు, మేధావులకు ఆయన ఈ సందర్బంగా ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం..!

**-మాజీ సర్పంచ్ లావణ్య నాగరాజు**



**గోదావరిఖని అక్టోబర్ 18 (నినాదం)** గ్రామ ప్రజల సమస్యలను సమయానుసారం పరిష్కరించడం తమ ధ్యేయమని ముస్త్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు.శనివారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని ముస్త్యాల గ్రామ రజకవాడలో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను స్వయంగా పరిష్కరిం చారు. ఆ ప్రాంతంలోని పబ్లిక్ బోర్ స్టాటర్ పూర్తిగా కాలిపో వడంతో పాటు బోర్ ట్యాప్స్ కూడా విరిగిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు తమ దృష్టికి తీసుకురాగానే, వెంటనే స్పందించి కొత్త స్టాటర్ కొనివ్వడం, బోర్ ట్యాప్స్ కొత్తవి తెప్పించి అమర్చేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ప్రజా సమస్యలు ఎదురైన వెంటనే స్పందించి పరిష్కరించడమే తమ లక్ష్యమని లావణ్య నాగరాజు పేర్కొ న్నారు. ప్రజల అండతో గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానికులు మాజీ సర్పంచ్ లావణ్య నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వయోవృద్ధుల సంక్షేమం కోసం న్యాయ సేవల కేంద్రం ఏర్పాటు

**-సీనియర్ సివిల్ జడ్జ్ కె. యువరాజా**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 18(నినాదం):** జిల్లాలో వయోవృద్ధుల సంక్షే మం కోసం జిల్లా కేంద్రం లోని రాజస్వ మండల అధి కారి కార్యాలయంలో న్యాయ సేవల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. యువరాజా అన్నారు. శనివారం రాజస్థాన్ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి న్యాయ సేవల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ ట్రిబ్యునల్స్ ఎస్టాబ్లిష్ అండర్ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ ఆక్ట్ 2007 క్రింద వయోవృద్ధుల సంక్షేమం కోసం జిల్లాలో న్యాయ సేవల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వయవృద్ధులు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించేందుకు ఈ కేంద్రం ద్వారా కృషి చేయడం జరుగుతుందని, ఇందు కొరకు పానెల్ న్యాయవాదిగా కుడ్క కిషోర్, పారా లీగల్ వాలంటీర్ గా సునర్కర్ లింగయ్య లను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి శనివారం ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం ద్వారా సేవలు పొందవచ్చని తెలిపారు.



# బీజేపీ ద్వంద వైఖరి విడ్డూరం

### వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 18 (నినాదం) :** కేంద్రంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో ఓ లాగా కేంద్రంలో మరో లాగా వ్యవహరించడం తగదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఉన్న బిజెపి నాయకులు 42 శాతం బీసీ రిజర్వేషన్ లకు మద్దతు తెలుపుతూ కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ 42 శాతం రిజర్వేషన్లు అడ్డుకోవడం డబుల్ ఇంజన్ సర్కార్ దొంద వైఖరి ఇట్టే అర్థమవుతుందని అన్నారు.ఇప్పటికైనా ఈ ద్వంద వైఖరిని విడనాడి 42శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదింప చేయాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించడంతో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో చేపట్టిన బంధు కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి భారీ బైక్ ర్యాలీ చేపట్టారు.క్యాంపు కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా యూకో బ్యాంక్ చౌరస్తా గాంధీ చౌక్, డాక్టర్ బాలకష్టయ్య చౌరస్తా, శంకర్ గంజ్, ఇందిరా వివేకానంద చౌరస్తా పాలిటెక్నిక్ కొత్త బస్టాండ్ పొట్టి శ్రీరాములు చౌరస్తా రామాలయం పరుగు ర్యాలీని కొనసాగించి ఆర్టీసీ డిపో మీదుగా రాజీవ్ చౌరస్తా కు చేరుకున్నారు.ఈ సందర్భంగా రాజీవ్ చౌరస్తాలో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ సవరణతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్దేశంతో ఆనాడు రాహుల్ గాంధీ కన్యాకుమారి టూ కాశ్మీర్ వరకు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని ఆయన అన్నారు.అన్ని కులాలు అన్ని మతాలకు న్యాయం జరిగేలా న్యాయబద్ధంగా రాజ్యాంగం కల్పించిన హక్కులతో తెలంగాణలో ఇంటింటా సర్వే నిర్వహించిన బీసీ సర్వే ఆధారంగా 56 శాతం జనాభా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్దేశంతో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో క్యాబినెట్ ఆమోదం పొంది గవర్నర్, రాష్ట్రపతి ఆమోదాలకు పంపించారని తెలిపారు. అయితే ఇక్కడ రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన గవర్నర్, రాష్ట్రపతి అధికార పార్టీకి మద్దతుగా నిలిచి 42 శాతం రిజర్వేషన్ బీసీ బిల్లును పెండింగ్లో పెట్టి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగ సవరణతోనే నేడు నరేంద్ర మోడీ బీసీ ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారన్న విషయం మరవడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. 56 శాతం జనాభా ఉన్న బీసీ బిల్లుకు 42 శాతం రిజర్వేషన్తో అన్ని రాజకీయ పార్టీల మద్దతు తెలిపాయని, నరేంద్ర మోడీ బీసీ రిజర్వేషన్లపై స్పందించకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్, పట్టణ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మూడేళ్ల చిన్నారి ప్రాణాల్ని నిలిపేలా చేసిన జీడిమెట్ల పోలీసులు

**జీడిమెట్ల పోలీసుల మహారక్తదానం విజయవంతం**

**మహారక్త దానంలో 410 మంది రక్తం దానం చేసిన దాతలు**

**సీఐ మల్లేశంను అభినందించిన ఉన్నతాధికారులు**





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 18 (నినాదం) :** పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల పోలీసులు ఇచ్చిన రక్తదాన పిలుపుకు వందలాది మంది రక్తదాతలు ముందుకు వచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారి కోసం తమ రక్తాన్ని దానం చేయుటకు ఉత్సాహంగా సామాజిక స్పృహతో వందలాదిగా తరలి రావడం అభినందనీయమని బాలనగర్ ఏసీపీ నరేష్‌రెడ్డి రక్తదాతల సామాజిక స్పృహను అభినందించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు శనివారం ఉదయం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మహారక్తదాన శిబిరంను బాలా నగర్ ఏసిపి నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ మహా రక్తదాన శిబిరంలో జీడిమెట్ల పరిశ్రమల్లోని పారిశ్రామిక వేత్తలు, ఉద్యో గులు, కార్మికులు, రాజకీయ నేతలు, సామాన్య యువత భారీ సంఖ్యలో హాజరయ్యారు. స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. మహా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తం దానం చేశారు.

**రక్తదాతలకు జీడిమెట్ల పోలీసులు హెల్మెట్‌లను బహూకరణ..**

రక్తదాతలకు ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ హెల్మెట్‌లను బహుకరించారు. రక్తదానం చేసిన మూడు వందల మందికి ఉచితంగా హెల్మెట్‌ను అందిం చారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు కోసం దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చారని, అలాంటి వారి కోసం రక్షణగా నిలిచేందుకు హెల్మెట్ అందించినట్లు చెప్పారు. ఈక్విటాస్, రామరాజు ఆసుపత్రి, వాక్సేసాన్ పాఠశాలల సహకారంతో హెల్మెట్‌లను అందించామని జీడిమెట్ల సిఐ మల్లేష్ తెలిపారు.

**రక్తదాతలకు ప్రశంసా పత్రాలు అందజేసిన ఏసిపి**

జీడిమెట్ల పోలీస్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మహా రక్తదానంలో పాల్గొన్న రక్తదాతలను ఏసీపీ నరేష్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు.

**మూడేళ్ల చిన్నారి ప్రాణాలు నిలిచాయి.**

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ (సిఐ) ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ ఇక్కడ ఏర్పాటు చేసిన మహారక్తదాన శిబిరం మూడేళ్ల చిన్నారి ప్రాణాల్ని కాపాడేలా చేసినందుకు ఎంతో ఆనందంగా ఉన్నదని ఏ సి పి నరేష్ రెడ్డి సిఐ మల్లేష్ సామాజిక సేవలను కొనియాడారు . సుచిత్రలోని రష్యా ఆసుపత్రిలో మూడేళ్ల చిన్నారికి శస్త్ర చికిత్స జరుగుతుంది. ఆ చిన్నారికి ఏ నెగెటివ్ బ్లడ్ అత్యవసరం ఏర్పడింది. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో రక్తదాన శిబిరం ఉందని తెలియడంతో ఆ చిన్నారి తల్లిందద్రులు వచ్చారు. వెంటనే వారికి ఇద్దరి దాతలను వెంటనే సుచిత్ర లోని రష్ ఆస్పత్రికి పంపించి చిన్నారికి కావలసిన రక్తాన్ని అందించామని పేర్కొన్నారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో నిర్వహించిన మహా రక్తదాన శిబిరంలో 420 మంది దాతలు పాల్గొన్నారు.

**సేకరించిన రక్తం యూనిట్లను పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రికి అందజేత..**

జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మహా రక్తదాన శిబిరంలో సేకరించిన రక్తాన్ని పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు, తలసేమియా, సికిల్ సెల్ సొసైటీకి సేకరించిన రక్తాన్ని అందజేశారు. ఈ రక్తదాన శిబిరంలో నిమ్స్ బ్లడ్ బ్యాంకు డాక్టర్ కార్య దీక్ష, టెక్నికల్ ఆఫీసర్ బిడుగు శేఖర్, డిఐ ధనుంజయ, ఎస్సైలు నాయుడు, సత్యనారాయణ, శ్యామ్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# 'కొట్టె'కు టీఎన్జీఓ ఆధ్వర్యంలో సన్మానం

### అందరినీ కలుపుకుని వెళ్తాం - సదానందం



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబరు 18(నినాదం):** ఇటీవల జరిగిన పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ ఎన్నికల్లో వరసగా నాలుగవ సారి ప్రధాన కార్యదర్శిగా ఘన విజయం సాధించిన కొట్టె సదానందం, వారి కార్యవర్గాన్ని శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు,ఉద్యోగుల జే ఏ సీ చైర్మన్ బొంకూరి శంకర్ వారి కార్యవర్గం కలిసి సన్మానించారు. పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ కార్యవర్గంలో సదానందం ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కాగా, ఉపాధ్యక్షుడుగా జనార్దన్ రావు , సాంస్కృతిక కార్యదర్శిగా ఎడ్ల మహేందర్, కోశాధికారిగా కేశెట్టి వేణు, కార్యవర్గ సభ్యులుగా తిరుపతి, లింగారావ్, తొడుపునూరి కృష్ణమూర్తి, వీరేశ్వర రావు, రవీందర్, సదానందం లు ఎన్నికయ్యారు. కాగా పెద్దపల్లి ఆర్డీఓ క్లబ్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ గెలుపొందిన రిక్రియేషన్ క్లబ్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అందరి సహకారంతో క్లబ్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లి అందరికీ ఆదర్శంగా నివాళలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొట్టె సదానందం మాట్లాడుతూ తమ కార్యవర్గం అందరినీ కలుపుతూ వెళ్తూ, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలలో ఉద్యోగులు పాల్గొనాలని, భవిష్యత్ లో ఎన్నో కార్యక్రమాలు చేపడుతాం అని తెలిపారు. జనార్దన్ రావు మాట్లాడుతూ ఒక సంఘాన్ని మరొక సంఘం గౌరవించుకోవడం మంచి సంప్రదాయమన్నారు. ఇది సంఘాల స్నేహానికి వారధిలా నిలుస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో టీఎన్జీఓ కార్యదర్శి పిస్క సత్యనారాయణ, సహాధ్యక్షులు శ్రీధర్, కొమురయ్య, టీఎన్జీఓ పట్టణ అధ్యక్షులు సందీప్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, రాజాప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్‌కు కట్టుబడి ఉంది

### ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్1 (నినాదం):** రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు కాంగ్రెస్ ప్రభుత్వం, కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు శనివారం బీసీ బంద్ కు మద్దతుగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి ఎన్జీ కళాశాల మీదుగా రామగిరి,బస్టాండ్, ప్రకాశం బజార్, దేవరకొండ రోడ్డు, డిఈఓ ఆఫీస్ నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ దేశంలో మార్పు కోసం మేమెంతో మాకు అంత అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేసిందని అన్నారు. అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించి గవర్నర్ కు పంపించడం జరిగిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లకు బిజెపి మొదటి నుంచి మోకాలడ్డుతుందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై న్యాయస్థానాలలో చుక్కెదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ బీసీల 42 శాతం రిజర్వేషన్ కు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డిలి మాట్లాడుతూ కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీలకు న్యాయం చేసే విధంగా కృషి చేశాడని తెలిపారు.ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేస్తుందని అన్నారు.నల్గొండ నియోజకవర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 50 శాతం రిజ ర్వేషన్ అమలు అయ్యే విధంగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. బీసీల గురించి బిజెపి పట్టించుకోవడంలేదని విమర్శించారు.బీసీ బంద్ కు సహకరించిన విద్యా, వ్యాపార సంస్థలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పున్న కైలాస , మాజీ కౌన్సిలర్లు జూలకంటి శ్రీనివాస్, గడిగ శ్రీనివాస్, బొజ్జ శంకర్, దుబ్బ అశోక్ సుందర్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల కోటి, అల్లి సుభాష్ యాదవ్, గురిజ వెంకన్న గౌడ్, మామిడి కార్తీక్, గాలి నాగరాజు, జహంగీర్ బాబా, మహమ్మద్, కంచర్ల ఆనంద్ రెడ్డి, పాదం అనిల్, పోలే జయ కుమార్, పరశురాం, కె.వి.ఆర్ సతీష్, దాసరి విజయ్, గోపాల్,వంశీ, రాజు, బిలాల్,జానీ తదితరులు పాల్గొన్నారులి.



NINADAM CINEMA

# స్టంట్స్ స్వయంగా చేయడమే ఇష్టం

### అందుకే 119 కుట్లు పడ్డాయి: విశాల్



తన శరీరానికి ఇప్పటివరకూ 119 కుట్లు పడ్డాయని నటుడు విశాల్ తెలిపారు. సినిమాల్లో ఎంతటి స్టంట్స్ అయినా స్వయంగా చేస్తానని, డూప్‌తో చేయించడం తనకు ఇష్టం లేదన్నారు. ఆయా యాక్షన్ సీక్వెన్స్‌ల్లో గాయాల కారణంగా అన్ని కుట్లు పడినట్టు తెలిపారు. తాజాగా పాల్గొన్న ఓ పాడ్‌కాస్ట్‌లో ఈ విషయాలు పంచుకున్నారు. నటుడు అర్జున్‌తో తనకున్న అనుబంధం, హిట్ మూవీ 'పందెం కోడి' అవకాశం తనకెలా వచ్చిందో గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతానికి ఈ పాడ్‌కాస్ట్ ప్రోమో వీడియో విడుదలైంది. 'మదగజరాజ'తో ఈ ఏడాది విజయాన్ని అందుకున్న విశాల్.. ప్రస్తుతం 'మకుటం'లో నటిస్తున్నారు. ఇది ఆయనకు 35వ చిత్రం. దర్శకుడు రవి అరసుతో విభేదాలు తలెత్తాయని, దీంతో ఆ సినిమాని తానే తెరకెక్కించాలన్న ఆలోచనలో విశాల్ ఉన్నట్టు కోలీవుడ్ వర్గాల టాక్. నటి ధన్సికతో విశాల్ నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. త్వరలోనే ఏడడుగులు వేయనున్నారు.

# ద రాజాసాబ్ మరోమారు విడుదల వాయిదా




ప్రభాస్ హీరోగా మారుతీ డైరెక్షన్ లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టి.జి. విశ్వప్రసాద్ నిర్మించిన 'ద రాజాసాబ్' మూవీ పలు రిలీజ్ డేట్స్ మార్చుకుంది. ప్రస్తుతం సంక్రాంతి కానుకగా జనవరి 9వ తేదీన 'ద రాజాసాబ్' రానుందని వినిపిస్తోంది. అయితే ఈ డేట్ కూడా మారే అవకాశం ఉందని, ఈ సినిమా ఏకంగా సమ్మర్ కు షిఫ్ట్ అవుతోందని ఓ టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ అయోమయంలో పడ్డారు. ఎందుకంటే ఈ సినిమాతో పాటు ప్రభాస్ అంగీకరించిన చిత్రాల పరిస్థితి ఏంటనీ అభిమానులు తికమకలో ఉన్నారు. అయితే ప్రభాస్ ఓ పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తున్నారని కాబట్టి ఏ లాంటి ఆందోళన చెందవలసిన పనిలేదని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. 'ద రాజాసాబ్' పోస్ట్ పోన్ అవుతుందన్న మాట వినిపించడానికి ఓ కారణం ఉందని కొందరు చెబుతున్నారు. ఈ చిత్ర నిర్మాత టి.జి. విశ్వప్రసాద్ తమ నిర్మాణ సంస్థ ద్వారా టాప్ స్టార్స్ తో సినిమాలు తీసే ప్రయత్నంలో ఉన్నారు. అందులో భాగంగానే పవన్ కళ్యాణ్ తో ఓ మూవీ తీస్తాననీ అన్నారు. అంతేకాదు, పవన్ కళ్యాణ్ 'ఓజీ మూవీ రిలీజ్ అయినప్పుడు, సూపర్ హిట్ టాక్ తో సాగుతోన్న తమ 'మిరాయ్' మూవీని ఎత్తేసి మరీ 'ఓజీ' షోస్ వేయడానికి ఓకే చెప్పారు విశ్వప్రసాద్. ఈ నేపథ్యంలోనే రాబోయే సంక్రాంతి బరిలో చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో వస్తోన్న 'మన శంకర వరప్రసాద్ గారు' కోసం తమ 'ద రాజాసాబ్'ను పోస్ట్ పోన్ చేస్తున్నారనీ వినిపిస్తోంది. అయితే ప్రభాస్ మాత్రం 'ద రాజాసాబ్'ను పూర్తి చేసిన వెంటనే హను రాఘవ పూడి డైరెక్షన్ లో తాను నటిస్తున్న 'ఫౌజీ' షూటింగ్ లో పాల్గొంటారు. ఆ తరువాత నవంబర్ లో సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్ లో 'స్పిరిట్' మూవీలో ప్రభాస్ నటించబోతున్నారు. ఈ రెండు సినిమాలలో ఒకటి 2026 ద్వితీయార్థంలో, మరోటి 2027లో వస్తుందనీ అంటున్నారు. ఫౌజీ, స్పిరిట్' మూవీస్ తరువాత గతంలోనే తాను అంగీకరించిన 'కల్కి -2', 'సలార్-2' చిత్రాలనూ ప్రభాస్ పూర్తి చేయవలసి ఉంది. వీటిలో ఓ సీక్వెల్ ను 2026లోనే ఆరంభిస్తారట. ఆ తరువాత 2027లో మరో సీక్వెల్ కు ముహూర్తం పెడతారు. అంటే ఈ సీక్వెల్స్ లో ఒకటి 2027లో విడుదలవుతుంది, మరోటి 2028లో వస్తుందని తెలుస్తోంది. వీటితో పాటే ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో ప్రభాస్ ఓ మూవీ చేయనున్నారని సమాచారం. ఇదిలా ఉంటే 'ద రాజాసాబ్' రిజల్ట్ ను బట్టి ఆ సినిమాకు కూడా సీక్వెల్ చేసే యోచన ఉందని అంటున్నారు.. ఇదే జరిగితే తెలుగునాట ప్రభాస్ 'సీక్వెల్ స్టార్'గా జేజేలు అందుకొనే పరిస్థితి నెలకొంటుంది.

# కావాలనే ఐటమ్ సాంగ్ చేశా



నిర్మొహమాటంగా చెప్పేసిన సమంత ఇండస్ట్రీలో సమంత స్టార్ హీరోయిన్ గా ఏ రేంజ్ కు ఎదిగిందో అందరికీ తెల్సిందే. గత కొంతకాలంగా ఆమె సినిమాలకు దూరంగా ఉన్నా కూడా ఆమె స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని చెప్పవచ్చు. ఇక కొంతమంది హీరోయిన్లు తమ తప్పులను ఒప్పుకోవడానికి కష్టపడుతుంటారు. కానీ, సామ్ అలా కాదు.. తాను తప్పులు చేశానని బహిరంగంగా ఒప్పుకుంది. ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ లో పాలుపంచుకున్న సమంత తన మనసులోని భావాలను ఏ మాత్రం దాచుకోకుండా చెప్పుకొచ్చింది. తన కెరీర్ బిగినింగ్ నుంచి ఇప్పటివరకు తన జీవితంలో జరిగిన ప్రతి విషయం ప్రజలకు తెలిసేలాగే జరిగిందని, ట్రోల్స్ ఎన్ని వచ్చినా ఎదుర్కొని నిలబడినట్లు తెలిపింది. ప్రతి ఒక్కరికీ ఓ ఆశయమంటూ ఉండాలి, అందుకు తగ్గ సదుద్దేశం కూడా తోడవ్వాలని సమంత చెప్పుకొచ్చింది. ఇక సామ్ కెరీర్ ను మార్చిన విషయం పుష్ప లో ఐటెం సాంగ్ చేయడం. ఇది ఆమెపై ట్రోలింగ్ ను మరింత పెంచింది. నాగ చైతన్యతో విడాకులు తీసుకున్నాకా బయట ఎక్కడా కనిపించని సామ్.. ఊ అంటావా.. ఊఊ అంటావా సాంగ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అది పూర్తిగా తన డెసిషన్ అని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు మూస పాత్రలు చేసి కొత్తగా ఏదైనా చేయాలనుకున్నప్పుడు ఈ సాంగ్ ఆఫర్ వచ్చిందని, ఐటెంసాంగ్ చేస్తే ఎలా ఉంటుందో చూడడానికే ఆ సాంగ్ చేసినట్లు తెలిపింది. ఇక సామ్ తన బాడీ గురించి చెప్పుకొచ్చింది. తాను సెక్సీగా ఉంటానని నాకే అనిపించదని, అందుకే డైరెక్టర్స్ సైతం బోల్డ్ రోల్స్ ఇవ్వలేదని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు తన జీవితంలో ఎదురైన ఎదురుదెబ్బలను పాఠాలుగా గుర్తు చేసుకుంటూ ముందుకు సాగుతాననీ తెలిపింది. ప్రస్తుతం సామ్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

# రశ్మిక మదంన్న థామా.. రెండున్నర గంటలు



బాలీవుడ్ క్రేజీ హీరో ఆయుష్మాన్ ఖురానా, నేషనల్ క్రష్ రశ్మిక మందణ్ణ నటి స్తున్న 'థామా' సినిమా పాన్ ఇండియా స్థాయిలో దీపావళి కానుకగా ఈ నెల 21న జనం ముందుకు రాబోతోంది. ఇటీవల సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసు కున్న ఈ హారర్ మూవీకి 'యు/ఎ' సర్టిఫికెట్ లభించింది. పెద్దలతో కలిసి పిల్లలు చూసే ఆస్కారం ఉన్న ఈ సినిమా 16 సంవత్సరాల పైబడిన వారిని ఉద్దే శించిందనే అభిప్రాయం వ్యక్తం చేసింది సీబీఎఫ్సీ. 'థామా' సినిమాలో కొన్ని మాటలను సీబీఎఫ్సీ మ్యూచ్ చేసింది. చారిత్రక, పౌరాణిక పదాలు 'అలెగ్జాండర్, సికందర్, అశ్వద్థామ' వంటి వాటిని తొలగించింది. అలానే లిప్ లాక్ సీన్ ను 30 శాతానికి తగ్గించమని పేర్కొంది. దీనితో పాటు రక్తాన్ని తాగే సమయంలో వచ్చే సౌండ్ ను కూడా మినిమైజ్ చేయమని కోరింది. ఈ మార్పులకు మేకర్స్ అంగీకరించడంతో 'యు/ఎ' సర్టిఫికెట్ ను ఇష్యూ చేసింది. 'థామా' మూవీ రన్ టైమ్ ను 2గంటల 30నిమిషాలకు మేకర్స్ లాక్ చేశారు. తెలుగులో దీపావళి సందర్భంగా విడుదలైన మరో మూడు చిత్రాలకు యు/ఎ సర్టిఫికెటే వచ్చింది. అయితే బోల్డ్ కంటెట్, డబుల్ మీనింగ్ డైలాగ్స్ కారణంగా కిరణ్ అబ్బవరం నటించిన 'కె-ర్యాంప్'కు మాత్రం 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చారు. ఇప్పటికే తెలుగులో దీపావళి పండగ సందర్భంగా 'మిత్రమండలి, తెలుసు కదా, డ్యూడ్, కె- ర్యాంప్' చిత్రాలు జనం ముందుకు వచ్చాయి. ఇక రశ్మిక మందణ్ణ నటించిన 'థామా' కూడా ఈ నెల 21న విడుదలైపోతే... దీపావళి చిత్రాలలో దేనిది పైచేయి అనేది తేలిపోతుంది.

# ఓటిటిలోకి ఓజి మూవీ

### 23 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల



'ఓజీ' సినిమా ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. ఈ నెల 23 నుంచి 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ కానుంది. 'పదేళ్ల క్రితం ముంబయిలో వచ్చిన తుపాను.. మళ్లీ తిరిగి వస్తున్నాడు' అంటూ సదరు సంస్థ స్ట్రీమింగ్ వివరాలు ప్రకటించింది. ఈ మేరకు సోషల్ వేదికగా పోస్టర్ విడుదల చేసింది. తెలుగుతో పాటు పలు భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్టు తెలిపింది. పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా సెప్టెంబరులో థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. ఓజస్ గంభీర గా పవన్.. అభిమానుల్లో జోష్ నింపారు. ఆయన లుక్స్, యాక్షన్, తమన్ అందించిన నేపథ్య సంగీతం సినీ ప్రియుల్ని విశేషంగా అలరించాయి. అనగనగా ఒక రాజు. అతనికి రక్షణగా నిలిచిన ఓ యోధు డు. కానీ, శత్రువుల ప్రార్థనలు ఫలించి ఆ యోధుడు పదేళ్లపాటు కన్నతండ్రి లాంటి రాజుకి దూరమ వుతాడు. ఇదే అదనుగా శత్రు మూక చెలరేగిపోతుంది. ఆ రాజుని ఇబ్బందులపాలు చేసి, అతని రాజ్యాన్ని అక్రమ కార్యకలాపాలకి అడ్డాగా మార్చే ప్రయత్నం చేస్తుంది. రాజుకీ, రాజ్యానికీ కష్టం వచ్చిందని తెలిశాక ఆ యోధుడు మళ్లీ తిరిగొచ్చాడు. అతను వచ్చాక ఏం జరిగిందన్నదే ఈ కథ. ఇందులో రాజు సత్య దాదా (ప్రకాశ్‌రాజ్) అయితే, ఆయనకి రక్షణగా నిలిచిన యోధుడే ఓజస్ గంభీర అలియాస్ ఓజీ (పవన్ కల్యాణ్). సత్య దాదానీ, ఆయన రాజ్యం లాంటి పోర్ట్‌ని కష్టాల పాలు చేసేందుకు వచ్చినవాడే ఓమి (ఇమ్రాన్ హష్మీ). క్రూరమైన మనస్తత్వమున్న ఓమిని... ఓజీ (క్షఉ) ఎలా ఎదుర్కొన్నాడు? ఓమి వెనక ఎవరున్నారు? అసలు ఈ ఓజీ ఎవరు? అతనికీ జపాన్‌లోని సమురాయ్ వంశానికీ సంబంధం ఏమిటి? తన పేరు చెబితే ముంబయి అండర్ వరల్డ్ ఎందుకు గడగడలాడిపో తుంది? పదేళ్ల తర్వాత కూడా మళ్లీ శత్రువుల్ని అదేస్థాయిలో భయపెట్టాడా లేదా? అన్నది మిగతా కథ

# జోరు కొనసాగిస్తోన్న రష్మిక



ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో రష్మిక జోరు కనిపిస్తోంది. గతేడాది చివర్లో 'పుష్ప 2'తో బాక్సాఫీస్ బరిలో మెరుపులు మెరిపించిన ఈ నాయిక.. ఈ ఏడాది ఇప్పటికే 'ఛావా', 'కుబేర' చిత్రాలతో వరుస విజయాలు ఖాతాలో వేసుకుంది. ఇప్పుడామె రెండు వారాల వ్యవధిలోనే వరుసగా రెండు సినిమాలతో సినీప్రియుల్ని మురిపించేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఆమె.. ఆయుష్మాన్ ఖురానా జంటగా ఆదిత్య సర్పోత్దార్ తెరకెక్కించిన బహుభాషా చిత్రం 'థామా'. 'ముంజ్యా', 'స్త్రీ 2' విజయాల తర్వాత మడాక్ హారర్ యూనివర్స్ నుంచి వస్తున్న కొత్త సినిమా కావడం.. ఇందులో రష్మిక బేతాళ ప్రపంచానికి సుందరిగా కనిపించనుండటం అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది. మరి ఈ చిత్రంతో ఆమె మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంటుందా? లేదా? తెలియాలంటే ఈ నెల 21వరకు వేచి చూడక తప్పదు. ఈ సినిమా విడుదలైన మరో రెండు వారాలకే 'ది గర్ల్‌ఫ్రెండ్'గా మరో విభిన్నమైన చిత్రంతో సినీప్రియుల్ని పలకరించనుంది రష్మిక. ఇది ఆమెకి తొలి నాయికా ప్రాధాన్య సినిమా. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించారు. దీక్షిత్ శెట్టి హీరో. భావోద్వేగాలతో నిండిన ఆహ్లాదకరమైన ప్రేమకథతో రూపొందిన ఈ చిత్రం నవంబరు 7న విడుదల కానుంది. ఇటీవలే విజయ్ దేవరకొండతో లవ్ ట్రాక్‌ను ఎక్కించిన రష్మటిక సినిమాల్లో జోరు కొనసాగిస్తోంది.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787